అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :266 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 05 - ఏప్రిల్ - 2026

## అమరావతిపై సీఎం చంద్రబాబుకు పలు సూచనలు చేసిన విజయసాయిరెడ్డి



"అమరావతిని రాష్ట్ర రాజధానిగా కొనసాగించడం అనేది రాజకీయంగా ఒక కొలిక్కి వచ్చిన అంశం కావచ్చు.

కేంద్రం ఒక చట్టం ద్వారా రాజధానిని రాష్ట్రంపై రుద్దడం మన సమాఖ్య వ్యవస్థ ప్రాథమిక స్వరూపాన్నే దెబ్బతీస్తుంది.

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కొనసాగింపుపై రాజకీయంగా స్పష్టత వచ్చినప్పటికీ, చట్టపరంగా భవిష్యత్తులో కొన్ని చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉందని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం ఈ చట్టపరమైన అంశాలను పరిశీలించి, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం మంచిదని సూచించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. "అమరావతిని రాష్ట్ర రాజధానిగా కొనసాగించడం అనేది రాజకీయంగా ఒక కొలిక్కి వచ్చిన అంశం కావచ్చు. మిగతా..2లో

## ఖానాపూర్ చైర్మన్ ఎన్నిక వాయిదా.. బీజేపీ, బీఆర్ఎస్ సీరియస్




నిర్మల్ జిల్లాలో ఉత్కంఠ రేపిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడంపై బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహించారు.

ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలోనే బైఠాయించి ఆందోళనకు దిగారు.

నిర్మల్ జిల్లా: జిల్లాలో ఉత్కంఠ రేపిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడంపై బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహించారు. ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయంలోనే బైఠాయించి ఆందోళనకు దిగారు. బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థిని చైర్మన్‌గా ఎన్నుకోవడానికి సరిపడా కోరం ఉన్నప్పటికీ.. ఎన్నికను అధికారులు వాయిదా వేయడంపై మండిపడుతున్నారు. దీంతో ఆగ్రహించిన ఇరుపార్టీల కౌన్సిలర్లు, నేతలు, కార్యకర్తలు నిరసనకు దిగారు. వారికి మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితీశ్ రాథోడ్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జాన్సన్ నాయక్ ఆందోళనలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ వచ్చి ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికను నిర్వహించాలని, మిగతా..2లో

### తప్పు నిరూపిస్తే
## రాజకీయాలు వదిలేస్తా
### సీఐడీ విచారణ తర్వాత కౌశిక్ రెడ్డి సవాల్




- హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు ఈ విచారణ కొనసాగింది.
- కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తే లొంగిపోయే ప్రసక్తే లేదు" అని ఆయన స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన భార్య శాలినిరెడ్డిలను సీఐడీ అధికారులు విచారించారు.

### బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలి..
# అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

- బాసర ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి..
- అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ ఆలయ అభివృద్ధి ఉండాలన్నారు.
- భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.




హైదరాబాద్, ఏప్రిల్ 4: బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (శనివారం) సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి మిగతా..2లో

### కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి..
## సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

"పట్టపగలే అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బీహార్ గ్యాంగ్‌లను తలపిస్తోంది.

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష నేత కేసీఆర్‌కు చెందిన గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని, ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని ఆయన ఆరోపించారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. "పట్టపగలే అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు బీహార్ గ్యాంగ్‌లను తలపిస్తోంది. ప్రజాప్రతినిధుల కార్యాలయాలపైనే దాడులు జరుగుతుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నట్టా, లేనట్టా?" అని ప్రశ్నించారు.



శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిందా అని నిలదీశారు. "ఒకవైపు 'హేట్ స్పీచ్ బిల్' పేరుతో ప్రతిపక్షాల నోరు నొక్కుతూ, మరోవైపు తమ గూండాలతో దాడులు చేయించడమేనా ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం పేరుతో గూండా రాజ్యాన్ని అమలు చేస్తారా" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మిగతా..2లో

## ఇరాన్‌తో చెల్లింపు సమస్యలేవీ లేవు- కొన్ని నెలలకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి




- గుజరాత్ నుంచి చైనాకు ఇరాన్ చమురు నౌక డైవర్ట్- ఈ ప్రచారం శుద్ధ అబద్ధమని భారత్ స్పష్టీకరణ
- చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు సర్వసాధారణమని వెల్లడి

ఢిల్లీ : ముడి చమురు దిగుమతుల విషయంలో ఇరాన్‌తో ఎలాంటి చెల్లింపు సమస్యలూ లేవని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ స్పష్టం చేసింది.

### మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో
## కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

- కేరళలోని అలప్పుజలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం
- ఈ క్రమంలో అధికార ఎల్‌డీఎఫ్, బీజేపీపై తీవ్ర విమర్శలు
- ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందని ఆరోపణలు




ఢిల్లీ : దేశంలోని ఇతర ప్రాంతాలలో మైనారిటీలపై దాడి చేసే వ్యక్తులతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు సంబంధాలున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన ఎన్నికల ప్రచారంలో శబరిమల అంశం గురించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడలేదని విమర్శించారు. బీజేపీ-ఎల్‌డీఎఫ్ మధ్య పొత్తు ఉందని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎల్‌డీఎఫ్‌లో ఎవరూ ఉండరని పేర్కొన్నారు. సీపీఎం పార్టీ తన ప్రధాన సిద్ధాంతంపై రాజీ పడుతోందని విమర్శించారు. కేరళలోని అలప్పుజలో జరిగిన బహిరంగ సభలో ఈ మేరకు ఎల్‌డీఎఫ్, బీజేపీపై రాహుల్ మండిపడ్డారు.

### మేము విభేదించే భావజాలానికి అండగా లెఫ్ట్ ఫ్రంట్ : రాహుల్

అలాగే తనతో వేదిక పంచుకున్న మిగతా..2లో

### కేరళలో వచ్చేది
# NDA ప్రభుత్వమే
### LDFకు ఇప్పటికే కౌంట్ డౌన్ ప్రారంభమైంది

- కేరళలో ప్రధాని మోదీ ఎన్నికల ర్యాలీ
- ఎల్ డీఎఫ్ , యూడీఎఫ్ కూటమిలపై విమర్శల జల్లు



ఢిల్లీ : కేరళలో ఎల్ డీఎఫ్ ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల తర్వాత కేరళలో మిగతా..2లో

## మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు




- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

కృష్ణా జిల్లా, ఏప్రిల్ 4: పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు.

### నిర్మాణ సామగ్రిని రక్షించే బాధ్యత లేదా
## కాంట్రాక్ట్ సంస్థల తీరుపై చంద్రబాబు అసంతృప్తి

- ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థలదే
- కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవడంతో పాటు, నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి
- రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్ష



అమరావతి : అమరావతి రాజధాని నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యాల ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నిర్ణయించిన గడువులో పనులు పూర్తి చేసి ప్రధానితో ప్రారంభోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. పనుల వేగాన్ని పెంచి పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణాన్ని సాధారణ కాంట్రాక్ట్ పనిగా కాకుండా చారిత్రక బాధ్యతగా భావించాలని సూచించారు. పనుల్లో జాప్యం చేస్తున్న సంస్థల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంలో పాల్గొంటున్న కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణతో కలిసి ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల నేపథ్యంలో మిగతా..2లో

### జీవితంలో ఓటమి సహజం
## ఆత్మహత్యలు పరిష్కారం కాదు
### యువతకు నారా లోకేశ్ దిశానిర్దేశం

- కర్ణాటకలో ఏపీ మంత్రి నారా లోకేశ్ పర్యటన
- ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలు
- కేంద్ర మంత్రులతో కలిసి సింధనూరులో భారీ బైక్ ర్యాలీ
- ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ



అమరావతి : "ఎన్నికలకు ముందు ఏ తప్పూ చేయని మా పెద్దాయన (చంద్రబాబు)ను అక్రమంగా జైలులో పెట్టారు. ఏ తప్పూ చేయకుండా జైలులో పెట్టినందుకు నేను తీవ్రంగా బాధపడ్డాను. కానీ, ఆ క్లిష్ట సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. నాడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాను" అని ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉద్వేగంగా అన్నారు. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తన తండ్రి అరెస్టు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

## మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారు

ఆ తర్వాత విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు.

### అమరావతిపై జగన్‌కు కక్ష, అసూయ పోలేదు: ఎంపీ అప్పలనాయుడు

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూరిఫైడ్ మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

### విద్యార్థుల సంఖ్య పెరిగింది: ఎమ్మెల్యే

విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నెలలో ఒక్కసారైనా ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు.

## బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలి..

## అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## ఖానాపూర్ చైర్మన్ ఎన్నిక వాయిదా..

## బీజేపీ, బీఆర్ఎస్ సీరియస్

లేదంటే చనిపోయే వరకూ ఇక్కడే కూర్చుంటామని వారు తేల్చి చెప్పారు. అలా కాకుంటే హైదరాబాద్ ఎన్నికల సంఘం వద్ద ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సభ్యులకు అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా చైర్మన్ ఎన్నిక ఎలా వాయిదా వేస్తారని కౌన్సిలర్లు ప్రశ్నిస్తున్నారు. ఈ నిరసన కారణంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఖానాపూర్ 8వ వార్డు బీజేపీ కౌన్సిలర్ బొప్పారావు సత్యవతి కళ్లు తిరిగి పడిపోయారు. ఆమెను తోటి కౌన్సిలర్లు అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నిక వాయిదా పడినప్పటికీ నేడు మరో రెండు మున్సిపాలిటీలకు ఎన్నికలు సజావుగా జరిగాయి. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని బీఆర్ఎస్–సీపీఐ కూటమి దక్కించుకుంది. చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ గుడిసెల సంధ్యారాణి ఎన్నిక కాగా.. వైస్ చైర్‌పర్సన్‌గా సీపీఐ అభ్యర్థి సరిత ఏకగ్రీవం అయ్యారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేకపోవడంతో ఎన్నికకు దూరంగా ఉంది. అలాగే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాన్ని బీఆర్ఎస్, బీజేపీ కైవసం చేసుకున్నాయి. చైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ అభ్యర్థి శ్యామల ఎన్నికయ్యారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి..

## సీఎం రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్

సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటూ, ఇక్కడి పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. కాంగ్రెస్ అణచివేతలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని తెలిపారు. క్యాంపు కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆగకపోతే ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

## తప్పు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా

## సీఐడీ విచారణ తర్వాత కౌశిక్ రెడ్డి సవాల్

. హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు ఈ విచారణ కొనసాగింది. విచారణ ప్రక్రియ మొత్తాన్ని అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. జనవరి 29న హుజూరాబాద్‌లో సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా జరిగిన గొడవ, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, మతవిద్వేష వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఈ విచారణ జరిగింది. సీఐడీ విచారణ ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ  పాడి కౌశిక్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “నేను ఏదైనా తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచే తప్పుకుంటాను. కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తే లొంగిపోయే ప్రసక్తే లేదు“ అని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించడాన్ని ఆయన తప్పుబట్టారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని... ఇప్పుడు పెట్టిన కేసులన్నీ అప్పుడు తిరగబడతాయని అధికారులను, ప్రభుత్వాన్ని ఉద్దేశించి హెచ్చరించారు. రాజకీయ కక్షతోనే తన భార్యకు కూడా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కేరళలో వచ్చేది NDA ప్రభుత్వమే-

## LDFకు ఇప్పటికే కౌంట్ డౌన్ ప్రారంభమైంది

అతిపెద్ద మార్పు జరుగుతుందని, బీజేపీ నేతృత్వంలోని ఎన్ డీఏ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పతనంతిట్ట జిల్లాలోని తిరువళ్లలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. కేరళ అభివృద్ధికి అవినీతి, మతతత్వం రెండు అతిపెద్ద అవరోధాలని ఈ సందర్భంగా చెప్పారు. శబరి రైలు ప్రాజెక్టును ఎల్ డీఎఫ్  ప్రభుత్వం ఆలస్యం చేయడంతో తిరువళ్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ప్రధాని ఆరోపించారు. కేరళకు అపారమైన సామర్థ్యం ఉన్నప్పటికీ, అభివృద్ధి పరుగులో ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ఎల్ డీఎఫ్ , యూడీఎఫ్  ప్రభుత్వాలు సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల కేరళ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అధ్వాన్నంగా ఉన్నాయని మోదీ ఆరోపించారు. కేరళలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు. పశ్చిమాసియాలో పరిస్థితిపై కాంగ్రెస్ అనవసర ఆందోళనలు రేకెత్తిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కంటే ఎన్ డీఏ ప్రభుత్వం కేరళ అభివృద్ధి కోసం ఐదు రెట్లు అధికంగా నిధులు ఖర్చు చేసిందని వివరించారు. “నేను ఇంతకు ముందు కూడా ఇక్కడికి వచ్చాను. కానీ ఈసారి మార్పు గాలులు మరో దిశలో వీస్తున్నాయి. కేరళ ప్రజల మూడ్ మారినట్లు కనిపిస్తోంది. కేరళలో అతిపెద్ద మార్పు జరగబోతోంది. ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుంది. మే 4న దశాబ్దాల దుష్పరిపాలన అంతం కానుంది. ఎల్డీఎఫ్ ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. కేరళలో మొదటిసారిగా బీజేపీ–ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాబోతోంది.“

## అమరావతిపై సీఎం చంద్రబాబుకు

## పలు సూచనలు చేసిన విజయసాయిరెడ్డి

అయితే, భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని కీలకమైన చట్టపరమైన అంశాలను పరిశీలించాలని నేను సలహా ఇస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ద్వారా అమరావతిని రాజధానిగా నిర్ధారించడం వెనుక కొన్ని తీవ్రమైన న్యాయపరమైన సమస్యలు ఉన్నాయని నేను భావిస్తున్నాను. మొదటగా, రాజధానిని నిర్ణయించడం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని 2020లో కేంద్ర ప్రభుత్వమే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక అఫిడవిట్ దాఖలు చేసింది. ఇప్పుడు అదే కేంద్రం చట్టం ద్వారా రాజధానిని నిర్ణయిస్తే, అది తన వైఖరిని తానే వ్యతిరేకించుకున్నట్లు అవుతుంది. ఇక రాజ్యాంగంలోని ఆర్టికల్ 3, 4 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు మాత్రమే అధికారం ఇస్తాయి తప్ప, ఒక శాశ్వత రాజధానిని నిర్దేశించడానికి కాదు. రాజధాని ఎంపిక అనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక విధి. కేంద్రం ఒక చట్టం ద్వారా రాజధానిని రాష్ట్రంపై రుద్దడం మన సమాఖ్య వ్యవస్థ ప్రాథమిక స్వరూపాన్నే దెబ్బతీస్తుంది. ఇది రాష్ట్రాన్ని కేంద్రం నిర్దేశించే ఒక యూనిట్‌గా మార్చుతుంది.

## నిర్మాణ సామగ్రిని రక్షించే బాధ్యత లేదా - కాంట్రాక్ట్ సంస్థల తీరుపై చంద్రబాబు అసంతృప్తి

### మొదటి పేజి తరువాయి

నిర్మాణ సంస్థల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. నిర్మాణ సామాగ్రి భద్రత బాధ్యత కాంట్రాక్టర్లదేనని స్పష్టం చేశారు. ఈ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని మండిపడ్డారు. ఘటనల తర్వాత తగిన స్పందన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని వర్గాలు రాజకీయ ప్రయోజనాల కోసం విషయాలను వక్రీకరిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అనూహ్య ఘటన చోటు చేసుకుంటే వెంటనే సమాచారం అందించాలని ఆదేశించారు. గ్రీన్ ఛానల్ ద్వారా గ్రావెల్ సరఫరా : సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలని, లేదంటే ప్రభావం ప్రభుత్వంపై పడుతుందని హెచ్చరించారు. ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలో గ్రావెల్ సరఫరా సమస్యపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ గ్రీన్ ఛానల్ ద్వారా సరఫరా జరగాలని ఆదేశించారు. ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులకు అవసరమైన కార్మికుల కొరతపై కాంట్రాక్టర్లు సీఎం చంద్రబాబుకు వివరించారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికల కారణంగా



కార్మికులు వెళ్లిపోయారని తెలిపారు. స్థానికంగా లభ్యమయ్యే నైపుణ్య కార్మికులను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. పనుల్లో ఉపయోగిస్తున్న యంత్రాలపై కూడా సమీక్ష నిర్వహించారు. అవసరమైన 5,580 యంత్రాల్లో ప్రస్తుతం 3,767 మాత్రమే అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. అదనంగా హాట్ మిక్స్, వెట్ మిక్స్, ఆర్ఎంసీ యంత్రాలు వినియోగంలో ఉన్నాయని వివరించారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదు : వారం, నెల వారీ లక్ష్యాలతో పనులు కొనసాగించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం వారానికి రూ. 941 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే కీలక పనులు ముగించాలన్నారు. ఒకేసారి ఎక్కువ ప్రాజెక్టులు చేపడుతున్న సంస్థలు మరింత దృష్టి సారించాలని సూచించారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. రాజధానిలో మొత్తం రూ. 57,821 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, అందులో రూ. 50,943 కోట్ల పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌలిక సదుపాయాలు, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ప్రధాన భవనాల నిర్మాణ పురోగతిపై సమీక్ష జరిగింది. ప్రస్తుతం సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పనుల్లో నిమగ్నమై ఉన్నారని వెల్లడించారు. ప్రతి సంస్థ పనితీరును విడివిడిగా పరిశీలిస్తూ లక్ష్య సాధనపై చర్చించారు. రాజధాని నిర్మాణం అరుదైన అవకాశం అని గుర్తుచేస్తూ, అమరావతిని భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. నాణ్యతతో పాటు ఖర్చు నియంత్రణ చర్యలు తీసుకోవాలని, గ్రీన్ ఎనర్జీ, ఆధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. కొత్త ఆలోచనలు ఉంటే ప్రభుత్వంతో పంచుకోవాలని ఆహ్వానించారు. పనుల వేగం పెంచేందుకు అదనపు మానవ వనరులను వినియోగించుకోవాలని సూచించారు. అన్ని నిర్మాణాలు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో సీఆర్డీఏ, ఏడీసీ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జీవితంలో ఓటమి సహజం - ఆత్మహత్యలు పరిష్కారం కాదు

### మొదటి పేజి తరువాయి

సమాజంలో నైతిక విలువల ఆవశ్యకత గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో ఘన స్వాగతం : మంత్రి నారా లోకేశ్ ఉదయం కర్ణాటకలోని సింధనూరుకు చేరుకున్నారు. స్థానిక తెలుగు యువత ఆయనకు ఘన స్వాగతం పలికింది. భారీ గజమాలతో లోకేశ్‌ను సత్కరించారు. యువగళం జెండాలు చేతబూని 'జై లోకేశ్' అంటూ నినాదాలు చేశారు. సింధనూరులోని ఎంజీ సర్కిల్ నుంచి గంగావతి రోడ్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రులు హెచ్.డీ కుమారస్వామి, సంజయ్ సేథ్ పాల్గొన్నారు. ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో ప్రజలందరికీ అభివాదం చేస్తూ లోకేశ్, కేంద్ర మంత్రులు ముందుకు సాగారు. 'పెద్దాయనను జైలులో పెట్టగానే, రాజకీయాలు అవసరమా అని బ్రాహ్మణి అడిగింది': కర్ణాటక గడ్డపై నారా లోకేశ్ భావోద్వేగం  ఎన్టీఆర్ విగ్రహం, సైనిక్ స్కూల్ ఆవిష్కరణ : ర్యాలీ అనంతరం హోసల్లీ క్యాంప్ గంగావతి రోడ్డులోని కమ్మవారి కల్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడ స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రులతో కలిసి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం హోసల్లీ క్యాంప్‌లో నూతనంగా నిర్మించిన 'శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్'ను ప్రారంభించారు. సైనిక్ స్కూల్ హాస్టల్ భవనాన్ని కూడా ప్రారంభించారు. స్థానిక తెలుగు వారి యాజమాన్యంలోని విద్యా సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఈ సైనిక్ స్కూల్‌ను మంజూరు చేయడం విశేషం. నాడు నా భార్య బ్రాహ్మణి అడిగిన ప్రశ్న : చంద్రబాబు అరెస్టు నాటి కష్టకాలాన్ని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ కర్ణాటక తెలుగు ప్రజానీకం పెద్ద ఎత్తున ర్యాలీలు చేశారని ఆయన గుర్తు చేశారు. వారి రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. “పెద్దాయనను జైలులో పెట్టగానే, మనకు ఈ రాజకీయాలు అవసరమా? అని నా భార్య బ్రాహ్మణి నన్ను అడిగింది“ అని లోకేశ్ చెప్పారు. “అందుకు తాను ఒకటే సమాధానం చెప్పానన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగోళ్లంతా మనకు అండగా నిలబడ్డారని బదులిచ్చానని“ ఆయన వివరించారు. తెలుగు ప్రజలు ఎక్కడున్నా, వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేశ్ భరోసా ఇచ్చారు. ఆ పదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి : సమాజంలో నైతిక విలువలు బాగా పడిపోతున్నాయని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక విలువల కోసమే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారునిగా నియమించుకున్నామని చెప్పారు. తెలుగు వాడుక భాషలో మహిళలను అవమానించేలా కొన్ని పదాలు వాడుతున్నామన్నారు. 'గాజులు తొడుక్కున్నావా?', 'అమ్మాయిలా ఏడవొద్దు' వంటి పదాలను ఇకపై ఎవరూ వాడొద్దన్నారు. ఇలాంటి కించపరిచే పదాలకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా సింధనూరు గంగావతి రోడ్డు హోసల్లీ క్యాంపులోని తెలుగు సంఘం కళ్యాణమండపంలో నూతనంగా ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి కాంస్య విగ్రహాన్ని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డీ కుమారస్వామి, కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్





సేథ్ తో కలిసి విద్య. 'తల్లికి చెప్పలేని పని చేయొద్దు' : తాను ఎప్పుడూ చాగంటి మాటలను అనుసరిస్తానని లోకేశ్ చెప్పారు. “తల్లికి చెప్పలేని ఏ పనీ మనం చేయొద్దు“ అని ఆయన సూచించారు. మనం ఏ నిర్ణయం తీసుకున్నా, అది మన తల్లికి చెప్పగలమా లేదా అని ముందుగా ఆలోచించాలన్నారు. నేటి సమాజంలో పిల్లలు చాలా సున్నితంగా మారిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఒక్క పరీక్షలో ఫెయిల్ అయితేనే, ఆత్మహత్య చేసుకునే పరిస్థితి చూస్తున్నామన్నారు. జీవితంలో ఓటమి సహజమని, దాని ద్వారానే ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవాలని, ఆత్మహత్యలు పరిష్కారం కాదని యువతకు లోకేశ్ దిశానిర్దేశం చేశారు. “కర్ణాటక సొంత తల్లి లాంటిది. ఆనాడు విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అని పోరాడాం. ఒక పదిసార్లు కలిసిన తర్వాత ఆయనే నాకు ఫోన్  చేసి బ్రదర్ ఎందుకు కంగారు పడుతున్నావ్ , విశాఖ ఉక్కును కాపాడే బాధ్యత నేను తీసుకుంటా అని చెప్పిన గొప్ప వ్యక్తి కుమార స్వామి. దానికి మేం రుణపడి ఉన్నాం“

## ఇరాన్‌తో చెల్లింపు సమస్యలేవీ లేవు- కొన్ని నెలలకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి

### మొదటి పేజి తరువాయి

భారతీయ చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) ఇరాన్ సహా విదేశీ సప్లయర్ల నుంచి నిరంతరాయంగా ముడి చమురును కొంటున్నాయని వెల్లడించింది. రాబోయే కొన్ని నెలల అవసరాలకు సరిపడా ముడి చమురు సప్లైలను భారత్ ఇప్పటికే నిర్ధరించుకుందని తెలిపింది. ఈమేరకు పెట్రోలియం, సహజ వాయువు శాఖ శనివారం ఒక ట్వీట్ చేసింది. ఇరాన్‌తో భారత్‌కు చెల్లింపు సమస్యలు తలెత్తాయంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని స్పష్టం చేసింది.

### చెల్లింపు సమస్య వల్లే నౌక దారి మళ్లించారనే వార్త అవాస్తవం

ఇరాన్ చమురుతో భారత్‌లోని వాదినార్ (గుజరాత్) వైపు వస్తున్న ట్యాంకరును, మార్గం మధ్యలోనే చైనాకు దారి మళ్లించినట్టుగా జరుగుతున్న ప్రచారాన్ని భారత పెట్రోలియం శాఖ ఖండించింది. భారత్‌కు వచ్చిన చమురు ట్యాంకర్ మరో దేశానికి (చైనాకు) డైవర్ట్ చేయడం గత ఏడేళ్లలో ఇదే తొలిసారి అని, చెల్లింపు సమస్య వల్లే ఈవిధంగా జరిగిందనే ప్రచారం పూర్తి అవాస్తవమని తేల్చి చెప్పింది. వాణిజ్యపరమైన ప్రయోజనం, నిర్వహణపరమైన సౌలభ్యం ప్రాతిపదికన చమురు పరిశ్రమలు అనుసరించే ప్రమాణాలను పట్టించుకోకుండా ఈ ప్రచారం చేశారని భారత్ విమర్శించింది. ఇరాన్‌కు చెల్లింపులు చేసే విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి



అవాంతరాలూ లేవని పేర్కొంది.

చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు సర్వసాధారణం

“ఇరాన్ సహా 40కిపైగా దేశాల నుంచి భారత్ ముడి చమురును కొనుగోలు చేస్తోంది. భారత్‌లోని రిఫైనరీలు వాణిజ్య అంశాలను ప్రాతిపదికగా తీసుకొని పూర్తి సౌలభ్యంతో విదేశాల నుంచి చమురును కొంటున్నాయి. చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు జరగడం అనేది సర్వసాధారణ విషయం. నిర్వహణపరమైన, వాణిజ్యపరమైన కారణాలతో కొన్నిసార్లు చమురు నౌకల బిల్ ఆఫ్ లేడింగ్‌లో తాత్కాలిక పోర్టుల వివరాలను పొందుపరుస్తారు. అయితే వాణిజ్య ప్రయోజనం, నిర్వహణ సౌలభ్యాలను బట్టి ఆయా నౌకలను మార్గంమధ్యలోనే మరోచోటుకు మళ్లిస్తుంటారు. ముడి చమురు వాణిజ్యం ఎలా జరుగుతుందనే అంశాన్ని పక్కన పెట్టి ఓ చమురు నౌకపై వదంతులను వ్యాప్తి చేశారు. ఇరాన్ నుంచి 44వేల టన్నుల ఎల్‌పీజీతో సీ బర్డ్ నౌక ఏప్రిల్ 2న మంగళూరుకు చేరుకుంది. ప్రస్తుతం దాని నుంచి ఎల్‌పీజీని డిశ్చార్జ్ చేసే ప్రక్రియ జరుగుతోంది“ అని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ వెల్లడించింది.

2019లో బంద్ : మళ్లీ ఇప్పుడు ఓపెన్

వాస్తవానికి భారత్, ఇరాన్‌ల చమురు వాణిజ్యానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఇరాన్ లైట్ క్రూడ్, ఇరాన్ హెవీ క్రూడ్ రకాల ముడి చమురును భారత్ ఎక్కువగా కొనుగోలుచేసేది. ఒకానొక దశలో భారతదేశ చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 11.5 శాతం దాకా ఉండేది. 2018 నాటికి ఇరాన్ నుంచి ప్రతిరోజు 5.18 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేసేది. కానీ 2018లో ఇరాన్‌పై అమెరికా కఠిన ఆంక్షలు అమల్లోకి వచ్చాక పరిస్థితులు మారాయి. 2019 మే నుంచి చమురు కోసం ఇరాన్‌కు భారత రిఫైనరీల ఆర్డర్లు ఆగిపోయాయి. దీంతో 2019 జనవరి– మే నాటికి ఇరాన్ నుంచి భారత్‌కు చమురు సప్లై ప్రతిరోజు 2.68 లక్షల బ్యారెళ్లకు తగ్గిపోయింది. ఇరాన్‌కు బదులుగా పశ్చిమాసియాలోని గల్ఫ్ దేశాలు, అమెరికాకు చమురు ఆర్డర్లను భారత రిఫైనరీలు పెంచాయి. 2026 ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా– ఇజ్రాయెల్ యుద్ధం మొదలయ్యాక యావత్ ప్రపంచంలో ఇంధన సంక్షోభం మొదలైంది. దీంతో గత నెలలోనే ఇరాన్ చమురుపై ఆంక్షలను అమెరికా తాత్కాలికంగా(30 రోజులు) ఎత్తేసింది. 2026 ఏప్రిల్ 19 వరకు ఇరాన్ నుంచి చమురు కొనే దేశాలపై ఎలాంటి ఆంక్షలూ ఉండవు. అందుకే ఇప్పుడు ఇరాన్ చమురునూ భారత రిఫైనరీలు కొంటున్నాయి. ఇరాన్ నుంచి 6 లక్షల బ్యారెళ్ల ముడిచమురుతో గుజరాత్‌లోని వదినార్‌కు బయలుదేరిన చైనా నౌక పింగ్ షన్‌ను మార్గం మధ్యలోనే చైనాకు డైవర్ట్ చేశారనే ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని భారత సర్కారు ఖండించింది.

## మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

### మొదటి పేజి తరువాయి

మాజీ సీపీఎం నాయకుడు జి. సుధాకరన్ గురించి రాహుల్ గాంధీ ప్రస్తావించారు. “ఈ వేదికపై ఒక మాజీ సీనియర్ వామపక్ష నాయకుడు (సుధాకరన్‌ను ఉద్దేశించి) ఉన్నారు. ఆయన ఇక్కడ కూర్చోవడానికి ఒక కారణం ఉంది. ఆయన ఆలోచనలు అకస్మాత్తుగా మారిపోలేదు. ఒక రాజకీయ పార్టీలో చాలా ఏళ్లు పనిచేశారు. సుధాకరన్ అవకాశవాదంతో ఇక్కడికి కాలేదు. ఎల్‌డీఎఫ్‌లో ఏదో మార్పు జరగడం వల్లే ఇక్కడ ఉన్నారు. ఎల్‌డీఎఫ్ చాలా ఏళ్లుగా మాకు ప్రత్యర్థిగా ఉంది. మేము వారితో పోరాడాం. ఇకపైనా పోరాడుతూనే ఉంటాం. కానీ చాలా ఏళ్లుగా మేము విభేదించే కొన్ని భావజాలాలకు వారు అండగా నిలబడ్డారు. “ అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### 'బీజేపీ, ఆర్ఎస్ఎస్, సీపీఎం మధ్య ఉన్న బంధం ప్రజలకు తెలుసు'

ఎల్‌డీఎఫ్‌ను ఒక అదృశ్య హస్తం (బీజేపీ, మోదీని ఉద్దేశించి) నడిపిస్తోందని, అదే సీపీఎంలోని నాయకులను, కార్యకర్తలను కలవరపెడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ అదృశ్య హస్తం మతతత్వమైనదని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అంగీకరించదన్నారు. ప్రజలను విభజిస్తుందని, ద్వేషాన్ని వ్యాపింపజేస్తుందని తెలిపారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, సీపీఎంల మధ్య ఉన్న సంబంధం కేరళలోని ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. “లెఫ్ట్ ఫ్రంట్‌లోని చాలా మంది నాయకులు అవకాశవాదులు. కొంతమంది అవకాశవాద నాయకులు అధికారంలోకి రావడానికి ఏదైనా చేస్తారు. వారికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల నుంచి సహాయం అందినా పట్టించుకోరు. మరోవైపు, కొంతమంది ఎల్‌డీఎఫ్ కార్యకర్తలు సిద్ధాంతం కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారు. వారు ద్రోహానికి, నిరాశకు, బాధకు గురయ్యారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల చాలా కలత చెందుతున్నారు.“ అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

### మోదీపై రాహుల్ ఫైర్

ప్రధాని నరేంద్ర మోదీపైనా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ తనపైనా, కాంగ్రెస్‌పైనా నిరంతరం మాటల దాడి చేస్తారని అన్నారు. అయితే, ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా తాను





చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తుచేసుకున్నారు. తనపై 38 కేసులు నమోదైనప్పటికీ తాను కేంద్ర ప్రభుత్వం ముందు ఎన్నడూ వెనకడుగు వేయలేదని తెలిపారు. “నేను బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పోరాడుతాను. నాపై 38 కేసులు ఉన్నాయి. కేంద్రం నా ఇంటిని లాక్కుంది. నేను బెయిల్‌పై బయట ఉన్నాను. వారు నన్ను 55 గంటల పాటు విచారించారు. కానీ నేను ఎప్పుడూ కేంద్రంపై పోరాడడంలో వెనకడుగు వేయలేదు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిసారీ కాంగ్రెస్‌పై దాడి చేస్తారు. ఆయన కేరళ సీఎం విజయన్‌పై, ఆయన కుటుంబం ఎందుకు దాడి చేయరు?. మోదీ తన ప్రతి ప్రసంగంలో దేవుడు, మతం, దేవాలయాల గురించి మాట్లాడతారు. కానీ ఆయన కేరళకు వచ్చినప్పుడు ఎల్‌డీఎఫ్‌కు సహాయం చేయాలనే ఉద్దేశంతో అవన్నీ మర్చిపోతారు. నిజం ఏమిటంటే జాతీయ స్థాయిలో ఎల్‌డీఎఫ్ తనను ఎప్పటికీ సవాలు చేయదని మోదీకి తెలుసు. శబరిమల బంగారు దొంగతనం కేసు గురించి మోదీ ఎందుకు మాట్లాడలేదు“ అని రాహుల్ పేర్కొన్నారు.

### డ్రగ్స్ రాజధానిగా కేరళ : రాహుల్ గాంధీ

దేశంలోని వివిధ ప్రాంతాల్లో మైనారిటీలు విస్తృతంగా దాడులను ఎదుర్కొంటున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేరళకు చెందిన ఇద్దరు సన్యాసినులపై ఛత్తీస్‌గఢ్‌లో దాడి జరిగిందన్నారు. మణిపుర్‌లో చర్చిలను తగలబెట్టారని, ఈ పనులు చేస్తున్న వారితో ముఖ్యమంత్రి విజయన్‌కు సంబంధం ఉందని విమర్శించారు. ప్రధాని మోదీ, విజయన్ ఇద్దరూ చాలా కాలం అధికారంలో ఉన్న తర్వాత అహంకారులుగా మారారని, ప్రజలకు దూరమయ్యారని దుయ్యబట్టారు. కేరళ డ్రగ్స్ రాజధానిగా మారిందని, రాష్ట్రంలోని 75 శాతం వరి రైతులు అప్పుల్లో ఉన్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో ఒక కీలకమైన కొబ్బరి పీచు పరిశ్రమ నాశనమైందని, దాదాపు 1.3 లక్షల మంది కార్మికులకు పని లేదన్నారు.

### 'ట్రంప్ ఆదేశాల మేరకే మోదీ పనిచేస్తారు'

అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. ఈ డీల్ దేశంలోని చిన్న రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోపించారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల దేశంలో ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడవచ్చని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుమతి లేకుండా భారత్ ఏ దేశం నుంచీ చమురు కొనలేదని ఎద్దేవా చేశారు. చమురు, గ్యాస్ ఎక్కడ కొనాలో చెప్పడానికి అసలు డొనాల్డ్ ట్రంప్ ఎవరని ప్రశ్నించారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారని, దేశీయ ప్రయోజనాలకు హాని కలిగించే విధంగా వ్యవసాయ రంగాన్ని సరళీకరించారని మోదీ సర్కార్‌పై మండిపడ్డారు. ప్రధాని మోదీ ట్రంప్ ఆదేశాల మేరకే పనిచేస్తారని, రాబోయే నెలల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెరుగుతాయని అన్నారు..

విజేత
ఆదివారం-05-ఏప్రిల్-2026

## ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి కి సన్మానం






**విజేత,పాపన్నపేట :** ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవనంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల మాజీ అధ్యక్షులు ప్రస్తుత రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి సలహా సభ్యులు- మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు ఎన్ రామచందర్ రావు లను ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ స్టేట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రమణ నాయక్ బాణోత్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు యూనివర్సిటీల మాజీ అధ్యాపకులు, ప్రముఖ ఇంజనీర్లు పాల్గొని ఇంపార్టెన్స్ ఆఫ్ జియోటెక్నికల్ ఇన్వెస్టిగేషన్- రేకమండషన్స్ తమ సూచనలు చేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ



**విజేత,కరీంనగర్ టౌన్ :** నేడు కరీంనగర్లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావు 119 జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనీవినీ ఎరగని రీతిలో ఘనంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.ఈనెల 5వ తేదీన జరగనున్న మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం కరీంనగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ దళిత సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియాతో మాట్లాడుతూ ఆదివారం కరీంనగర్ సివిల్ హాస్పిటల్ పక్కన జగ్జీవన్ రావు విగ్రహం వద్ద నిర్వహించే వేడుకలకు అధికారులు ప్రజాప్రతినిధులు దళిత సంఘాల నాయకులు వివిధ గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పించాలని పేర్కొన్నారు. ఈసారి గతంలో కంటే కనీవినీ ఎరగని రీతిలో మును పెన్నడు జరగని విధంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతోత్సవాలను నిర్వహించుకుందామని తెలిపారు. అదేవిధంగా ఈనెల 14న భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసమని మహనీయులు పుట్టింది ఏప్రిల్ మాసంలోనేనని పేర్కొన్నారు. ఏప్రిల్ మాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన దళితులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై, నియోజకవర్గానికి చెందిన కంది మండలం మంది, కొండాపూర్ మండలం మంది, సంగారెడ్డి టౌన్ 13 మంది, సంగారెడ్డి మండలం 6 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.21,88,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే సహకారంతో చెక్కులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో రూ.60 వేల కంటే ఎక్కువ సహాయం అందడం లేదని, గతంలో లక్ష రూపాయల వరకు చెక్కులు ఇచ్చినట్లు తెలిపారు. నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , మాజీ టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ ,పట్టణ అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు ,కార్యదర్శి నర్సింలు , మాజీ zptc కొండల్ రెడ్డి, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ , సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు చక్రపాణి , మల్లాగౌడ్, శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు ,వివిధ గ్రామాల సర్పంచులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి కరపత్రం ఆవిష్కరణ



**విజేత,కరీంనగర్ :** వేములవాడ కేంద్రంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చేపట్టబోయే జయంతి శోభ యాత్ర కరపత్రాలను డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు.

# పరిస్థితులకు అనుగుణంగా విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాము



ఏవిఎన్ లేక్ ఫీల్డ్ స్కూల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి







**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని చర్లపటేల్ గూడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవిఎన్ లేక్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్ ను శుక్రవారం రాత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఒక సునామీలా ముంచుకొస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ముప్పును ఎదుర్కొనడానికి ప్రత్యామ్నాయ మార్గాలపై ఆలోచనలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏఐ వల్ల వైట్ కాలర్ ఉద్యోగాలు కోల్పోతే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యంత ప్రమాదంవైపు నెట్టబడుతుందని, ప్రత్యామ్నాయంగా బ్లూ కాలర్ ఉద్యోగాలకు అనుగుణంగా వాతావరణాన్ని మార్చుకోవలసిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితులకు అనుగుణంగా విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని వివరించారు. ఏఐ సునామీలో దేశం ఎదుర్కోబోయే సమస్య ఎంత తీవ్రమైందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. "ప్రతి గ్రామంలోనూ విద్య అందుబాటులో ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. ఎక్కడ విఫలమయ్యామో ప్రజా ప్రతినిధులు అందరూ ఆలోచన చేయాలి. పరిస్థితులకు అనుగుణంగా కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఎక్కడో ఒకచోట ప్రారంభం కావాలి. వ్యవస్థను ఎంపవర్ చేయాల్సిన అవసరముంది. తెలంగాణ ప్రభుత్వం విద్యపైన ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తిని చూపుతోంది. అందులో భాగంగానే వంద నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను, ఒక్కో పాఠశాలలో 2500 విద్యార్థులు చదువుకునేలా నిర్మాణాలు ప్రారంభించాం. ఇప్పటికే 59 స్కూల్స్ పనులు ప్రారంభించాం, మూడో తరగతి చదువుతున్న విద్యార్థి ఒకటో తరగతి పుస్తకాన్ని చదవలేని పరిస్థితి. 6వ తరగతిలో ఉన్న విద్యార్థి 3వ తరగతి పుస్తకం చదవలేకపోతున్నాడు. విద్యలో నాణ్యత తగ్గుతోంది. ఈ పరిస్థితి దేశ భవిష్యత్తుకే అత్యంత ప్రమాదకరం, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రభుత్వం 1 లక్షా 8 వేల రూపాయలు ఖర్చు చేస్తోంది. బడ్జెట్లో 8.3 శాతం నిధులు విద్యపైన ఖర్చు పెడుతున్నాం. ప్రైవేటు విద్యా సంస్థల తరహాలో ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ విధానం లేదు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18 లక్షల మంది విద్యార్థులుంటే, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వం విఫలం చెందడం వల్లే ప్రైవేటు వైపు వెళుతున్నారు. అందుకే వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రయోగాత్మకంగా వంద ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి విధానం తీసుకొస్తున్నాం. 1.34 కోట్ల జనాభా కలిగిన హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో పాఠశాలలను రేషనలైజేషన్ చేసి ప్రయోగాత్మకంగా మోడల్ స్కూళ్లను ప్రారంభిస్తున్నాం. ప్రైవేటు పాఠశాలలు సక్సెస్ కావడానికి నర్సరీ, ఎల్ కేజీ వంటి విధానంతో పాటు రవాణా సౌకర్యం కూడా ఒక కారణం. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటికి తోడు బ్రేక్ ఫాస్ట్, లంచ్, అది కూడా మంచి పోషకాహారాన్ని అందించాలని నిర్ణయించాం. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి. క్రీడల్లో రాణించిన వారిని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. 2034 లో ఒలింపిక్స్ భారతదేశంలో నిర్వహించాలని ప్రధానమంత్రి ప్రయత్నం చేస్తున్నారు. ఆ ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం అని పేర్కొన్నారు. ఏవిఎన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి కావలసిన ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలతో అధునాతన సౌకర్యాలతో ఈ పాఠశాలను నిర్మించామని, మా మనవరాలు కోరిక మేరకు ముఖ్యమంత్రిచే ప్రారంభించడం జరిగిందన్నారు. సాధారణ మధ్యతరగతి కుటుంబం నుంచిన నాకు ఉపాధ్యాయుడిగా ఉద్యోగం మానేసి మనం ఉద్యోగం చేయడమేందని, మనమే ఇంకొకరికి ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి నేడు ఎమ్మెల్సీగా ఈ స్థానంలో మీ ముందు ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, వేం నరేందర్ రెడ్డి, రఘునందన్ రావు, చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీలు కొమురయ్య, అద్దంకి దయాకర్, రాజ్యసభ సభ్యులు వెం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు వెంకటరమణ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి పలువురు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో 54 అడుగుల భారీ ఆజనేయ విగ్రహం ఏర్పాటు





**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** శ్రీ అభయాంజనేయస్వామి భక్తాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ ప్రధాన గడప పూజా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు సదాశివపేట పట్టణంలో ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంచేలా 54 అడుగుల భారీ ఆజనేయ స్వామి విగ్రహంతో పాటు శ్రీ అభయాంజనేయ స్వామి భక్తాంజనేయస్వామి ఆలయం నిర్మాణ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో వేగవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ మహత్తర నిర్మాణం భక్తులకు విశేష ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుంది. హిందూ ధార్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ ఆలయం, సదాశివపేట పట్టణానికి ఒక ప్రత్యేక గుర్తింపుగా మారబోతోందని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా 54 అడుగుల ఎత్తైన ఆజనేయ స్వామి విగ్రహం పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంత భక్తులను కూడా ఆకర్షించనుంది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ,"భక్తి, ధర్మం, సేవ అనే మూడు విలువలను సమాజంలో మరింత బలపరచాలనే ఉద్దేశంతో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు.. ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక శాంతి కలిగించే పుణ్యక్షేత్రంగా ఈ దేవాలయం నిలవాలి" అని తెలిపారు. శ్రీ అభయాంజనేయస్వామి, భక్తాంజనేయస్వామి ఆశీస్సులతో ఈ ఆలయం నిర్మాణం కొద్ది నెలల్లోనే పూర్తవుతుందని అన్నారు. తర్వాత భక్తులకు నిత్య పూజలు, ప్రత్యేక ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు పులిమామిడి రాజు వెల్లడించారు. మెదక్ జిల్లాలోనే ఇంతటి భారీ స్థాయిలో ఆజనేయస్వామి విగ్రహ నిర్మాణం జరగడం పట్ల భక్తులు, యువత, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ ఆలయం సదాశివపేటకు ఆధ్యాత్మిక కీర్తి తీసుకురాబోయే కేంద్రంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.రానున్న రోజుల్లో ఈ ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతానని పులిమామిడి రాజు అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో తన సతీమణి పులిమామిడి మమత, మాధవి, మనోజ్, మిత్రులు పవన్ బజాజ్, దీపక్ బజాజ్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, చోటు, గుణాకర్, అఖిల్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బీసీలకు ఉమ్మడిప్రదేశే నయం

### 2008లో వైయస్ తో పోరాడి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని సాధించుకున్నాం

### పథకం రద్దుకు నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతుంది

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఐ అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మండిపాటు



**విజేత:మొగుళ్ళపల్లి :** గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీసీ విద్యార్థుల ఉన్నత చదువులకు భరోసాను కల్పించడానికి 2008లో గత కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డితో పోరాడి ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని సాధించుకున్నామని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత గత బీఆర్ఎస్ నుంచి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని నీరుగారుస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మండిపడ్డారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల విషయంలో గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే తెలంగాణ రాష్ట్రంలోనే తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో 22 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వేలాదిమంది విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఉన్నత విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, ఇంకొక వైపు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. గత ఐదేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ కళాశాలలు కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోతే కళాశాలలు విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేసుకోవచ్చని, తరువాత ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పుడు తిరిగి విద్యార్థులకు చెల్లించాలని గురువారం హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. ఈ పరిస్థితులు పేద విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకిగా మారుతున్నాయని, ఫీజులు చెల్లించలేని స్తోమత లేకపోవడం వల్లే ఈ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీసీ మంత్రులు తమ పదవులకు రాజీనామా చేయాలని సూచించారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని రద్దు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూలడం ఖాయమని హెచ్చరించారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని బతికించుకోవాలంటే బీసీ సమాజమంతా పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధం కావాలని వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### శిబిరాన్ని ప్రారంభించిన ఎస్ఐ సీతారాములు









**విజేత మెంటాడ:** శనివారం పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో లోతు గెడ్డ గ్రామంలో శనివారం సుఖీభవ ఆసుపత్రి విజయనగరం వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఆంధ్ర ఎస్సై కె సీతారాములు ప్రారంభించారు. అనంతరం పీపుల్స్ హెల్త్ సొసైటీ మండల నిర్వహకులు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో అతిథులుగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి పీపుల్స్ హెల్త్ సొసైటీ ఏర్పడిందని అందుకు ఈ ప్రాంతంలో గిరిజనులు, దళితులు, కడుపేదలు ఉన్నందున వైద్య సహకారం అందించే ఏర్పాటు చేయాలని సంకల్పించడం చాలా అభినందనీయమని ఆయన తెలిపారు. ప్రభుత్వాలకు వైద్యం పట్ల ఎంత బాధ్యత ఉండాలో తెలియజేయడం కోసం ఒక అవగాహనానికి ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ఉచితవైద్య శిబిరంలో 235 మంది రోగులు ఓపి కాగా,ఎక్కువగా విద్యార్థుల్లో కడుపులో నులిపాములు సమస్య ఎక్కువగా ఉందని వైద్యులు నిర్ధారించారు. జిల్లా నిర్వాహకులు జి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడానికి అడిగిన వెంటనే సుఖీభవ ఆసుపత్రి యాజమాన్యం అంగీకరించి సహకరించి వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. మరింత పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ఈ సొసైటీ ముందుకు వెళుతుందని దానికి సహకారం డాక్టర్ల నుండి ప్రజల నుండి ఉండాలని వారు కోరారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతామని ఆయన తెలిపారు. వైద్య శిబిరానికి డాక్టర్లు పిఎస్వి రామారావు ఇంటెన్సివిస్ట్, పీవీ శివరాం జనరల్ ఫిజీషియన్, సిహెచ్ జగదీష్ కుమార్ న్యూరాలజిస్ట్, డాక్టర్ శ్రీ లక్ష్మి లు సేవలందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ హరికృష్ణ వేణి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ కృష్ణవేణి గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ తామరపల్లి సోములు గ్రామ పెద్దలు అగతాన త్రినాధ, కుంచి తిరపతి నాయుడు ,సారా భీమారావు, బంగారి సింహాచలం, సవరవిల్లి అలివేలు, పి వీరమ్మ, పి సింహాచలం,ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు..

### ఎం ఎల్ ఏ గండ్రసత్యనారాయణ రావు..



**విజేత:జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండల కేంద్రంలోని కొత్తపల్లి మార్కెట్ యార్డులో మరియు భూపాలపల్లి రూరల్ మండలం గొర్లవేడు గ్రామంలో మార్ఫెడ్ సౌజన్యంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని పంటను విక్రయించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. మొక్కజొన్నకు క్వింటాలుకు కనీస మద్దతు ధరగా రూపాయలు 2400 చెల్లిస్తూ రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని మార్కెట్ యార్డులో తార్పాలింగ్ కవర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయా మండలాల సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుతోజ్ .కిష్టయ్య, స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసుల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం

### క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి జిల్లా ఎస్పీ

### క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.





**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా పోలీసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో పోలీసు అధికారుల నుండి హోంగార్డుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే పోలీసులకు ఈ విధమైన క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో వందకు పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని పేర్కొంటూ, అందరూ క్రీడా స్ఫూర్తితో పోటీపడి మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లకు ఎంపిక చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇవ్వడం తో పాటు విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

# మహాత్మా జ్యోతి బా పూలే పాఠశాల తనిఖీ..

### విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి.



**విజేత:జయశంకర్ భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం గణపురం మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మెనూ అమలు, గ్యాస్ సరఫరా, సౌకర్యాలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. హాలో స్టూడెంట్స్ ఎలా ఉన్నారు? పరీక్షలు ఎలా వ్రాస్తున్నారు? ఇప్పటికే 5 పరీక్షలు పూర్తయ్యాయి, ఇంకా రెండు పరీక్షలు మిగిలి ఉన్నాయి. మీరు ఎలా ప్రిపేర్ అవుతున్నారు అంటూ విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు సూచనలు చేస్తూ మంచిగా చదువుకోవాలి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఈ పాఠశాలలో మీది మొదటి బ్యాచ్ కాబట్టి మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ కలెక్టర్ బెస్ట్ విషెస్ తెలిపారు. ప్రహరీ, సిసి కెమెరాలు, డిజిటల్ తరగతులు, డైనింగ్ హాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి ఇందిర, డీఈఓ రాజేందర్, ఎస్ ఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ గా ముత్యాల శ్యామల భాస్కర్



**విజేత, ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ కు మెజారిటీ కోరం ఉండడంతో ఎన్నికల రిటర్నిగ్ అధికారి కృష్ణా రెడ్డి చైర్మెన్ బలపరిచేవారు చెప్పండని అవకాశం ఇవ్వడంతో 23వ వార్డు కౌన్సిలర్ నీలం శ్వేత సుదర్శన్ రెడ్డిని బలపరుచగా 14 మంది చేతులు ఎత్తి ఎన్నుకోవడంతో చైర్మెన్ సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవమైనట్లు తెలిపారు. వైస్ చైర్మెన్ గా ముత్యాల శ్యామల భాస్కర్ ను చిలుకల బుగ్గ రాములు, కొండ్రు త్రిలోక్ బలపరుచగా ఈమెకు 14 ఓట్లు రావడంతో ఆమెను వైస్ చైర్మెన్ గా ప్రకటించారు. సంపూర్ణ బలమున్నా ఇచ్చిన మాట ప్రకారం బిజెపికి వైస్ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇచ్చింది. ఈ సందర్భంగా ముత్యాల శ్యామల మాట్లాడుతూ... మున్సిపల్ వైస్ చైర్మన్గా నన్ను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికలకు ముందుగా బిఆర్ఎస్ పార్టీ బిజెపి పొత్తులో భాగంగా బిజెపి వైస్ చైర్మన్ పీఠాన్ని ఇవ్వడం ఇచ్చిన మాట ప్రకారం కౌన్సిలర్ అందరూ ఎన్నిక సమయంలో చేతులు లేపి మద్దతు తెలపడం సంతోషించేదగ్గ విషయం అన్నారు. నాకు మద్దతు తెలిపిన కౌన్సిలర్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని తెలిపారు.

# పునరుత్థాన మహిమతో కొత్త ఆశలు

### సంగారెడ్డి ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన కందుకూరి అనుష కృష్ణ



**విజేత, సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పండుగ సందర్భంగా కందుకూరి అనుష కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభువైన యేసు క్రీస్తు మూడో దినమున పునరుత్థానం పొందిన ఈ పవిత్ర దినం, మానవాళికి ఆశ, విశ్వాసం, ప్రేమకు ప్రతీకగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. చీకటి తర్వాత వెలుగు వచ్చినట్లే, కష్టాల తర్వాత విజయమే వస్తుంది అని పేర్కొంటూ, ఈస్టర్ పండుగ ప్రతి మనిషి జీవితంలో కొత్త ఆరంభాలకు నాంది పలుకుతుందని తెలిపారు. మూడో దినమున తిరిగి లేచినాడు అనే పవిత్ర సందేశం ప్రతి ఒక్కరిలో ధైర్యాన్ని నింపుతూ, ఎలాంటి కష్టాలు ఎదురైనా ఆశను కోల్పోవద్దని బోధిస్తుందని అన్నారు. ఈస్టర్ పండుగ ద్వారా ప్రపంచానికి ప్రేమ, త్యాగం అనే మహోన్నత విలువలు తెలియజేయబడ్డాయని, ప్రేమ మరియు త్యాగమే ఈస్టర్ యొక్క అసలు సందేశం. అని అనుష కృష్ణ స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ విలువలను తమ నిత్యజీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఆశీర్వాదాలు ఈ పవిత్ర దినాన సందర్భంగా దేవుని కృపతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో నిండిపోవాలని, సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. దేవుని కృప ఉన్న చోట ఆశ ఎప్పటికీ నిలిచి ఉంటుంది. అని పేర్కొంటూ, సృష్టికర్త అయిన పరలోక తండ్రిని స్మరించుకుంటూ, ప్రభువైన యేసు క్రీస్తు పునరుత్థాన మహిమను జ్ఞాపకం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి శాంతి, ప్రేమ, ఆనందం నిండాలని ప్రార్థిస్తూ ఆయన తన సందేశాన్ని తెలిపారు.

# తెలుగు సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో... రన్ ఫర్ జీసస్




**విజేత,తరిగొప్పుల :** మండల కేంద్రంలోని తెలుగు సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ తల్లి సంఘం ఆధ్వర్యంలో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఈ సందర్భంగా సంఘ కాపరి రెవ డాక్టర్ సామ్యూల్ కరుణాకర్ పాస్టర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభు మరణించి తిరిగి లేచిన పునర్ధన సందర్భంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు .ఇందులో సంఘ సభ్యులు గ్రామ పెద్దలు వివిధ చర్చ్ ఫాదర్స్ పాల్గొని విజయవంతం చేయడం జరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని నింపిన గొప్ప మహనీయుడు ఏసుప్రభు ప్రపంచ శాంతికి దూతగా వచ్చి పాపుల కొరకు మరణించి తిరిగి లేచిన యేసును కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దామెర థామస్ ,దామెర మైఖేల్, యాటెల్లి ఏసుదాస్, చింతల ప్రభాకర్ ,సెక్రెటరీ ఖాతా అజయ్ కుమార్ ,సంఘ యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లో సర్పంచుల సేవ ఎంతో ప్రశంసనీయం - మాజీ ఎమ్మెల్యే బాలరాజు





**విజేత. బుట్టాయగూడెం :** బుట్టాయిగూడెం మండలం లోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్పంచులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు తెల్లం బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు చేసిన సేవలు ఎంతో ప్రశంసనీయం అని కొనియాడారు. గత ఐదేళ్లలో పంచాయితీ స్థాయిలో అభివృద్ధి పనులను విజయవంతంగా అమలు చేసి, ప్రజలకు మౌలిక వసతులు అందించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.అలాగే కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రజల మధ్యలో ఉండి, భయపడకుండా సేవలు అందించడం వారి అంకితభావానికి నిదర్శనమని తెలిపారు.ప్రతి ఇంటికి చేరుకుని ప్రజల అవసరాలను తీర్చేందుకు చేసిన కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.సర్పంచ్ పదవిలో ఉంటూనే గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేసిన విధానం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన కొనియాడారు . గ్రామాభివృద్ధి అనేది ఒక్కరితో సాధ్యంకాదని, అందరి సహకారంతోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంలో ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజల మధ్యలో ఉండి సేవలు కొనసాగించాలని, రాజకీయంగా మరియు సామాజికంగా మరింత ఎదగాలని సర్పంచులకు సూచించారు.సర్పంచ్ గా పనిచేసిన అనుభవం గ్రామాల పురోగతికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. సర్పంచ్ ల పదవీ కాలం ఏప్రిల్ 2 తో ముగిసిన విషయం అందరికీ తెలిసిందే.ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యం



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగటం గ్రామంలో నూతన గా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు నాంపల్లి భాస్కర్ ఇంటి గృహప్రవేశ ప్రారంభోత్సవం లో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా తూంకుంట ఆంక్ష రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెర్ల రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ పార్టీ మీద శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి బాలరాజ్ గౌడ్, ఏర్ల లింగారెడ్డి, బాల్ రెడ్డి,చిన్నారెడ్డి,కరుణాకర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ, లింగ ఎంపికపై కఠిన చర్యలు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ, లింగ ఎంపిక వంటివి చట్ట విరుద్ధ చర్యలను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. దీని కోసం కమిషనరేట్ పరిధిలో కట్టుదిట్టంగా చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గర్భంలోని శిశువు లింగాన్ని తెలుసుకోవడం, తెలియజేయడం, లేదా ఆ ఆధారంగా గర్భస్రావం చేయించడం వంటి చర్యలు సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆడ శిశువుల సంఖ్య తగ్గడానికి దారితీస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు తప్పనిసరిగా చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్తోనే పనిచేయాలని, నిబంధనలను పూర్తిగా పాటించాలన్నారు. ఎక్కడైన లింగ నిర్ధారణ జరిగినట్టు గమనిస్తే పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100, ఎస్. బి 8712685257 కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఆడపిల్లల సంరక్షణ, లింగ సమానత్వం కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

# ఫలించిన“మంచిరెడ్డి“ మంత్రాంగం

### ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ కైవసం

### మున్సిపాలిటీ చైర్మన్ గా టేకుల సుదర్శన్ రెడ్డి.

### వైస్ చైర్మన్ గా ముత్యాల శ్యామల భాస్కర్ ఎన్నిక.

### 51 రోజుల సుదీర్ఘ నిరీక్షణకు తెర.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఎప్పుడు ఎప్పుడు అనుకుంటున్నా ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు శనివారం తెరదించాడం జరిగింది. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన సమయానికి 24 మంది మున్సిపల్ కౌన్సిలర్లు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్నారు. కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియ ఓటు వేయడానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి కూడా హాజరయ్యారు. ముందుగా కాంగ్రెస్ సభ్యులు ఎన్నికల అధికారులతో మాట్లాడుతూ... కోర్టులో మూడు పిటిషన్ అందజేసిన ఎన్నిక అధికారులు ఎలాంటి చర్యలు తీసుకో లేదని ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని, ఎన్నికలు ఆరదర్శకంగా జరగాలని, ఈ మున్సిపల్ ఎన్నికలలో పాల్గొనబోమని ఎమ్మెల్యే తో పాటు పది మంది కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. మెజారిటీ కోరం బిఆర్ఎస్ కు ఉండడంతో ఎన్నికల రిటర్నిగ్ అధికారి కృష్ణా రెడ్డి చైర్మెన్ బలపరిచేవారు చెప్పండని అవకాశం ఇవ్వడంతో 23వ వార్డు కౌన్సిలర్ నీలం శ్వేత సుదర్శన్ రెడ్డిని బలపరుచగా 14 మంది చేతులు ఎత్తి ఎన్నుకోవడంతో చైర్మెన్ సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవమైనట్లు తెలిపారు. వైస్ చైర్మెన్ గా ముత్యాల శ్యామలను చిలుకల బుగ్గ రాములు, కొండ్రు త్రిలోక్ బలపరుచగా ఈమెకు 14 ఓట్లు రావడం తో ఆమెను వైస్ చైర్మెన్ గా ప్రకటించారు. సంపూర్ణ బలమున్నా ఇచ్చిన మాట ప్రకారం బిజెపికి వైస్ చైర్మన్ గా బిఆర్ఎస్ పార్టీ అవకాశం ఇచ్చింది. ఎన్నిక అనంతరం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయాన్ని కి చేరుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, క్యామ మల్లేష్, మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి లు బిఆర్ఎస్ పార్టీకి పూర్తి మెజారిటీ ఉన్న ఎన్నికలు జరగకుండా 51 రోజులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఎన్ని నాటకాలు ఆడిన ధర్మం గెలిచిందని అన్నారు.

# అమరావతి రాజధానిగా లోక్ సభ ఆమోదం ఆనంద దాయకం

### ఎంపిటిసి నాలి శ్రీనివాస్.



**విజేత జీలుగుమిల్లి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ లోక్ సభలో ఆమోదం లభించడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మైలురాయిగా నిలిచిందని టీడీపీ సినియర్ నాయుకులు, పోలవరం నియోజకవర్గ యాదవ సంఘ అధ్యక్షులు నాలి శ్రీనివాస్ అన్నారు.శనివారం జీలుగుమిల్లి లోని పాత్రికేయ సమావేశములో అయన మాట్లాడుతూ ఈ నిర్ణయంతో రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం లభించిందని అభిప్రాయపడ్డారు. అమరావతి కేవలం పరిపాలనా కేంద్రం మాత్రమే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తుకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఎదురైన అనేక సమస్యల మధ్య ఈ నిర్ణయం ప్రజలకు కొత్త ఆశలను నింపిందని తెలిపారు. అమరావతి నిర్మాణానికి భూములు సమకూర్చిన రైతుల త్యాగం ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించబడింది. వారి సహకారం లేకుండా ఈ ప్రాజెక్ట్ సాధ్యమయ్యేది కాదని గుర్తు చేశారు. ఈ నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను స్వాగతిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేయడానికి అన్ని వర్గాలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిర్ణయం పై మాజీ సీఎం మావిగన్ పేరుతో చేసిన వ్యాఖ్యలు పై ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని ఐదేళ్లు పరిపాలించి అన్ని వ్యవస్థలను అయోమయంలో పడేశారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడులు పెరగడంలో ఈ నిర్ణయం కీలక పాత్ర పోషిస్తుందని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండలం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తోట బాలు యాదవ్ పాల్గొన్నారు.

# పాత నూతన గూడెం గ్రామంలో బారి అన్న సమారాధన



**విజేత పోలవరం :** పాత నూతన గూడెం గ్రామంలో బారి అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు 3000 మందికి పైగా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అనంతరం భక్తులకు మహాప్రసాదంగా భోజనాలు వడ్డించారు.గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.స్వచ్ఛందంగా సేవకులు ప్రజలకు సేవలు అందించి క్రమబద్ధంగా భోజన ఏర్పాట్లు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో అన్నదానంలో భక్తులందరూ పాల్గొన్నారు.ఈ అన్నదాన కార్యక్రమం విజయ వంతంగా ముగిసిందని కమిటీ సభ్యులు తెలిపారు.

# సుజాత స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

## ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్



**విజేత చేవెళ్ల :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోనీ సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ అధిక ఫీజులతో పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ఫీజులను అధికంగా పెంచడాని నిరసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు వారి ధర్నాకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ధర్నాలో పాల్గొన్నది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థ అయిన సుజాత స్కూల్ దాదాపు 33 శాతం ఫీజులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి వసూలు చేయాలని చూడడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల వద్ద ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని అని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సుజాత ఇంటర్నేషనల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని జిల్లా కలెక్టర్కి డీఈఓ కి ఫిర్యాదు చేస్తామని అన్నారు మండల ఎంఈఓ వెంటనే సుజాత స్కూల్ లో ఫీజులను ఎంక్వయిరీ చేసి పాఠశాల యాజమాన్యానికి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు నిరవధికంగా ఆందోళన పోరాట నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్,తల్లిదండ్రులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ బాబ్జి



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని తక్షణమే పరిష్కరించాలన్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీడీపీ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక" నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగు స్థాయి కార్యకర్తల నుండి సామాన్య ప్రజల వరకు ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బాధితుల కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 8 మంది లబ్ధిదారులకు రూ. 5,06,381 విలువైన చెక్కులను అందజేసి, ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం ఎల్లప్పు డూ తోడుంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, ముత్యాల సత్యనారాయణ, సబ్బినిసు కృష్ణ మోహన్, పద్మనాభుని మురళి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, తన్నేడి సులేమాన్ రాజు, మద్దిపాటి సత్యనారాయణ, పరిమి వీరభద్రరావు, పరిమి సురేష్, కాకర్ల సుభద్ర, ముప్పిడి రమేష్, దాట్ల జగన్నాథరాజు, సీలి వెంకటచలం, బోజంకి శ్రీనివాసరావు, పట్నాల శంకర్, పచ్చా నాని తదితర ముఖ్య నేతలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్ కు ఆర్థిక సాయం



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పేదరిక నిర్మూలన,రాష్ట్ర అభి వృద్ధి లక్ష్యం గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొం దించిన పి4 పథకంలో భాగం గా శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రతి నెల రూ.5000 రూపాయలు ఆటో డ్రైవర్ లకు ఇస్తానని ప్రకటించారు. దీనిలో భాగంగా బస్సు స్టాండ్ వద్ద ఉన్న ఫ్రెండ్స్ ఆటో యూనియన్ సభ్యుడు కొక్కిరాల చిరంజీవికి శనివారం ఎమ్మెల్యే ఆయన సొంత నిధు లు 5000 రూపాయలు అంద జేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి మద్దాల మాణికుమార్, పసల కొండా, గట్టిం నాని, కామిశెట్టి శ్రీను, అడ్డగర్ల సురేష్, పట్టణ ఆటో వర్కర్ల సంఘం అధ్యక్షుడు కట్రెడ్డి వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి బి ఎస్ వి వరప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్' ఆవిర్భావం



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బ్రాహ్మణ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం మరియు సామాజిక భద్రతే ధ్యేయంగా విశాఖపట్నం కేంద్రంగా 'ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ ట్రస్ట్' ఆవిర్భవించిందని ట్రస్ట్ చైర్మన్ వడ్డాది ఉదయకుమార్ శనివారం మీడియాకు వెల్లడించారు. బ్రాహ్మణులను సంఘటితం చేస్తూ, ప్రభుత్వ పథకాలు అందేలా సహకరించడం, దేవాలయాల్లో సమస్యలు ఎదుర్కొంటున్న అర్చక మరియు పురోహితులకు నైతిక మద్దతు ఇవ్వడం ఈ ట్రస్ట్ యొక్క ప్రధాన ఉద్దేశాలని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే ట్రస్ట్ లోగోను ఆవిష్కరించి, సంస్థ యొక్క పూర్తి విధివిధానాలను సామాజిక వర్గానికి ప్రకటిస్తామని తెలిపారు. బ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి మరియు సామాజిక భద్రత లక్ష్యంగా పనిచేసే ఈ ట్రస్టులో సమాజంలోని ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాల కోసం సుజాతనగర్, విశాఖపట్నంలోని ట్రస్ట్ కార్యాలయంలో లేదా 8008129309 నంబరు ద్వారా తనను సంప్రదించవచ్చునని ఆయన చెప్పారు.

# పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి



**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చే విషయంలో తల్లి తండ్రు లు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలుగుదేశం పార్టీ పెంటపాడు మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకటరావు కోరారు. పెంటపా డు కూనకారపేటలోని 6వ వార్డు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వేసవి దాహర్తి తీర్చేందుకు పాఠశాల పూర్వ విద్యార్థి న్యాయవాది చెప్పుల వాసు, టీడీపీ పెంటపాడు గ్రామ ప్రధాన కార్యదర్శి గెద్దాడ రాజు ఆర్థిక సాయంతో కూలింగ్ టిన్ ను వెంకటరావు చేతులు మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి కి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొన్ని వేల కోట్లు వెచ్చించి, శిక్షణ పొంది అర్హత సాధించిన ఉపాధ్యాయలను పాఠశాలలో నియమించింది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం కూడా ప్రవేశపెట్టార న్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం పోషక ఆహారం అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే ఉన్నత స్థానాలలో ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పంచారు.

# సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో క్రైస్తవ సామాజిక వర్గం మేల్కోవాలి

## హక్కుల పరిరక్షణకు ఏకం కావాలి:

## రాజా మహేంద్ర వర్మ చేవెళ్ల కాంటెస్టెడ్ ఏంఎల్ఏ



**విజేత చేవెళ్ల :** ప్రస్తుతం దేశంలో దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ల అంశం అత్యంత కీలక దశలో ఉందని రాజా మహేంద్ర వర్మ ఒక ప్రకటనలో తెలిపారు . ఒకవైపు రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం న్యాయపోరాటం జరుగుతుంటే, మరోవైపు కొంతమంది వ్యక్తులు రాజకీయ ప్రలోభాలకు లోనై, సమాజ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని రాజా మహేంద్ర వర్మ (చేవెళ్ల కాంటెస్టెడ్ ఏంఎల్ఏ) ఆందోళన వ్యక్తం చేశారు.?ఈ సందర్భంగా సుప్రీం కోర్టు పరిణామాల పట్ల జాగ్రత్త సుప్రీం కోర్టులో రిజర్వేషన్ల అంశంపై చర్చలు జరుగుతున్న తరుణంలో, క్రైస్తవ మతంలోకి మారిన వారికి ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇలాంటి క్లిష్ట సమయంలో మన హక్కులను మనం కాపాడుకోవాలి. తప్పుడు ప్రచారాలను నమ్మకండి కొంతమంది స్వార్థపరులు రాజకీయ పార్టీల నుండి లబ్ధి పొంది,మనకు పరలోకం ముఖ్యం, లోక సంబంధమైన రిజర్వేషన్లు వద్దు అని స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. ఇది క్రైస్తవ సమాజ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే కుట్ర. ఆధ్యాత్మికతతో పాటు హక్కులు కూడ ముఖ్యం పరలోక నిరీక్షణ మన విశ్వాసం, కానీ ఈ సమాజంలో విద్య, ఉద్యోగ అవకాశాలు మన పిల్లల భవిష్యత్తుకు ముఖ్యం. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను వదులుకోవడం అంటే రాబోయే తరాలకు అన్యాయం చేయడమే.?ప్రజలకు ముందస్తు హెచ్చరిక డబ్బుకు ఆశపడి సమాజాన్ని తప్పుదోవ పట్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి. సుప్రీం కోర్టులో రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా పోరాడాలే తప్ప, ఉన్న హక్కులను వదులుకోకూడదని తెలిపారు

# కూటమి కార్యదక్షతకు నిదర్శనం అమరావతి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని గా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ,పార్లమెంటులో బిల్లును ఆమోదించటం కూటమి ప్రభుత్వ కార్యదక్షతకు నిదర్శనమని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. రాజధాని బిల్లును పార్లమెంటు ఆమోదించిన శుభ సందర్భంగా స్థానిక పోలీస్ ఐలాండ్ కూడలిలో కూటమి ఆధ్వర్యంలో గురువారం రాత్రి కృతజ్ఞత సభను నిర్వహించా రు. అనంతరం పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్త లు ప్రజలు ర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం సాధించిన ఈ ఘన విజయం సందర్భంగా ప్రతి ఇంటిలోనూ దీపం వెలిగించాలని కోరారు. గత వైసిపి విధ్వంసకర పాలనలో భాగంగా అమరావతిని నిర్లక్ష్యం చేసి రాష్ట్రానికి రాజధాని లేకుండా, అధోగతి పాలు చేశారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒక మానసిక రోగిలా తయారయ్యా రని, ఆయనకు వెంటనే వైద్యం చేయించాలని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఏవేవో పిచ్చిపిచ్చి పేర్లు ప్రతిపాదిస్తూ జగన్ సైకోలా ప్రవర్తించారన్నార న్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్తశుద్ధితో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేరాయని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి, భవిష్యత్తులో దేశంలోనేఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం పొందే విధంగా ఒక పెద్ద ముందడుగు వేశారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కు అమరావ తి అత్యంత ప్రధానమన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిరంత రం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వానికి, జగన్ అరాచక పాలనకు తేడాను ప్రజలు గమనించాలన్నారు. ఇప్పటికీ జగన్ లో పరివర్తన రాకపోవ డం విచారకరమన్నారు. రాజధాని బిల్లు పార్లమెంటు ఆమోదించడం పై ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, కూటమి పాలనకు జేజేలు పలుకుతు న్నారని చెప్పారు. అమరావతి రాజధానిగా పార్లమెంట్ ఆమోదం పొందడంతో యువతకు భరోసా వచ్చిందన్నారు. ఉద్యోగాల కోసం ఎక్కడికి వెళ్లాలో తెలియని దుస్థితి నుంచి, భవిష్యత్తుపై యువతకు భరోసా కలిగిందన్నారు. ఏ రాష్ట్రానికయినా రాజధాని ఆధారంగానే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అనంతరం స్థానిక పెద్ద శివాలయంలో ప్రజలందరితో కలిసి దీపాలను వెలిగించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తహసీల్దార్ రాజరాజేశ్వరి, పెంటపాడు మండలం ఎమ్మార్వో సునీల్ కుమార్, ప్రత్యేకాధికారి మల్లికార్జున రావు, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఎంపీపీ కట్టిపోయిన వెంకటలక్ష్మి, వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, చాపల రమేష్,దువ్వ శ్రీను, సజ్జా సుబ్బు, వాడపల్లి సుబ్బరాజు, మద్దాల మణికుమార్,పాతూరి రాంప్రసాద్ చౌదరి, పైబోయిన వెంకటరామయ్య, పసల కొండ,నరిసే సోమేశ్వరరావు, అడ్డగర్ల సురేష్,భోగి రెడ్డి ఆదిలక్ష్మి, గట్టం నాని, రామ్ లక్ష్మణ్, కొవ్వూరి లక్ష్మారెడ్డి, మద్దిపాటి ధర్మేంద్ర, మలపాక చిట్టి,దాసరి కృష్ణవేణి సత్తి జగన్మోహన్, అడబాల మురళి, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, ఒట్టికూటి అబ్బు, బేటిన గిరిధర్, అధికారులతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సంబరాలు



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** అమరావతి రాజధాని బిల్లుకు పార్లమెంటులో చట్టబద్ధమైన ఆమోదం లభించడంతో నియోజకవర్గవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గత కొన్నేళ్లుగా రాజధాని విషయంలో కొనసాగుతున్న సందిగ్ధతకు తెరపడటంతో, ఈ చారిత్రాత్మక ఘట్టంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వార్త తెలిసిన వెంటనే నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్దకు ప్రజలు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని పరస్పరం మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. జై అమరావతి నినాదాలతో పట్టణ వీధులు మారుమోగిపోయాయి. ముఖ్యంగా బాణసంచా కాల్చి, డప్పు వాయిద్యాల మధ్య ర్యాలీలు నిర్వహించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ బిల్లు ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు బలమైన పునాది పడిందని, అభివృద్ధి బాటలో రాష్ట్రం పరుగులు పెడుతుందని స్థానిక ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఈ ఉత్సాహం కేవలం రాజకీయ వర్గాలకే పరిమితం కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లోనూ స్పష్టంగా కనిపించింది. పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు స్వచ్ఛందంగా వేడుకలు జరుపుకోగా, విద్యా సంస్థల్లో విద్యార్థులు అమరావతి చిత్రపటాలతో ప్రదర్శనలు నిర్వహించారు. రాజధాని ఖరారు కావడంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతాయని, తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయనే ఆశాభావాన్ని విద్యార్థులు వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి రాజధాని గుండెకాయ వంటిదని, అటువంటి పవిత్ర ప్రాంతానికి పార్లమెంటు రక్షణ లభించడం గర్వకారణమని మేధావులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లె, ప్రతి వార్డులోనూ ఈ విజయాన్ని ప్రజలు తమ సొంత విజయంగా భావిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి లోకేశ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# టి జి జెన్కో పోటీలో సత్తా చాటిన బి టి పి ఎస్ కళాకారులు



**విజేత, పినపాక :** తెలంగాణ జనరేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పాల్వంచ లో జరిగిన ఇంటర్ సర్కిల్, కల్చరల్ విభాగంలో భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కళాకారులు సత్తా చాటారు. ఈ సందర్భంగా విజయం సాధించిన కళాకారులను చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న అభినందించారు. జానపద పాటల విభాగంలో సిద్దెల హుస్సేన్ (ప్రథమ), వీరమణి (తృతీయ ), నాటికల విభాగంలో(ద్వితీయ ), ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టుగా బహుమతులు సాధించిన వారిని అభినందించిన సీఈ మాట్లాడుతూ విద్యుత్తు రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులలో కళాకారులకు కొదవలేదని, ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తూనేపనిచేస్తున్న సంస్థ ఖ్యాతిని కూడా, నాలుదిశాల మీ కలల ద్వారా వ్యాపింప చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి టి పి ఎస్, స్పోర్ట్స్ సెక్రెటరీ కల్తి నరసింహ, కళాకారుల కెప్టెన్ సిద్దెల హుస్సేన్,వీరమణి, ధనలక్ష్మి, రమాదేవి, సీతారత్నం తదితరులు పాల్గొన్నారు

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మైత్రి వెంకటరెడ్డి కి ఘన సన్మానం



**విజేత,, పినపాక :** పినపాక: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సానికొమ్ము వెంకటరెడ్డి(మైత్రి ) ని పినపాక మండల ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక మండల అధ్యక్షులు బండారి వెంకట రాంబాబు మాట్లాడుతూ పినపాక మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా సానికొమ్ము వెంకటరెడ్డి (మైత్రి ) ఎన్నిక కావడం అందరికీ గర్వకారణం అన్నారు. నూతన ఉపాధ్యక్షులైన వెంకట్ రెడ్డి ని పినపాక అసోసియేషన్ తరపున ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారి వెంకట రాంబాబు, నరేష్, రమేష్, ప్రసాద్, రవి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ,పార్వతి పరమేశ్వరుల కళ్యాణానికి గోటి తలంబ్రాలు

## తలంబ్రాలలో రామకోటి రామరాజు కృషి అమోఘం

## ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

## 4సార్లు భద్రాచలానికి తలంబ్రాలు అందించిన ఘనత

## రామకోటి రామరాజుకు ప్రతినిధుల సన్మానం




**విజేత గజ్వేల్ :** ఈ నెల 11వ తేదీన గజ్వేల్ లో జరిగే సీతారాముల ఉమామహేశ్వరుల కల్యాణా నికి ప్రతి సంవత్సరం శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు గోటి తలంబ్రాలు,ముత్యాల తలంబ్రాలు అందిస్తున్నారు.దీనికి సంబందించిన గోటి తలంబ్రాల కార్యక్రమాన్ని శనివారం నాడు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ మాట్లాడుతూ రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అన్నారు. భద్రాచల రామయ్య కళ్యానానికి 4సార్లు తెలంగాణ రాష్ట్రం నుండి వడ్లు ఓలిపించి అందించిన ఘనత రామకోటి రామరాజుదే అన్నారు.అలాగే భద్రాచల దేవస్థానం ముత్యాల తలంబ్రాలు కూడా అందజేయడం నాటి చరిత్రను రామకోటి రామరాజు సాక్షాత్కారింప జేశారన్నారు.నాటి రామదాసు సేవలు నేడు రామకోటి రామరాజులో చూస్తున్నామన్నారు. గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ భద్రాచల రామయ్య కళ్యాణానికి, మన గజ్వేల్ రామయ్య కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించడం రామకోటి రామరాజు చేస్తున్న నిశ్వార్థ రామభక్తి అమోఘం అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి గోటి తలంబ్రాలు భద్రాచలానికి అందించి తిరిగి భక్తులకు ముత్యాల తలంబ్రాలు తీసుకొచ్చి అందించడం అభినందనీయం అన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామ నామం అమోఘం అయిందన్నారు.ప్రతి వ్యక్తిచే రామ నామాన్ని లిఖింపజెపిస్తూ వారికి గోటి తలంబ్రాలు పరిచయం చేసి వడ్లు ఓలిపించి భద్రాచలం పంపడంలో చూపిన భక్తి అమోఘం అన్నారు. రామకోటి రామరాజును ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బోలిబత్తుల దేవదాసు,హనుమాన్ దాస్, సిద్ధాంతి పాల్గొన్నారు.

# శశి కళాశాలలో అవగాహన సదస్సు






**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** స్థానిక శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & ఇంజినీరింగ్‌లో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ కమిటీలు, ఎన్ఎస్ఎస్ యూనిట్, ఈగల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారప్ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ సికిందర్ బాషా మాట్లాడుతూ, ర్యాగింగ్ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే చట్టపరమైన చిక్కులను, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావాలను వివరించారు. తాడేపల్లిగూడెం డీఎస్పీ శ్రీ డి. విశ్వనాథ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చట్టపరమైన చర్యల గురించి అవగాహన కల్పించారు. అనంతరం రీజినల్ మెడికల్ ఆఫీసర్ డా. పి. నవీన్ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించగా, కళాశాల ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతకు, సంక్షేమానికి తమ సంస్థ ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. టి.జె.వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు స్వాగత ప్రసంగం చేస్తూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరస్పర గౌరవం ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు బి. కిరణ్ కుమార్, షేక్ సల్మాన్ భాషా, అధ్యాపకులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరం

విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

విలేకర్ల సమావేశంలో జార్జి రెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు




**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరమని, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయడంలో ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయని, విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల్లో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు అనేక రోజులుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఫీజు బకాయిలు విడుదల చేస్తామని గడువులు పెడుతూ కాలం గడుపుతున్నాయి, కానీ నిధులు మాత్రం రిలీజ్ చేయడం లేదని ఆవేదన వెల్లుబుచ్చారు.

**సహజంగాప్రభుత్వాలు**

తమ బాధ్యత విస్మరించిన సందర్భంలో కోర్టులు ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యహరించేలాగా ఆదేశాలు ఇస్తుంటాయని కానీ ఇక్కడ మాత్రం విద్యార్థులపై భారం కలిగించేలా తాజా ఆదేశాలు ఉన్నాయని, తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఇటీవల ఇచ్చిన (ఏప్రిల్ 03 ) తాజా తీర్పు విద్యార్థులలో గందరగోళం కలిగించిందని, ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తానని వాగ్దానం చేసిన ఫీజు రీయింబర్స్ ప్రభుత్వం ఇవ్వకపోతే ముందస్తుగా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవడానికి ప్రైవేట్ కలశాల యాజమాన్యాలకు అనుమతి ఇవ్వడం అంటే పేద విద్యార్థుల విద్యపై భారం మోపడమే అవుతుందని విమర్శించారు.గౌరవ కోర్టు ఈ తీర్పు ను సమీక్షించి, ప్రభుత్వం హామీ ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వవలసిన కోరారు. రాష్ట్రంలో సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజురియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయి. దఫా దఫాలుగా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంతవరకు ఆ హామీని అమలు చేయడం లేదని, దీని వలన లక్షలాది విద్యార్థుల విద్యా భవిష్యత్ గందరగోళంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధికి కీలకమైన మానవ వనరులు మీద, విద్యా రంగం మీద ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యహరించేలగా, రాజ్యాంగం విద్యార్థులకి కల్పించిన హక్కులు పరిరక్షించేలా, ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా పాలన చేసే విధంగా గౌరవన్యాయస్థానాలు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్,జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాము, జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికీ విరాళం అందజేసిన కంచర్ల స్వామి

అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని పలుగు గడ్డ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం పోచమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి తిగుల్ నర్సాపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కంచర్ల స్వామి పెద్ద మనసుతో భక్తి భావంతో రూ.10,116 /- రూపాయలు విరాళంగా శనివారం పలుగు గడ్డ గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు కంచర్ల స్వామి మాట్లాడుతూ భగవంతుడి కృప భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయం అభివృద్ధికి తన వంతుగా పెద్దమ్మతల్లి,పోచమ్మ తల్లి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. శ్రీ పెద్దమ్మ తల్లి పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద మనిషి నర్ర ఇస్తారీ ,ఉప పెద్ద మనిషి రామచంద్రం, ఉప సర్పంచ్ కళ్యాణి రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ రాజేశ్వరి రవి, గ్రామస్తులు ఎల్లేష్,కరుణాకర్, కనకయ్య,రాజు,రమేష్,కృష్ణ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జయంతులు విజయవంతం చేయాలి

వరంగల్ జిల్లామాల ఐక్యవేదిక నాయకులు దార కుమారస్వామి పిలుపు



**విజేత ,నర్సంపేట :** ఏప్రిల్ నెల అంటేనే గుర్తుకు వచ్చేది ఏప్రిల్ ఫుల్ కాదు ఏప్రిల్ నెల మహనీయులు జన్మించిన నెల అని వరంగల్ జిల్లా మాల ఐక్యవేదిక నాయకులు కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ నెల అంటేనే చరిత్రలో గొప్ప నెల. అంటూ భారతదేశంలోని మొదటి ఉప ప్రధాని. గొప్ప పరిపాలన దక్షుడు. హక్కుల కోసం బిక్షమెత్తకండి పోరాడి సాధించండి అని తెలియజేసిన అగ్రవర్గ ఆగడాలను ధిక్కరించి. భారత అధికార సార్వభౌము ను నిమ్న జాతుల వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు పోరాటం చేసి బేబీ మినిస్టర్ గా అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి అయి 27 సంవత్సరాల పాటు కేంద్ర మంత్రిగా ప్రజాసేవ చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జన్మదినం ఏప్రిల్ 5 భారతదేశ సామాజిక తొలి విప్లవకారుడు సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదినం ఏప్రిల్ 11 అని భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి ప్రపంచ జ్ఞాన సూర్యుడు పనికిరాని మూఢనమ్మకాలను నడ్డి విరిచి ప్రతి ఒక్కరికి ఒక్క ఓటు అని ప్రపంచాన్ని ధిక్కరించి నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ తారీకు అని. ఇంతమందికి జన్మించిన ఇంత గొప్ప మహత్తరమైన నేలను మనము మహనీయుల పండగ నెల అని అంటాము ఇలాంటి గొప్ప గొప్ప మహనీయుల పండుగలను ప్రతి జిల్లాలో నియోజకవర్గంలో మండలాలలో గ్రామా గ్రామాన పండగ దినములు ప్రతి ఒక్కరు జరుపుకోవాలని మాల ఐక్యవేదిక జిల్లా నాయకులు కుమారస్వామి కోరారు.

## పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయి....

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా నియమితులైన మానేపల్లి సూర్యనారాయణ గుప్తా ను సత్కరించిన "మార్నింగ్ కాఫీ క్లబ్"...



**విజేత,భీమవరం :** పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, 15వ సారి ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా మానేపల్లి సూర్యనారాయణ గుప్తా నియమితులు కావడం హర్షించదగ్గ విషయమని మార్నింగ్ కాఫీ క్లబ్ ఫౌండర్ ఉ కన్వీనర్ బొండా రాంబాబు, కో కన్వీనర్ ఓలేటి శ్రీనివాస గుప్తా,కొత్త శ్రీనివాస్,కోట్ల నాని,పిఆర్ఓ భట్టిప్రోలు శ్రీనివాసరావు అన్నారు. భీమవరం తాడిమళ్ళ వారి కాంప్లెక్స్ లో మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా నియమితులైన మానేపల్లి సూర్యనారాయణ గుప్తా ను సత్కరించారు. వారు మాట్లాడుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు మానేపల్లి సూర్యనారాయణ గుప్తా అందిస్తున్న సేవలు అద్వితీయమన్నారు.కనగర్ల రామకృష్ణ, చవ్వా శ్రీనివాస సుబ్బారావులు మాట్లాడుతూ ఆయన సేవలకుగాను 15వ సారి అధ్యక్షులుగా నియమితులు అయ్యారని, ఏ పనినైనా తన భుజాలపై వేసుకుని పరిష్కారం చూపే గొప్ప వ్యక్తి అని అన్నారు.రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహిం చాలని కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్ర మంలో క్లబ్ సభ్యులు కార్మురి సత్య నారాయణ మూర్తి, బొండాడ సుబ్బారావు, మానేపల్లి వెంకన్న బాబు,బొడ్డు వాసు, బంగారు రాము,కురిశెట్టి శ్రీనివాస అప్పారావు,కొల్లేపర సుబ్బారావు,గుండు సుమూర్తి, సభ్యులు పాల్గొన్నారు

## కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరం...

గణేష్ ఈసీఈ కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**విజేత,భీమవరం :** డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని, ఉద్యోగ అవకాశాలకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మారుతీ టాకీస్ సెంటర్ ఎదురుగా గణేష్ ఈసీఈ కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ను శుక్రవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. సాంకేతికతతో కూడిన నిత్యజీవితంలో కంప్యూటర్ అక్షరాస్యత వ్యక్తిగత ప్రగతికి, వృత్తిపరమైన ఎదుగుదలకు సోపానంగా నిలుస్తుందన్నారు. ప్రపంచంతో పోటీ పడాలంటే తప్పకుండా ఇంగ్లీష్, కంప్యూటర్ జ్ఞానం ఉండాలన్నారు. భీమవరం పట్టణంలో కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఇన్ స్టిట్యూట్ హెడ్స్ కోయ రవిచంద్ర, కోయ లక్ష్మి సుచిత్ర మాట్లాడుతూ భీమవరంలో రెండో బ్రాంచ్ ను ప్రారంభించామని, బేసిక్, సాఫ్ట్ వేర్, అకౌంటింగ్, యానిమిషన్ కోర్సెస్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ వంటి మరెన్నో వాటిలో శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమ్మర్ స్పెషల్ క్లాస్ లు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దాసాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ దారపురెడ్డి త్రివిక్రమ్, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో ఘనంగా 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం యేసు ప్రేమ సందేశంతో పరుగు




**విజేత నల్లబెల్లి :** క్రైస్తవ సోదరులు ఆధ్వర్యంలో "రన్ ఫర్ జీసస్" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటలకు సీఎస్ఐ పరిశుద్ధ తోమా దేవాలయం నుండి ప్రారంభమై జీసస్ గాస్పెల్ బాప్టిస్ట్ చర్చ్ వరకు కొనసాగింది.క్రీస్తు సువార్తను ప్రచారం చేస్తూ, పాటలు, నృత్యాలతో దేవుణ్ణి ఆరాధిస్తూ పాల్గొన్న భక్తులు "క్రీస్తు కోసం పరుగు" అంటూ సందేశాన్ని ప్రజలకు చాటారు.ఈ సందర్భంగా సీఎస్ఐ సంఘ కాపరి రెవ్ ఈపీ ప్రసాద్ మాట్లాడుతూ, "యేసు క్రీస్తు ప్రభువు ఈ లోకాన్ని ఎంతో ప్రేమించాడు. సకల మానవాళి రక్షణ కోసం తన ప్రాణాన్ని త్యాగం చేశాడు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు పాస్టర్ రెడ్డి మత్తయ్య, మహేందర్, రూబెన్, దనుజయ్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు. అలాగే సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, మాజీ ఎంపీటీసీ జన్ను జయరాజు, మాజీ సర్పంచ్ రాజారామ్, సంఘ సెక్రటరీ కనకం నవీన్, ట్రెజరర్ నాగెల్లి ప్రకాష్, దండు ప్రవాణి నరేష్ సంఘ పెద్దలు ప్రకాశం, యువత, మహిళా సంఘ సభ్యులు జన్ను అరుణ, భారత, అనూష, పద్మ, శాంత, సుష్మిత తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో కార్మికులకు హెచ్చరికలు బ్రోకర్ల మోసాలకు గురికావద్దు




**విజేత నల్లబెల్లి :** నర్సంపేట,నియోజకవర్గంలోని భవన నిర్మాణ కార్మికులకు అధికారులు కీలక సూచనలు జారీ చేశారు. భవన నిర్మాణ కార్మిక శాఖ ద్వారా లభించే క్లెయిమ్ డబ్బుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా క్లెయిమ్ డబ్బులు రావాల్సి ఉన్నట్లయితే, వారు తప్పనిసరిగా స్వయంగా సమీపంలోని లేబర్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొంతమంది బ్రోకర్లు "మేమే డబ్బులు ఇప్పిస్తాం", "అధికారులకు డబ్బులు ఇవ్వాలి" వంటి అబద్ధపు హామీలతో కార్మికులను మోసం చేసే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ఇలాంటి మాటలను నమ్మవద్దని స్పష్టం చేశారు. ఇంకా, కొన్నిసార్లు కార్మికులకు రావాల్సిన మొత్తం డబ్బును వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిన తర్వాత, అందులో కొంత మాత్రమే వారికి ఇచ్చి మిగతా మొత్తాన్ని దోచుకునే ఘటనలు జరుగుతున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. అందువల్ల, కార్మికులు తమ ఖాతాల్లో జమయ్యే మొత్తాన్ని స్వయంగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.ఎవరైనా బ్రోకర్లు లేదా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే అవినీతి నిరోధక శాఖ హెల్ప్లైన్ 1064కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు.ఇలాంటి మోసాలను నివారించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




## 3N కార్ కేర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**విజేత,భీమవరం :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భీమవరం పట్టణానికి ఎన్నో కార్పొరేట్ స్థాయి కంపెనీలు తరలివస్తున్నాయని, ప్రతి వ్యాపార రంగం ఎంతో అభివృద్ధి సాధించాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం - ఉండి రోడ్డులో "3చీ కార్ కేర్ ను శుక్రవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. నేటి ఆధునిక యుగంలో కార్ల వినియోగం ఎంతో పెరిగిందని, కార్ల రక్షణ కోసం ఎన్నో రకాలు వాడుతున్నామన్నారు. పెయింట్ ప్రొటెక్షన్ ఫిల్మ్, సిరామిక్ కోటింగ్, ఇంటీరియర్ వంటి ఎన్నో సర్వీసులకు హైదరాబాద్, విజయవాడ వంటి చోట్లకు వెళ్లేవాళ్లమని, ఇప్పుడు అన్ని సర్వీసులు భీమవరంలో అందుబాటులోకి వచ్చాయన్నారు. 3 ఎన్ కార్ కేర్ హెడ్ ఎం త్రినాద్ మాట్లాడుతూ కార్ వ్రాప్, సన్ ఫిల్మ్, పెయింట్ ప్రొటెక్షన్ ఫిల్మ్, సిరామిక్ కోటింగ్, ఇంటీరియర్ మరెన్నో సర్వీసులను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, కొత్తపల్లి నాగరాజు, గ్రంధి రవితేజ, మాగాపు ప్రసాద్, భగత్ సింగ్, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు గాలికుంటు నివారణ టీకాను సద్వినియోగం చేసుకోవాలి

రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్



**విజేత గజ్వేల్ :** పాడి పశువుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం రోజు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం బలోపేతం కావడమే కాకుండా రైతుల ఆర్థిక స్థిరత్వం కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.పాడి పశువుల ఆరోగ్యం బాగున్నప్పుడే రైతులకు ఆదాయం పెరుగుతుందని అన్నారు.రైతులందరు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని పాడి రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మ్యాకల శ్రీనివాస్,రాజు,దుర్గాప్రసాద్,మల్లేశం,విఎల్ ఓ భాస్కర్,గోపాలమిత్ర కిషన్,ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల యాదగిరి అభ్యర్థిత్వం రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు



**విజేత, ఇబ్రహీంపట్నం :-** మున్సిపల్ చైర్మన్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విప్ ఉల్లంఘించిన కౌన్సిలర్ ఆకుల యాదగిరి అభ్యర్థిత్వం రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ కి బిఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ ఆకుల యాదగిరి బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి గెలిచి చైర్మన్ ఎన్నిక సమయంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు విప్ ఉల్లంఘన కింద ఆకుల యాదగిరి అభ్యర్థిత్వం రద్దు చేయాలని శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి బిఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు ఏనుగు భరత్ రెడ్డి, మంద సురేష్, దొంద వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు

విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు పద్మ




**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** గత సంవత్సర కాలంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన అమ్మడి పూడి పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమ్మడి పూడి పద్మ మాట్లాడుతూ తన తండ్రి అమ్మడి పూడి సత్యం కు మొదటి భార్య మంగమ్మకు ఐదుగురు సంతానమని , రెండో భార్య భాగ్యమ్మకు ఒక కుమారుడు జన్మించాడని, తన తండ్రి తో పాటు ఇద్దరు భార్యలు కూడా మృతి చెంది చాలా కాలం అవుతుందని తెలిపారు. ఇద్దరు భార్యలకు కలిగిన సంతానానికి ఉమ్మడిగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం కామేపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో గత సంవత్సరం క్రితం ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ ను కలిస్తే ఆర్ ఐ ని కలవమని, ఆర్ ఐ ని కలిస్తే వీఆర్వో ను కలవమని ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కుటుంబ సభ్యులు కలిసి సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన సకాలంలో సర్టిఫికెట్ ఇవ్వకుండా చెప్పులు అరిగేలా తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకొనే హక్కు తమకు ఉందని, కానీ కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు అభ్యంతరకరంగా, అనాలోచిత చర్యగా ఉందని, జిల్లాలో బహుశా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేవలం కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలోనే ఇటువంటి వింత ప్రవర్తన కలిగి ఉండటం విచారకరమని మండిపడ్డారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తక్షణమే తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటన మరెవరికి రాకూడదని వేడుకున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ ఇతర ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వృద్ధాప్య తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు..

మొగుళ్ళపల్లి ఎస్ ఐ ముప్పు సురేష్..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ కు బంగ్లాపెల్లి గ్రామానికి చెందిన వృద్ధప్య మహిళ రాజమ్మ ఫిర్యాదు చేయడానికి రాగా, ఎస్.ఐ ఆమెను గమనించి వెంటనే ఆమె దగ్గరకు వెళ్లి తన పక్కన కూర్చొని ఆప్యాయంగా పలకరించి ఆమె సమస్యను శ్రద్ధగా విన్నారు. రాజమ్మ తన కొడుకులు తనను పట్టించుకోకుండా అన్నం కూడా పెట్టకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలియజేయగా, ఎస్.ఐ ముప్పు సురేష్ వెంటనే స్పందించి రాజమ్మ కొడుకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ సందర్భంగా తన తల్లి రాజమ్మను సరిగా చూసుకోవాలని, భోజనం మరియు అవసరమైన సంరక్షణ అందించాలని గట్టిగా సూచించగా, రాజమ్మ కొడుకులు తన తల్లిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎస్ ఐ కీ హామీ ఇచ్చారు.

# ఘనంగా అన్న సమారాధన



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** పట్టణంలోని సీతారాంపేట లో శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా శనివారం భారీ అన్న సమారాధన ను ఘనంగా నిర్వహించారు. వేలాది మంది ప్రజలు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో జనసేన యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, బీజేపీ యువ మోర్చా ఉపాధ్యక్షురాలు పైడి కొండల సింధు, నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షుడు ఎగ్గిన నాగబాబు, రాజా త్రినాథ్ పాల్గొన్నారు.

## చెరువుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



**విజేత, తరిగొప్పుల :** వేసవి సెలవుల నేపథ్యంలో చిన్నారులు ఈత కోసం వెళ్లి నీట మునిగి ప్రమాదాల భారిన పడి చనిపోయే అవకాశం ఉన్నందున వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు నర్మేట సిఐ అబ్బయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ పెద్ద చెరువు, గొల్లకుంట వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు శనివారం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా సిఐ అబ్బయ్య మాట్లాడుతూ వేసవి కాలంలో ఈత పేరుతో పిల్లలు చెరువుల వద్దకు వెళ్లకుండా, పిల్లలు ఈత నేర్చుకోవాలని ఉత్సాహంతో వెనుక ముందు ఆలోచించకుండా చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు .వేసవిలో ఈతకు వెళ్లే పిల్లల దృష్ట్యా జరగబోయే ప్రమాదాలను నివారించుటకై హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గూగులోతు శ్రీదేవి, సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపూర్ లో ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం



**విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పరిధిలోని పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ఆద్వర్యంలో పాస్టర్ కమిటీ ప్రెసిడెంట్ రెవరెండ్ టి ప్రభుదాస్ అధ్యక్షతన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు స్థానిక రాజీవ్ చౌక్ వద్ద రామకృష్ణాపూర్ లోని అన్ని క్రైస్తవ సంఘాలలో నుండి క్రైస్తవులు చిన్నా పెద్దా అందరూ రన్ ఫర్ జీసస్ ప్రోగ్రాం లో పెద్దఎత్తున పాల్గొన్నారు. రాజీవ్ చౌక్ నుండి మొదలైన ర్యాలీ భగత్ సింగ్ నగర్, సూపర్ బజార్, రామాలయం చౌరస్తా మీదుగా సి ఎస్ ఐ చర్చ్ వద్దకు చేతిలో జెండాలు పట్టుకుని ఎవరికోసం పరుగు యేసు కోసం పరుగు, రన్ ఫర్ జీసస్ అని నినాదాలు చేస్తూ పుర వీధులన్నీ తిరుగుతూ చేరుకున్నారు. అనంతరం పాస్టర్లు మాట్లాడుతూ యేసు ప్రభు చనిపోయి మరల మూడవ రోజు న తిరిగి లేచాడనే దైవ సందేశాన్ని అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో పాస్టర్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ బీమా సామ్యూల్, సెక్రటరీ రెవరెండ్ టి రాము జాషువా జనరల్ , ట్రెజరర్ పాస్టర్ రవి రఘుయెల్ తదితర సంఘాల పాస్టర్లు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి

బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**విజేత మరిపెడ :** వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలోని మగ్రిగూడెంలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేస్తున్నారని, దీనిలో చలివేంద్రాలు ఏర్పాటు ముఖ్యమైనది అన్నారు. వేసవిలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని, నిత్యం వివిధ పనుల కోసం వచ్చిపోయే బాటసారులు, ప్రయాణికులు, డబ్బులు పెట్టి కొనలేని పేద ప్రజల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాలు దోహదపడతాయని అన్నారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన బాల వికాస సంస్థ సభ్యులను అభినందించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ సోమన్న, ఉప సర్పంచ్ షేక్. షరీఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఉషా, సంస్థ మరిపెడ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, సహ కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత, గ్రూప్ సభ్యులు సమ్మక్క, సావిత్ర, ప్రమీల, జయమ్మ, కైరుంబి, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బైరాజుపల్లె గ్రామ పురవీధుల్లో ఊరేగిన శ్రీకోదండరాముడు



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండలంలోని కాప్పల్లె గ్రామపంచాయతీ బైరాజుపల్లె శ్రీ కోదండ రామఉత్సవాలు భాగంగా గ్రామం లో శనివారం శ్రీ కోదండరామస్వామి వారు పుష్పపల్లకి పై ఊరేగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు గ్రామ ప్రజలు బెంగళూరు నుండి వివిధ రకాల పుష్పాలు తెప్పించి పల్లకిని ప్రత్యేకంగా అలంకరించి,పుష్పపల్లకి లో కొలువుదీర్చి పురవీధులలో డప్పువాయిద్యాలు భానసంచాలు, పిల్లనగ్రోవి నడుమ స్వామి వారు శ్రీ రామ నామస్మరణలతో ఊరేగింపు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామి వారికి మంగళహారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి కాక బెంగళూరు, చెన్నై నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.పుష్పపల్లకిని తిలకించడానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమలు నిర్వహించారు. ఈవేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.పుష్పపల్లకి ఊరేగింపు వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి పోలీస్ సిబ్బంది తో బందో బస్త నిర్వహించారు.

# చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ కాన్వకేషన్‌లో ఫాలక్ నాజ్‌కు డాక్టరేట్ ప్రధానం




**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** హైదరాబాద్‌లోని చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో కాన్వకేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కాన్వకేషన్ డే సందర్భంగా ఫార్మసీ విభాగానికి చెందిన పరిశోధకురాలు ఫాలక్ నాజ్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఫార్మకాలజీ అంశంపై సీడీసీ కళాశాల ఫార్మసీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ పర్యవేక్షణలో ఫాలక్ నాజ్ సమర్పించిన పరిశోధన గ్రంథానికి గాను యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రామానుజ నారాయణ్, డైరెక్టర్, సి ఎస్ ఐ ఆర్ -ఐ ఎం ఎం టి ,భువనేశ్వర్ ఒడిశా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఎనుగుల పెద్దిరెడ్డి, చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వ్యవస్థాపకులు మరియు చాన్సలర్ డాక్టర్ సిహెచ్.వి. పురుషోత్తం రెడ్డి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జి. శంకర్ లింగం పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఫాలక్ నాజ్ ఖమ్మంలోని బ్రౌన్స్ ఫార్మసీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా ఆమెను భర్త అస్లాం ఖాన్ (షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు), అత్తమామలు వహీద్ ఖాన్, జీబత్ పర్వీన్, తల్లిదండ్రులు నిఖాత్ సుల్తానా, మీర్జా సమీ ఉల్లా బేగ్ (యూనిక్ హైస్కూల్ డైరెక్టర్, వరంగల్), అన్న మీర్జా ఉమేర్ ఉల్లా బేగ్, మరిది అసిఫ్ ఖాన్, పిల్లలు మహిర్ ఖాన్, మొయినుద్దీన్ తదితర కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందించారు.

# ఏప్రిల్ 25న తెలంగాణ రాజకీయాల్లో నూతన శకం

కవితక్క నాయకత్వంలో కొత్త పార్టీ ఆవిర్భావం

శంకర్ పల్లిలో ఘనంగా రాజకీయ పార్టీ ఆవిర్భావ ప్రకటన పోస్టర్ విడుదల.

తెలంగాణ అస్తిత్వమే జెండా.సామాజిక న్యాయమే అజెండాగా రాబోతున్న నూతన పార్టీ.

మేడ్చల్ 'అద్వయ కన్వెన్షన్' సభకు లక్షలాదిగా తరలిరావాలి

కప్పాటి పాండురంగా రెడ్డి,తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



**విజేత చేవెళ్ల :** తెలంగాణ గడ్డపై మరో రాజకీయ ఉద్యమానికి నాంది పలుకుతూ, ఈనెల 25న ప్రకటించనున్న కొత్త రాజకీయ పార్టీ ఏర్పాట్లపై శంకర్ పల్లి మండల కేంద్రంలో భారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. కొలాన్ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రామిడి వెంకట్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కె.శివశంకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ ఆవిర్భావ ప్రకటన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**తెలంగాణ ఆశయాల ప్రతిరూపం నూతన పార్టీ**

సమావేశం అనంతరం కప్పాటి పాండురంగా రెడ్డి, రామిడి వెంకట్ రెడ్డి సంయుక్తంగా విలేఖరులతో మాట్లాడారు. తెలంగాణలోని సబ్బండ వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యంగా, తెలంగాణ అస్తిత్వంతో ఈ పార్టీ పురుడుపోసుకోబోతోంది. తెలంగాణ ప్రజా గొంతుక కవితక్క నాయకత్వంలో ఈ పార్టీ ప్రజల మద్దతుతో తిరుగులేని శక్తిగా ఎదగడం ఖాయం అనీ దీవ వ్యక్తం చేసారు. రాష్ట్ర ప్రభుత్వంతో ప్రతిపక్ష పార్టీలు కుమ్మక్కయ్యాయని, ప్రస్తుతం ఈ ప్రభుత్వంపై కవితక్క మాత్రమే ఒంటరి పోరాటం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ?మహిళల చేతుల్లోనే రాష్ట్ర భవిష్యత్తు ?ఇది కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, ఇదొక మార్పు, ఒక గొప్ప ఉద్యమమని నాయకులు అభివర్ణించారు. ఇన్నాళ్లూ అవకాశం ఇవ్వలేదు అని బాధపడిన రోజులు పోయాయి, ఇకపై అవకాశం తీసుకుంటాం అని గర్జించే సమయం వచ్చింది. ఇంటి బాధ్యతలను మోసే ఆడబిడ్డ రాష్ట్రాన్ని కూడా అదే నిబద్ధతతో నడిపించగలదు. ఒక ఆడబిడ్డ ముందుకు వస్తే ఒక కుటుంబం మారుతుంది, వేలాది మంది ఆడబిడ్డలు కదిలితే రాష్ట్రం మారుతుంది. ఇది మహిళల కోసం, మహిళల చేతుల్లో మొదలవుతున్న నూతన రాజకీయపార్టీ. ఈనెల 25వ తేదీన మేడ్చల్, మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్ లో జరిగే నూతన రాజకీయ పార్టీ ప్రకటన సభను విజయవంతం చేయాలని వారు కోరారు. తెలంగాణ యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కవితక్క నాయకత్వాన్ని బలపరచాలని పిలుపునిచ్చారు.

**పాల్గొన్న నాయకులు:**

ఈ కార్యక్రమంలో జి.ప్రశాంత్ గౌడ్, సయ్యద్ ఇల్యాస్, నరేష్ గౌడ్, అనుదీప్ రెడ్డి, శ్రీకాంత్, కిషోర్, భాస్కర్ రెడ్డి, మణిదీప్, మనీ, చింటూ, ఎత్తరి గణేష్, గౌతమ్ రెడ్డి, వంశీ, గిరి, శెట్టి రాజు, రాయగంటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి పాలనకు మద్దతు పలకండి

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





**విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి,ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందని, మంచి పరిపాలనకు ప్రజలందరూ మద్దతుగా నిలబడాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం ముదునూరు, ఆకుతీగ పాడు లో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రెవెన్యూ సదస్సులలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి అరాచక పాలన నుంచి సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతులకు పండించిన ధాన్యం ఎక్కడ అమ్మాలో తెలియని పరిస్థితి నుంచి 24 గంటల్లో వారి పంట సొమ్ము వారి ఖాతా లో పడే విధంగా ఏర్పాటు చేశామన్నారు. పట్టాదారు పుస్తకాలపై జగన్ ఫోటో వేసి రైతులను మానసిక క్షోభకు గురి చేశారని విమర్శించారు. అధికారం చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు దిద్దుబాటు చర్యలు చేపట్టారని,రైతులకు ఉపశమనం కలిగించారని చెప్పారు . ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ జగన్ ప్రవర్తన మారలేదన్నారు. దేశమంతా అమరావతిని రాజధానిగా ఆమోదించిందని, జగన్ మాత్రం పిచ్చిపిచ్చి పేర్లు చెబుతూ తన వికృత మనస్తత్వం చాటుకున్నారన్నా రు. ముదునూరు,ఆకు తీగ పాడులలో రోడ్లు,డ్రైనేజీలు పూర్తిస్థాయిలో నిర్మిస్తామని, ఇప్పటికే రోడ్ల నిర్మాణం పూర్తయింది అన్నారు. ఆకు తీగ పాడు లో రోడ్ల నిర్మాణానికి 3.20కోట్లు, డ్రైనేజీలకు 5 లక్షలు జలజీవన్ మిషన్ 93.60 లక్షలు,సీఎంఆర్ఎఫ్ 13 లక్షలు,ఉపాధి హామీ 38 లక్షలు తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. బలుసులమ్మ జాతరకు తన సొంత నిధులు ఐదున్నర లక్షలు, 50 గ్రాముల బంగారం, అన్నదాన కార్యక్రమాలకు 5లక్షలు తదితర కార్యక్రమాల కు సుమారు 20 లక్షలు పైగా విరాళంగా ఇచ్చామన్నారు. ఎమ్మెల్యేగా జాతరకు సహకరించమని ప్రజలను కోరడమే తప్ప, జాతర ఆర్థిక వ్యవహారాలు ఎమ్మెల్యే కి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. జాతర నిర్వాహకు లు ఆ విషయాలు చూసుకుంటారన్నారు. గత వైసిపి హయాంలో ఉద్యోగాలు అమ్ముకుని, ఎవరినీ వదల కుండా సామాన్యులను,సొంత మనుషులదగ్గర కూడా లంచాలు తీసుకొని, అవినీతిలో కూరుకు పోయిన వాళ్ళు నిజాయితీగా పనిచేసే తన గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈతకోట తాతాజీ మాట్లాడు తూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఏడాదిన్నర కాలంలో సుమారు 700 కోట్లరూపాయల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేశారన్నారు. శ్రీ బలుసులమ్మ వారి జాతర విషయంలో వైసీపీ నేతలు తప్పుడు వ్యాఖ్యానాలు చేయడం సరికాదని, సుమారు రూ.2 కోట్లు వ్యయంతో, ప్రజల విరాళాలతో ఎంతో ఘనంగా జాతర నిర్వహించారని చెప్పారు . విరాళాల విషయం లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించారన్నారు. పెంటపాడు మండల ప్రజా పరిషత్తు అధ్యక్షురాలు కట్టు బోయిన వెంకటలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుసమస్యలను పరిష్కరించి ఎంతో మేలు చేసిందన్నారు. బలుసులమ్మ జాతర విషయంలో వైసీపీ నేతల తీరును ఆమె ఖండించారు ముద్దునూరు గ్రామానికి చెందిన సల్ల సత్యనారాయణ ప్రమాద ఘటనలో మరణించారు. వారి కుటుంబానికి ఎనర్జేసీ పథకంలో రెండు లక్షల రూపాయలు వారి సతీమణి చల్ల నాగమణికి ఎమ్మెల్యే అందజేశారు.కార్యక్రమాలలో ఎమ్మార్వో సునీల్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ జీవీకే మల్లికార్జున్, ఎండిఓ ప్రసాద్, డిప్యూటీఎమ్మార్వో సీతారత్నం, మండల సర్వే, పి దీప్తి లాస్య, చాపల రమేష్, బారాడా శ్రీనివాసరావు, కిలపర్తి వెంకట్రా వు, మద్దాల మణికుమార్, దత్తు ప్రసాదు,దాసరి అప్పన్న, బుద్ధన బాబులు, భవన దాని లక్ష్మి, అడ్డగర్ల సూరి, కామిశెట్టి శ్రీనివాస్, బుద్ధన ధనరాజు, ముఖమట్ల సూర్యచంద్రరావు, ఆకుల నాని, పసల కొండ, వల్లూరి గురు రామారావు, పడాల ఉమాశంకర్, బేతినగిరి, గరిగిపాటి శంకర్, పసుమర్తి రామ లక్ష్మణ్, పాటూరి రాంప్రసాద్ చౌదరి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమర్షియల్ అవసరాల కోసం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగించ కూడదు...

హోటల్ రెస్టారెంట్ యజమానులు పి ఎన్ జీ గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోండి...

జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి...



**విజేత,భీమవరం ;** జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ హోటల్ రెస్టారెంట్ యజమానులు కమర్షియల్ అవసరాలు కొరకు గృహ అవసరాలు కొరకు వాడుకునే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ వాడకూడదని హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని హోటల్స్, రెస్టారెంట్ యజమానులు సివిల్ సప్లయ్ పరిశ్రమలు ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ వినియోగంపై పాటించవలసిన నియమాలు ప్రభుత్వ మార్గదర్శకాలను వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కమర్షియల్ అవసరాల కోసం డొమెస్టిక్ సిలిండర్ లను వినియోగించరాదని స్పష్టం మైనా ఆదేశాలు చేశారు. ప్రతి హోటల్ ,రెస్టారెంట్ యజమానులు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు మాత్రమే వినియోగించాలని అన్నారు. గ్యాస్ సిలిండర్ బుకింగ్ కేవలం ఆధరైజెడ్ విధానం ద్వారానే నిర్వహించుకోవాలని సూచించారు. ఈ విధంగా చేయడం వలన వాస్తవ డిమాండ్పై స్పష్టత ఏర్పడుతుందని సరఫరా వ్యవస్థను మెరుగు పరచడం సాధ్యమవుతుందని అన్నారు. గ్యాస్ సిలిండర్ బ్లాక్ మార్కెటును పూర్తిగా అరికట్టాలన్నారు ప్రతి గ్యాస్ కనెక్షన్ అధికారికంగా నమోదు చేయబడినది ఉండాలని, అనధికారికంగా కనెక్షన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని అన్నారు ప్రస్తుతం ప్రభుత్వం గ్యాస్ సరఫరా ఇబ్బంది ఉండటం వలన .పైప్ లైన్ గ్యాస్ సరఫరా వినియోగంపై మొగ్గు చూపాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పి ఎన్ జీ గ్యాస్ కనెక్షన్ పొందడానికి గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.జిల్లా అంతా పి ఎన్ జీ గ్యాస్ కనెక్షన్ విస్తారణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం ప్రాంతంలో గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందిస్తున్న పి ఎన్ జీ సేవలను వినియోగించుకోవాలని హోటల్ ,రెస్టారెంట్ యజమానులకు సూచించారు. భవిష్యత్తులో గ్యాస్ సరఫరా వ్యవస్థను పూర్తిగా పి ఎన్ జీ ఆధారంగా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ ఎన్ సరోజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతిరావు, ఫుడ్ సేఫ్టీ అధికారి ఏ సుందర్ రెడ్డి, హోటల్స్ రెస్టారెంట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ అవసరాల కోసం డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగించ కూడదు...

హోటల్ రెస్టారెంట్ యజమానులు పి ఎన్ జీ గ్యాస్ కనెక్షన్లకు దరఖాస్తు చేసుకోండి...

జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి...



**విజేత,భీమవరం;** జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ హోటల్ రెస్టారెంట్ యజమానులు కమర్షియల్ అవసరాలు కొరకు గృహ అవసరాలు కొరకు వాడుకునే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ వాడకూడదని హెచ్చరించారు.గురువారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని హోటల్స్, రెస్టారెంట్ యజ మానులు సివిల్ సప్లయ్ పరిశ్రమలు ఫుడ్ సేఫ్టీ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్యాస్ వినియోగంపై పాటించవలసిన నియమాలు ప్రభుత్వ మార్గదర్శకాలను వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కమర్షియల్ అవసరాల కోసం డొమెస్టిక్ సిలిండర్ లను వినియోగించరాదని స్పష్టం మైనా ఆదేశాలు చేశారు.ప్రతి హోటల్ ,రెస్టారెంట్ యజమానులు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు మాత్రమే వినియోగించాలని అన్నారు. గ్యాస్ సిలిండర్ బుకింగ్ కేవలం ఆధరైజెడ్ విధానం ద్వారానే నిర్వహించుకోవాలని సూచించారు.ఈ విధంగా చేయడం వలన వాస్తవ డిమాండ్పై స్పష్టత ఏర్పడుతుందని సరఫరా వ్యవస్థను మెరుగు పరచడం సాధ్యమవుతుందని అన్నారు. గ్యాస్ సిలిండర్ బ్లాక్ మార్కెటును పూర్తిగా అరికట్టాలన్నారు ప్రతి గ్యాస్ కనెక్షన్ అధికారికంగా నమోదు చేయబడినది ఉండాలని, అనధికారికంగా కనెక్షన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని అన్నారు ప్రస్తుతం ప్రభుత్వం గ్యాస్ సరఫరా ఇబ్బంది ఉండటం వలన .పైప్ లైన్ గ్యాస్ సరఫరా వినియోగంపై మొగ్గు చూపాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో పి ఎన్ జీ గ్యాస్ కనెక్షన్ పొందడానికి గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.జిల్లా అంతా పి ఎన్ జీ గ్యాస్ కనెక్షన్ విస్తారణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం ప్రాంతంలో గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అందిస్తున్న పి ఎన్ జీ సేవలను వినియోగించుకోవాలని హోటల్ ,రెస్టారెంట్ యజమానులకు సూచించారు. భవిష్యత్తులో గ్యాస్ సరఫరా వ్యవస్థను పూర్తిగా పి ఎన్ జీ ఆధారంగా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జాయింట్ కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ ఎన్ సరోజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు మంగపతిరావు, ఫుడ్ సేఫ్టీ అధికారి ఏ సుందర్ రెడ్డి, హోటల్స్ రెస్టారెంట్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని బలిజ వీధిలో కొలువైన శ్రీ కోదండరాముల వారి కళ్యాణోత్సవం,పుష్ప పల్లకి పై పురవీధుల్లో ఊరేగిన స్వామివారు



**విజేత రామసముద్రం :** రామసముద్రం మండల కేంద్రంలోని బలిజ వీధిలో ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శ్రీసీతా రామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్ల విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రతి సంవత్సరం కళ్యాణో త్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీ, శనివారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, కైంకర్యాలు బందిలి శివ కుటుంబసభ్యులు, బందేలఆదేమ్మ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. బలిజ వీధిలో కొలువైన శ్రీ కోదండరామ స్వాములవారి ఆలయంలో 9రోజులు పాటు ఉత్సవాలు బలిజ వీధి పెద్దలు,వీధిప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని పాలాబత్తుని సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులచే కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా శ్రీ కోదండ రామ స్వామివారికి ఆగమికులు పార్థసారధి బటర్, కులశేఖర్ బటర్,అర్చకులు సత్యనారాయణస్వామి, అనిల్ స్వామి అర్చకుల బృందంచే వేద మంత్రాలతో,అశేష జనసమూహం మధ్య స్వామివారి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు .రాత్రి పలు రకాల పుష్పాలతో అలంకరించి స్వామివారి ఉత్సవ విగ్రహాలను పుష్ప పల్లకి పై ఆశీణులు చేసి బానాసంచాలు, మేళతాళాలు, పిల్లనగ్రోవి, చెక్కభజనలు, మంగళ వాయిద్యాల మధ్య గ్రామోత్సవాన్ని కనువిందుగా నిర్వహించారు. స్వామివారికి మంగళహారతులు పట్టి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని తిలకించి పునీతులయ్యారు.బంధువులు, స్నేహితులు రాకతో బలిజ వీధి కళకలలాడింది . ఈ శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా ఆ ఆలయం వద్ద హోటల్ విజయ్ స్వామి, నారాయణ స్వామి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రాత్రి సాంస్కృతిక కార్యక్రమంలో నయ్యండి డ్యాన్స్ లు, పిల్లనగ్రోవి, గెరిగే డ్యాన్స్ లు కోలాటాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు.ఈశ్రీరాములవారి ఉత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందో బస్త నిర్వహించారు.

# రాష్ట్రాల మధ్య ఐక్యత పెరిగినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది

**ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో ఘనంగా 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' నిర్వహణ**



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో శనివారం 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మధ్య జాతీయ సమైక్యతను,రాష్ట్రాల మధ్య సాంస్కృతిక అవగాహనను పెంపొందించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**తెలంగాణ,హర్యానా సంస్కృతుల కలయిక**

ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ, హర్యానా రాష్ట్రాల మధ్య గల సాంస్కృతిక సారూప్యతలను, వైవిధ్యాన్ని చాటిచెప్పారు. ఇరు రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలు భాష, మాండలికాలు కళలు, జానపద నృత్యాలు పండుగలు, ఆహారపు అలవాట్లు సంగీతం మొదలైన అంశాలపై విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. ముఖ్యంగా హర్యానా జానపద నృత్యాలు, తెలంగాణ బతుకమ్మ, బోనాల సంస్కృతిని ప్రతిబింబించే ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దేశభక్తితో పాటు ఇతర రాష్ట్రాల జీవనశైలి పట్ల గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు.భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని రాష్ట్రాల మధ్య ఐక్యత పెరిగినప్పుడే దేశం మరింత బలోపేతం అవుతుందని విద్యార్థులు జాతీయ సమైక్యత స్ఫూర్తిని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కోసం ఉత్తరకంచిలో ప్రత్యేక పూజలు: ప్రత్తిపాడు వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :**తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రతను దెబ్బతీస్తున్న చంద్రబాబుకు కలియుగదైవమైన వెంకటేశ్వరస్వామి మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు మీడియాతో అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు ముద్రగడ గిరిబాబు నియోజకవర్గ వైసీపీ శ్రేణులతో కలిసి చంద్రబాబుకు మంచి బుద్ధిని ప్రదర్శించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా గిరిబాబుకి స్థానిక వైసీపీ నాయకుడు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రామిశెట్టి దొరబాబు ఘన స్వాగతం పలికారు.ఆలయం బయట ప్లకార్డు ప్రదర్శించి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రతను కాపాడుకోవడమే లక్ష్యంగా వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.బి ఆర్ నాయుడు రాసలీలలు,అనైతిక కార్యక్రమాలు,ప్రవర్తన,వాడుతున్న భాష కారణంగా టీటీడీ అప్రతిష్టపాలవుతుందన్నారు.ఫలితంగా కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కూటమి పాలనలో చంద్రబాబు తన రాజకీయం లబ్ధికోసం హిందువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి టీటీడీ పవిత్రతను దిగజార్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రబాబుకు తన రాజకీయం కన్నా దేవుడేమి ముఖ్యం కాదన్నారు.చంద్రబాబు తక్షణం చిత్తశుద్ధితో బీఆర్ నాయుడుని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యూత్ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,మండల పార్టీ అధ్యక్షులు రామిశెట్టి నాని,జడ్పీటీసీలు బెహరా రాజ రాజేశ్వరి, గొల్లు చిన దివాణం,గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,గొల్లపల్లి సురేష్,అడపా సోమేశ్,బీశెట్టి అప్పలరాజు,పార్టీ నాయకులు వాసిరెడ్డి జమీలు,శెట్టిబత్తుల కుమార్‌రాజా,గౌతు స్వామి,దళే చిట్టిబాబు,గుడాల వెంకటరత్నం,గొంతిరెడ్డి సతీష్,సకురు గుర్రాజు,నేదుళ్ల శ్రీను, గౌతు గంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## రేలకుంటలో బతుకమ్మ విగ్రహాల దొంగతనం సంస్కృతిపై దాడి అంటూ గ్రామస్తుల ఆగ్రహం





**విజేత నల్లబెల్లి :** మండలంలోని రేలకుంట గ్రామంలో బతుకమ్మ విగ్రహాల చోరీ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హనుమాన్ దేవాలయంలో భద్రపరిచిన రెండు బతుకమ్మ విగ్రహాలను ఎత్తుకెళ్లడం గ్రామ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.గ్రామస్తుల వివరాల ప్రకారం, 2025లో జరిగిన బతుకమ్మ సంబరాల సందర్భంగా ఈ విగ్రహాలను ఊరి చివర హనుమాన్ గుడి పక్కన ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. అనంతరం కొన్ని స్థానిక సమస్యల నేపథ్యంలో వాటిని తీసుకువచ్చి హనుమాన్ దేవస్థానంలో ఉంచారు.అయితే శుక్రవారం రాత్రి ఆలయంలో ఉంచిన ఆ విగ్రహాలు అకస్మాత్తుగా కనిపించకపోవడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామస్తులు గుంపులుగా ఏర్పడి చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా గాలించినా విగ్రహాల జాడ దొరకలేదు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు చెందిన విగ్రహాలు చోరీ కావడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడిపాడి పూజించిన విగ్రహాలు కనిపించకపోవడం తమ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని వారు చెబుతున్నారు.ఈ ఘటనపై గ్రామస్తులు నల్లబెల్లి ఎస్ఐ గోవర్ధన్‌కు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. విగ్రహాలు గ్రహాలను చోరీ చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, విగ్రహాలను సురక్షితంగా తిరిగి తీసుకురావాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆలయాల వద్ద భద్రతను పెంచాలని కూడా కోరుతున్నారు.

## భోస్రలో శివ నామ సప్తాహ సందర్శించిన కలెక్టర్ రాజర్షి షా గ్రామ సమస్యలపై కఠిన ఆదేశాలు





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని భోస్ర గ్రామంలో జరుగుతున్న అఖండ శివ నామ సప్తాహాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐఏఎస్ ఆకస్మికంగా సందర్శించారు. అధికారులతో కలిసి వచ్చిన కలెక్టర్, భక్తులతో కలిసి శివ నామ పారాయణంలో పాల్గొని కార్యక్రమ నిర్వహణపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుభాష్, మాజీ ఎంపీటీసీ గజానంద్, మాజీ సర్పంచ్ నందేశ్వర్ కలెక్టర్‌ను ఆహ్వానించి అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజా సమస్యలపై కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించారు. గ్రామంలో తీవ్రమైన తాగునీటి సమస్య ఉందని, ఓపెన్ వెల్ మరమ్మతుల్లో ఉందని గజానంద్ వివరించారు. అలాగే శ్మశాన వాటికకు సరైన రహదారి లేకపోవడం, ట్యాంక్ నుంచి వచ్చే వాటర్ పైప్‌లైన్‌కు అనుమతి లేకుండా కొందరు రంధ్రాలు చేసి నీటి సరఫరాను అంతరాయం కలిగిస్తున్నారని సర్పంచ్ సుభాష్ తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రభుత్వ పైప్‌లైన్‌ను దెబ్బతీసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే గ్రామంలోని తాగునీటి సమస్య, శ్మశాన వాటిక రహదారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఆర్ఐ నూర్సింగ్, పంచాయతీ సెక్రటరీ శంకర్, అంగన్వాడీ టీచర్ రాణి, ఆశా వర్కర్ జ్యోతి తదితరులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులే లక్ష్యంగా అధిక ధరలతో ఇసుక దందా..!

**సిండికేట్‌గా పనిచేస్తున్న ఇసుక మాఫియా**

**ట్రాక్టర్ ఇసుక ధర రూ.6,500--7,500**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై తీవ్ర ప్రభావం**

**పెరిగిన నిర్మాణ ఖర్చులతో ఇబ్బందులు**

**అప్పులపాలవుతున్న పేద కుటుంబాలు**

**రాత్రివేళల్లో అక్రమ రవాణా**

**అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆరోపణలు**

**విజిలెన్స్ దాడులకు ప్రజల మద్దతు**

**నిరంతర చర్యల కోసం డిమాండ్**

**సీఎం దృష్టి సారించాలంటూ సత్తుపల్లి ప్రజల విజ్ఞప్తి.**



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణం మరియు పరిసర గ్రామాల్లో అక్రమ ఇసుక యార్డులు వేగంగా విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. స్థానికంగా పలువురు ప్రభావశీలులు సిండికేట్‌గా ఏర్పడి ఇసుక దందాను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాక్టర్ ట్రక్కు ఇసుకను రూ.6,500 నుంచి రూ.7,500 వరకు విక్రయిస్తూ భారీగా అక్రమ లాభాలు ఆర్జిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులనే లక్ష్యంగా చేసుకుని ఈ అక్రమ కార్యకలాపాలు సాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదలకు సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో అందిస్తున్న ఆర్థిక సహాయం, పెరిగిన నిర్మాణ ఖర్చుల కారణంగా సరిపోవడం లేదని వారు చెబుతున్నారు. ఇసుక ధరలు అమాంతం పెరగడంతో పలువురు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇకపోతే, ఇసుక మాఫియాపై నియంత్రణలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాత్రివేళల్లో అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతున్నప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల విజిలెన్స్ అధికారులు చేపట్టిన దాడులను ప్రజలు స్వాగతిస్తున్నప్పటికీ, ఇలాంటి చర్యలు నిరంతరంగా కొనసాగాలని కోరుతున్నారు. అక్రమ ఇసుక దందాను పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పేదలకు ఇసుకను సరసమైన ధరలకు అందుబాటులోకి తేవాలని సత్తుపల్లి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమ తవ్వకాలు, రవాణాపై కట్టడి విధించినప్పుడే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

## అంకమ్మ తల్లి తిరునాళ్లలో కబడ్డీ పోటీలు విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం గ్రామంలో జరుగుతున్న అంకమ్మ తల్లి తిరునాళ్ల వేడుకలలో భాగంగా తుంబురు కృష్ణారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో ప్రాంతంలోని అనేక జట్లు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాయి. ఫలితంగా కల్లూరు సీనియర్స్ జట్టు మొదటి స్థానం సాధించగా, తుంబురు జట్టు రెండో స్థానం, కల్లూరు జూనియర్స్ జట్టు మూడో స్థానం, సదాశివునిపాలెం జట్టు నాలుగో స్థానంలో నిలిచాయి. పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని, యువత క్రీడల ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తుంబురు కిషోర్ రెడ్డి, తుంబురు సతీష్ రెడ్డి, సర్పంచ్ దుర్గ, ఉప సర్పంచ్ మందపాటి వెంకటేశ్వరరెడ్డి, మందపాటి ప్రసాద్ రెడ్డి, వినుకొండ కృష్ణ, బండీ గణేష్ రెడ్డి, చల్లగుళ్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారు

**రంగాపురం గ్రామ సర్పంచ్ రేసు మమత**



**విజేత: మొగుళ్లపల్లి:** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారని రంగాపురం గ్రామ సర్పంచ్ రేసు మమత అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రంగాపురం గ్రామంలో గల అంగన్వాడీ 2వ సెంటర్ లో అంగన్వాడీ టీచర్ శ్రీవాణి నేతృత్వంలో శ్రీమంతాలు మరియు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సర్పంచ్ రేసు మమత మాట్లాడారు. అర్హులైనటువంటి ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన వారి ఆరోగ్యం బాగుంటుందని, చక్కని ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం అంటే అమ్మ ఒడి లాంటిదన్నారు. పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమన్నారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రసాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుజన సాహితి అకాడమీ అవార్డు గ్రహీత శనిగరపు సునీత



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా బోధిస్తున్న శనిగరపు సునీత మేడంకు బహుజన సాహితి అకాడమీ అవార్డు కు ఎన్నికైనందున అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది . అవార్డును ఈ నెల 19 హైదరాబాద్ బిగ్ లింగంపల్లి లో అందుకోవడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో అప్పయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఎలుక పెల్లిరమేష్ ,అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు వార్డ్ మెంబర్ తిక్క సంపత్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ లావణ్య ,జాతీయ మైనార్టీ సెల్ నాయకులు ఎండి సైదుల్ , మండల నాయకులు తిక్క రాధాకృష్ణ, చిలువేరు ఓదయాకర్, మూల రఘు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి త్రివేణి స్వరూప శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటికి కల నెరవేర్చిందకే ఇంద్రమ్మ ఇల్లు మంజూరు

**మెదక్ జిల్లాలో ఎమ్మెల్యే పర్యటన**

**ఇళ్ల పట్టాలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీతో లబ్ధిదారుల్లో ఆనందం**





**విజేత. రామయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట , చిన్న శంకరంపేట మండలాల్లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్న శంకరంపేట మండలంలో 88 మంది, రామాయంపేట మండలంలో 84 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను స్వయంగా అందజేశారు. ఇళ్ల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసిన కుటుంబాలకు ఈ పట్టాల పంపిణీ పండుగ వాతావరణాన్ని సృష్టించింది.అలాగే నార్సింగి మండలం కు చెందిన 50 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేసి ఆర్థిక భరోసా కల్పించారు. వైద్య చికిత్సలు మరియు అత్యవసర అవసరాల కోసం ఈ చెక్కులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని, ఆ డబ్బుతో సొంత విమానాలు, వందల ఎకరాల భూములు కొనుగోలు చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. నిరుపేదలకు కనీసం ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా అందించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మాత్రం సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా తీసుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. గత పాలనలో రాష్ట్ర ప్రజలపై ఒక్కొక్కరిపై సుమారు రెండున్నర లక్షల అప్పు మోపారని, ప్రజలపై భారం పెంచారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, పేదల సంక్షేమం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాజిలొద్దీన్,7 వ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ లు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలు, చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పర్యటనతో మండలాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపబడగా, లబ్ధిదారుల్లో విశ్వాసం పెరిగింది.

## జిల్లా సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ ప్రాజెక్టులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే సమగ్రంగా ప్రస్తావించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించిన ఆయన, ముఖ్యంగా రహదారులు, తాగునీరు, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీ నామ



**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :** గజ్వేల్‌లో ప్రధాన ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధుల కార్యాలయాలపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చగా నిలుస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విభేదాలు హింసకు దారి తీయకూడదని, ఇలాంటి ఘటనలు జరగడం సరైంది కాదని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే, ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధుల కార్యాలయాల భద్రత బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తాయని, భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## దంతేపల్లికి అదనపు నిధులు మంజూరు చేయాలి'

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుకు వినతి పత్రం అందజేత



**విజేత.రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతేపల్లికి 30 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని శనివారం సర్పంచ్ బాలరాజు, ఉప సర్పంచ్ శ్యామ్ రాజ్ ఎమ్మెల్యే రోహిత్ రావుకు వినతి పత్రం సమర్పించారు. తమ గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, మారుమూల గ్రామం కావడంతో సీసీ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు కోరారు.

## పిప్రి హెలిప్యాడ్ వద్ద మంత్రులకు ఘన స్వాగతం సభ ఏర్పాట్ల పరిశీలన



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలోని పిప్రి గ్రామ శివారంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రులకు ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు విచ్చేసిన మంత్రులు జూపల్లి, వివేక్‌తో పాటు రాష్ట్ర సలహాదారు సుదర్శన్ రెడ్డిని మండల కన్వీనర్ జల్కే పాండురంగ్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాలువాలతో సన్మానించి సంప్రదాయబద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సభ ఏర్పాట్లపై మంత్రులు, అధికారులు కలిసి సమీక్ష నిర్వహించి, అవసరమైన ఏర్పాట్లు సమర్థంగా పూర్తి చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి అమ్మాయి క్యాన్సర్ వ్యాక్సిన్ తీసుకోవాలి

అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతి అమ్మాయి క్యాన్సర్ వ్యాక్సిన్ కచ్చితంగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార గోడ ప్రతులను శనివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఆధ్వర్యంలో 14 ఏళ్ల అమ్మాయిలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ అందజేస్తుందన్నారు. దీనికి ప్రముఖ హీరో అల్లు అర్జున్ మద్దతుగా నిలవడం ఎంతో అభినందనీయమన్నారు. భవిష్యత్తులో అమ్మాయిలు క్యాన్సర్ బారిన పడకుండా ఈ వ్యాక్సిన్ ఎంతో తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ చొరవ తీసుకొని అవగాహన కల్పించడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు న్యాలం రాజు, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల సురేష్, జిల్లా అధ్యక్షుడు నరేందర్, దీపక్, మహేష్, కృష్ణ, కార్తీక్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ జల్ జమీన్ పథకం ప్రతి పల్లెలో తీరిన దాహం..

గ్రామాల్లో ఇంటింటికి చేరిన 'భగీరథ' జలాలు.




**విజేత, ములకలపల్లి :** ములకలపల్లి మండలం నందు హర్ ఘర్ జల్ జమీన్ పథకం కింద ముత్యాలంపాడు గ్రామ పంచాయతీనీ గుర్తించి నందున మిషన్ భగీరథ శాఖ వారు ముత్యాలంపాడు నందు ఇంటింటికి తిరిగి ఇంటి ఇంటికి నల్ల ఏర్పాటు చేయుట భగీరథ నీటి వినియోగం, ప్రయోజనముల గురించి గ్రామం లో ర్యాలీ ద్వారా సభ ద్వారా తెలియచేసారు. ఈ కార్యక్రమం లో మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్ డి. సలీం , ఏఈ వరప్రసాద్ , ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరి కిషోర్ , ఉప సర్పంచ్ ఈ సంస్థ శ్రీలత వార్డ్ నెంబర్స్ , కారం బాలరాజు ,మడకం రవి పంచాయతీ కార్యదర్శి బి.నాగమణి, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, పంప్ మెకానిక్ కే. వెంకటేశ్వర్లు, నీటి నాణ్యత నుండి డి బాబురావు,కల్లూరి పద్మ అంగన్వాడి ,లక్ష్మి ఆశ వర్కర్ కుంజా రాజేశ్వరి పంచాయితీ గుమస్తా కనితి చిట్టిబాబు పంచాయతీ సిబ్బంది వగ్గెల ఏసుబాబు గ్రామస్తులు , తాటి నాగేష్ , మడకం నగేష్, తాటి సూరప్ప ,కుంజా రాజమ్మ డ్వాక్రా గ్రూప్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం చేయించిన మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్




**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ రడగంబాల బస్తిలో 25 వ వార్డు నందు శనివారం నాడు అంగన్వాడి పాఠశాలలో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించి అన్న ప్రాసన చేయించారు మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ దానిలో భాగంగా చిన్నపిల్లలకు బట్టలు పంపిణీ చేసారు. వారు మాట్లాడుతూ పిల్లల జీవితాల్లో మొదటి అడుగు అంగన్వాడి కేంద్రం అని ఉన్నతమైన విద్యను అందిస్తూ చక్కటి క్రమశిక్షణను నేర్పాలని పోషకాలను పెంచే ఆహారాన్ని వాళ్లకు అందించాలని. అందుబాటులో ఉండి వారి సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు తదనంతరం చైర్మన్ దావా స్వాతి రమేష్, వార్డ్ కౌన్సిలర్ ప్రణీత శ్రీనివాస్ కు శాలువాల తో ఘనంగా సత్కరించారు అంగన్వాడి టీచర్, ఆయా. ఈ కార్యక్రమంలో 25వ వార్డ్ కౌన్సిలర్ ప్రణిత శ్రీనివాస్ , జాన్ సుందర్,మాజీ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ , అంగన్వాడి టీచర్ ఆయా అంగన్వాడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, తొగరి వెంకటి, గౌస్ బాబా, పోచంపల్లి హరీష్ దొబ్బల భీమయ్య, అన్వర్, చిలుముల మహేష్, తదితరులు పాల్గొన్నారు,

## పేకాట స్థావరంపై 3వ టౌన్ పోలీసుల దాడి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని 3వ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో గల పోలీస్ కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో శనివారం పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడి లో పేకాట ఆడుతున్న ఏడుగురుని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.6200 నగదు, 6 సెల్ ఫోన్లను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**విజేత,.దేవరకొండ :** వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్. గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో మేఘ చలివేంద్రం ఆర్టీసీ డిపో మేనేజర్ విజయ కుమారి మాజీ మున్సిపల్ చైర్మన్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ ప్రారంభించారు గత 20 సంవత్సరాల నుండి వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మేఘ చలివేంద్రాన్ని బస్టాండ్ లో బాటసారులకు దప్పికన్ను తీర్చే కార్యక్రమాన్ని తీసుకొని ప్రతిరోజు 50 నుంచి 60 మినరల్ క్యాన్సు వాటర్ తెప్పించి బస్టాండ్ లో బస్సు ఎక్కే వాళ్లకు బాటసారిలకు దప్పిక తీర్చడం వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులకె సాధ్యం అని అభినందించారు అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా మేఘ చలివేంద్రాన్ని నడిపియాలని వారు కొనియాడారు కుంచకూరి అశోక్ జన్మదిన సందర్భంగా మేఘ చలివేంద్రం వద్ద బట్టర్ మిల్క్ పులిహోర పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పానుగంటి మల్లయ్య వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు నీలా బుచ్చయ్య , ఐపిసి లు బెలిజ మాధవి గోవిందు కొండయ్య వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఉపకోశాధికారులు ఆలంపల్లి పద్మ నీల సంజీవ్ కుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు అతుకూరి అంజనేయులు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి కార్యదర్శి బెల్లిదే రవీందర్ కోశాధికారులు ఆలంపల్లి శిరీష పందిరి వెంకన్న ఉప్పల శ్రీనివాసులు కుంచకురి అశోక్ సంధ్యారాణి ఇడుకుల పుల్లయ్య ఆర్యవైశ్య సంఘం సభ్యులు వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ సభ్యులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నారాయణ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలు

అకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ స్కూల్ ఈ ఛాంప్స్, ఈ కిడ్స్ సెగ్మెంట్ విద్యార్థుల కోసం గ్రాడ్యుయేషన్ వేడుకలు అద్భుతంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఖలీల్ వాడిలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో వేడుకలు శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సందడి మధ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం ప్రారంభం నుంచే చిన్నారుల చిరునవ్వులు, వారి ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, చిన్న చిన్న ప్రసంగాలు ప్రేక్షకులను అలరించాయి. ప్రతి విద్యార్థి తమ ప్రతిభను చూపిస్తూ వేదికపై మెరిసి, తల్లిదండ్రుల హర్షధ్వానాలు అందుకున్నారు. నారాయణ గ్రూప్‌కు చెందిన పి. రామా దేవి, జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి విద్యార్థులకు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా ఏజీఎం సూర్యవంశి శివాజీ పటేల్ తన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల అభివృద్ధిలో పునాది విద్య ఎంతో కీలకమని, ఈ దశలో పొందిన విలువలు వారి భవిష్యత్తును నిర్మిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కలలు కనడమే కాకుండా వాటిని సాధించడానికి కృషి చేయాలని ప్రోత్సహిస్తూ, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆయన ప్రసంగం సభలో ఉన్న వారందరికీ ప్రేరణనిచ్చింది.గౌరవ అతిథులుగా డిజిఎం డి.వి. రమణా రెడ్డి, హై స్కూల్ ఆర్ డి అశోక్, ఈ ఛాంప్స్ స్వాతి లక్ష్మి, ఈ కిడ్స్ ఆర్ డి హెడ్ సంగీత పాల్గొని విద్యార్థులను అభినందించారు.జెడ్ సీఓలుగా రాకేష్, హై స్కూల్ జెడ్ సీ ఓ అజీమా, ఈ కిడ్స్ జెడ్ సీ ఓ కల్పన కార్యక్రమంలో భాగస్వామ్యమై పిల్లలకు మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి, వారి సాధనలను ఘనంగా సత్కరించారు. "చిన్న అడుగులు పెద్ద కలలకు దారి తీస్తాయి" అనే భావనను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ప్రేరణనిచ్చింది. ఈ వేడుకలను ప్రిన్సిపాల్ జి. చందనా, సిబ్బంది సమన్వయంతో అత్యంత విజయవంతంగా నిర్వహించారు.

## నేడు ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టి కుమారుడి వివాహ రిసెప్షన్



వేడుకకు ముస్తాబైన ఖమ్మం

వైయస్సార్ కాలనీ రోడ్, గ్రీన్ హిల్స్.




**విజేత ఖమ్మం జిల్లా ప్రతినిధి :-** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క – నందిని దంపతుల ప్రథమ కుమారుడు చి. సూర్య విక్రమాదిత్య, చి.ల.సౌ. సాక్షి ల వివాహ రిసెప్షన్ వేడుకకు ఖమ్మం నగరం ముస్తాబైంది. ఆదివారం (ఏప్రిల్ 5న) ఖమ్మంలోని గ్రీన్ హిల్స్, వైస్సార్ కాలనీ రోడ్ నందు ఉదయం 10 గంటల నుండి ఈ వేడుక అత్యంత వైభవంగా జరగనుంది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు మరియు మధిర నియోజకవర్గ ఓటర్ల కోసం డిప్యూటీ సీఎం ఈ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. తమ అభిమాన నాయకుడి కుటుంబ వేడుకను పండుగలా నిర్వహించేందుకు పార్టీ కార్యకర్తలు ఇప్పటికే భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది.

**రిసెప్షన్ వేడుకకు భారీ ఏర్పాట్లు:**

ఈ రిసెప్షన్ వేడుకకు సుమారు లక్ష మందికి పైగా హాజరవుతారని అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగానే భోజన వసతులు, పార్కింగ్ మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. వచ్చే అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదిక వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు.

**వధూవరులను ఆశీర్వదించాలని విన్నపం:**

గత నెల మార్చి 5న హైదరాబాద్‌లో వివాహం జరిగిన నేపథ్యంలో, స్థానిక ప్రజల ఆశీస్సుల కోసం ఈ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నారు. "మా కుటుంబ వేడుకకు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు మరియు నియోజకవర్గ ప్రజలందరూ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి, విందును స్వీకరించి మా ఆనందాన్ని పంచుకోవాలి" అని భట్టి విక్రమార్క – నందిని దంపతులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని కొత్తపల్లి మార్కెట్ యార్డులో గ్రామంలో మార్క్ఫెడ్ సౌజన్యంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని పంటను విక్రయించాలని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.మొక్కజొన్నకు క్వింటాలుకు కనీస మద్దతు ధరగా రూపాయలు 2400 చెల్లిస్తూ రైతులకు చెల్లింపులు తక్షణమే జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు నిరంతరం కొనసాగించాలని మార్కెట్ యార్డులో తార్పాలింగ్ కవర్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, గణపురం గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్, మాజీ పి ఎస్ ఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, ఆయా మండలాల సంబంధిత అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పోక్సో చట్టం బాలికల పాలిట వరం




**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి:** దేశంలో ఫోక్సో చట్టం బాలికల పాలిట వరమని ప్రత్తిపాడు కోర్ట్ న్యాయమూర్తి లంక గోపీనాథ్ అన్నారు. స్థానిక అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ శారద అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా బాలికలు పోక్సో, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు పై అవగాహన కలిగి ఉండాలన్నారు. తల్లిదండ్రులకు పిల్లలకు బాల్య వివాహాలు వలన జరిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలు గురించి వివరించారు. విద్యార్థులను సాంకేతికతను భద్రతా విషయాలపై వినియోగించుకోవాలి అని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థినికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గూర్చి అవగాహన కల్పించవలసిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజాల చిట్టిబాబు, పూర్వపు అధ్యక్షులు చిట్టం చెట్టి పుల్లయ్య, బుగతా శివన్నారాయణ, అధ్యాపకులు, విద్యార్థినిలు, సిబ్బంది ఉన్నారు.

## కేసీఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య..

ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే...

దాడికి ప్రతిచర్య తప్పదని హెచ్చరిక..

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మార్కుక్ కరుణాకర్ రెడ్డి



**విజేత గజ్వేల్ :** గజ్వేల్‌లోని మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడిని మార్కుక్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.శనివారం మార్కుక్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు శనివారం ఉదయం ర్యాలీగా క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఫర్నిచర్ ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజమని, అయితే హింసాత్మక దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేసినట్లేనని పేర్కొన్నారు.కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కార్యాలయాలపై దాడులు చేస్తున్నారు. ఇది కార్యాలయంపై దాడి కాదు ప్రజాస్వామ్యంపై దాడి. ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు అని విమర్శించారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడరు దాడులకు దాడులతోనే సమాధానం ఇస్తాం అని హెచ్చరించారు.దాడికి బాధ్యులైన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని పోలీస్ శాఖను డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా క్యాంప్ కార్యాలయాల వద్ద భద్రతను మరింత బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య బి ఆర్ ఎస్ పార్టీ మండల బి సి సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, మర్కూక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేశం, ఉపసర్పంచ్ మహేష్,మాజీ సర్పంచ్ అచ్చం గారి భాస్కర్,మల్లేశం,శ్రీనివాస్ గౌడ్, రవి బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ



**విజేత వెంకటాపురం. నూగురు / :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే ,ఈస్టర్ పురస్కరించుకొని శనివారం జీసస్ సర్వెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీని వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ గ్రోమోర్ కంపెనీ నుండి ప్రధాన రహదారిపై మార్కెట్ యార్డ్ వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ముర్రశీ దేవిడ్ మాట్లాడుతూ మానవాళి రక్షణ కోసం ఈ లోకంలో ఏసుక్రీస్తు జన్మించారని అందర్నీ సమానంగా చూడాలని ప్రేమ కరుణ భావాలతో మెలగాలని సూచించారు .ర్యాలీలో ఏసుప్రభు మానవాళికై ఆయన చేసిన త్యాగంను కొనియాడారు .ఆయన జీవితం మానవాళికి ఆదర్శమని తెలియజేశారు ర్యాలీలో మండల కేంద్రంలోని సహోదరి సహోదరులు క్రైస్తవ అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఫెలోషిప్ అధ్యక్షులు ముర్రశీ దేవిడ్, కార్యదర్శి కే డానియల్, కోశాధికారి సిహెచ్ కొర్నీల్ మండల ఫెలోషిప్ సేవకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం ఆర్టిఐ 2005ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు రికార్డ్ వివరాలు తెలుసుకోవచ్చు

ఆర్టిఐ ఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొర్ర, కిషన్ నాయక్

**విజేత, దేవరకొండ :** సమాచార హక్కు చట్టం ఆర్టిఐ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు పుస్తకం సర్వీస్ బుక్ వివరాలను పొందవచ్చుని, అది రహస్యమైన పత్రం కాదని స్పష్టం చేస్తోంది. 2013లో కేంద్ర సమాచార కమిషన్ సిఐసి ఇచ్చిన ఒక కీలక తీర్పు ఆధారంగా ఈ కథనం రూపొందించబడింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి: 1. ప్రధానాంశం: సర్వీసు పుస్తకం రహస్యం కాదు చాలా సందర్భాల్లో పౌర సమాచార అధికారులు పి ఐ ఓ ఎస్ , ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకం అనేది వారి వ్యక్తిగత సమాచారమని సెక్షన్ 8(1) ఐ కింద) చెప్పి ఇవ్వడానికి నిరాకరిస్తుంటారు. కానీ ఈ కథనం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించిన విద్యార్హతలు, నియామక వివరాలు, పదోన్నతులు ప్రమోషన్, బదిలీలు క్రమశిక్షణ చర్యల వంటి వివరాలు పబ్లిక్ డొమైన్ లో ఉండాలి. సెక్షన్ 10 సర్వేబిలిటీ క్లాసిగ్ ప్రకారం, ఒకవేళ సర్వీసు పుస్తకంలో ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వంటి వ్యక్తిగత వివరాలు ఉంటే, వాటిని మాత్రమే మరుగుపరిచి మాస్కింగ్ , మిగిలిన సమాచారాన్ని దరఖాస్తుదారునికి అందించవచ్చు. 2. కథనంలో పేర్కొన్న కీలక తీర్పు కేసు వివరాలు: చేతన్ కొఠారి వర్సెస్ వెస్టర్న్ రైల్వే (కేసు నెం: CIC/AD/A/2012/002874, తేదీ: 13.05.2013). ఈ కేసులో దరఖాస్తుదారు ఒక ఉద్యోగి సర్వీసు పుస్తకాన్ని కోరగా, అధికారులు నిరాకరించారు. కేంద్ర సమాచార కమిషన్ ఈ వాదనను తోసిపుచ్చుతూ, సర్వీసు పుస్తకంలోని వివరాలను బహిర్గతం చేయడం వల్ల సదరు ఉద్యోగికి ఎలాంటి నష్టం వాటిల్లదని, ఇది పారదర్శకతలో భాగమని తీర్పునిచ్చింది 3. సర్వీసు పుస్తకం ద్వారా ఏమి తెలుసుకోవచ్చు? ఒక ఉద్యోగిపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు లేదా అక్రమ నియామకాలు జరిగ



డా.,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

# సామాజిక న్యాయవేదిక ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు ఘన సన్మానం



సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు యోషబోయిన సాంబయ్య యాదవ్





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీ కి నూతనంగా ఇటీవల జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు శనివారం సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి సభాధ్యక్షులు గా ఆకుల సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు యోష బోయిన సాంబయ్య యాదవ్, డాక్టర్ మండల సాంబయ్య, కార్యక్రమానికి హాజరైనారు. విశిష్ట అతిథులుగా మత్స్య పరస్పర సహకార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుస్సా మల్లేశం ముదిరాజ్, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు భాస్కరాచారి,సామాజిక న్యాయవేదిక ఆధ్వర్యంలో నేడు భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంజయశంకర్ భూపాలపల్లికేంద్రం లో భూపాలపల్లి మున్సిపాలిటీకి నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు శనివారం రోజు ఉదయం 10 గంటలకు సామాజిక న్యాయవేదిక ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం లో సన్మానం కార్యక్రమం జరగగా ముఖ్య అతిదులుగా రాష్ట్ర అధ్యక్షులు యేసబోయిన సాంబయ్య యాదవ్ డాక్టర్ మండల సాంబయ్య రాగా విశిష్ట అతిదులుగా మత్స్య పరస్పర సహకార సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుస్స మల్లేశం ముదిరాజ్ విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర చారి లంబాడా రాష్ట్ర అధ్యక్షులు దారావత్ దేవా మహిళ రాష్ట్ర అధ్యక్షులు ఉమాదేవి హాజరై లంబాడా రాష్ట్ర అధ్యక్షులు ధారావత్ దేవా, మహిళా రాష్ట్ర అధ్యక్షులు ఉమాదేవి,గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అతిథులుగా హాజరు కాగా మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు కట్ట పూర్ణచందర్, బౌత్ శోభ, బొద్దు అశోక్,కురుమిళ్ళ శ్రీనివాస్, పొన్నగంటి మేఘన, ధరావత్ శారద,ఎరుకల రేణుక, వేముల జ్యోతి తదితర కౌన్సిలర్ లను మర్యాద పూర్వకముగా వేదిక పైకి ఆహ్వానించి సాధారంగా అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి చాలువాలతో ఘనంగా సత్కరించినారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ గౌడ జర్నలిస్ట్ పెడరేషన్ అధ్యక్షులు బూరరమేష్ గౌడ్ విశ్వ బ్రాహ్మణ జిల్లా నాయకులు చోళ్ళేటి బ్రహ్మ చారి,జేఏసీ చైర్మన్ పైడిపల్లి రమేష్, కుమ్మరి సంఘం అధ్యక్షులు మధు స్వామి, రజక సంఘం జిల్లా నాయకులు పసునూటి శంకర్, రజక సంఘం జిల్లా నాయకులు రాదాడి దేవేందర్, అంబేద్కర్ సంఘ నాయకులు కుక్కముడి బాబు, భూపాలపల్లి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి భువన సుందర్,వీరుతల రవి యాదవ్, దోమల రాజన్న యాదవ్, శ్రీపెల్లి తిరుమలచారి, వేణుగోపాల్ తదితర కుల సంఘాల నాయకులు, ప్రజలు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పత్తి రైతు మెడకు సీసీఐ కొత్త ఉరి



రైతును రాజును చేస్తామని, అన్నదాతల వల్లనే దేశం సుభిక్షంగా ఉందని మన దేశంలో పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ,వాస్తవికంగా రైతుల సంక్షేమం విషయానికి వచ్చేటప్పటికి పాలకులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. రైతులకు మేలు కలిగించే పథకాలను, ఆలోచనలను అమలు చేయడానికి ఏండ్లకేండ్లు కాలయాపన చేసే ప్రభుత్వాలు.. ఆంక్షలు, కొర్రీల విషయంలో మాత్రం క్షణకాలంపాటు కూడా ఆలోచించడం లేదు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇటీవల తీసుకువచ్చిన కొత్త నిబంధనలే అందుకు తాజా నిదర్శనం. పత్తి కొనుగోళ్ల విషయంలో నూతన నిబంధనలు తీసుకురావడానికి సీసీఐ చెప్పిన కారణం అత్యంత హాస్యాస్పదంగా, అసహ్యంగా నూ తోస్తున్నది. పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్ మిల్లు లు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాయని, వాటిని అరికట్టడానికే నూతన నియమాలు, నిబంధనలను తీసుకొచ్చినట్టు సీసీఐ చెప్తున్నది. తప్పొకరు చేస్తే శిక్ష మరొకరికి వేసినట్టుగా ఉన్నది సీసీఐ తీరు. మన దేశంలో పత్తి కొనుగోళ్లు, పత్తికి మద్దతు ధర కల్పించడం, ధరల స్థిరత్వం, పత్తి పరిశ్రమలను బలోపేతం చేయడం కోసం 1970లలో భారత ప్రభుత్వం సీసీఐని ఏర్పాటు చేసింది. రైతులకు మేలు చేయడానికే దీన్ని స్థాపించారని అందరూ భావిస్తారు. కానీ, వాస్తవానికి ఆ సంస్థ ఎన్నడూ రైతులకు లాభం చేకూర్చే పనికి నిజాయితీగా పూనుకోలేదు. తద్విరుద్ధంగా రైతులకు నష్టాలు చేసే ప్రతిపాదనలనే ఎక్కువసార్లు ప్రవేశపెట్టి రైతుల నడ్డి విరగ్గొడుతున్నది. ప్రభుత్వాలు తప్పించుకోవడానికి, తమపై నిందరాకుండా చూసుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఓ అధికార దళారి వ్యవస్థనే ఈ సంస్థ.

జూలైలో 2025-26 (అక్టోబర్ %-% సెప్టెంబర్) సీజన్ కోసం పత్తి పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని ఇటీవల సీసీఐ ప్రకటించింది. వివిధ రకాలుగా పత్తి నాణ్యతను వర్గీకరించి మద్దతు ధరలను నిర్ణయించింది. దీంట్లో ప్రధానంగా మీడియం స్టాప్ కాటన్‌కు క్వింటాలుకు రూ.7,710, లాంగ్ స్టాప్ కాటన్‌కు రూ.8,110 మద్దతు ధరను ప్రకటించింది. అయితే, గతంలో ఒక ఎకరాకు 12 క్వింటాల కంటే ఎక్కువ పత్తిని కొనుగోలు చేయలేమని చెప్పిన సీసీఐ.. ఇప్పుడు తీరా మార్కెట్లకు పత్తి చేరుకుంటున్న సమయంలో ఏకంగా ఎకరాకు ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనుగోలు చేయబోమని కొత్త నిబంధనను తీసుకువచ్చింది. ఇదేమిటని ప్రశ్నిస్తే.. జిన్నింగ్ మిల్లుల అవినీతి కథ చెప్తూ రైతుల మెడకు ఉరితాళ్లు పేనుతున్నది. అంతేకాదు, పత్తిలో 8 లేదా అంతకంటే తక్కువ శాతం తేమ ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని అంటున్నది. లేదంటే తక్కువ ధర వస్తుందని సెలవిచ్చింది. ఈ నిబంధనలను సమర్థించుకోడానికి సీసీఐ కొత్త పాట పాడుతున్నది. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం.. రైతుల దగ్గర మిల్లర్లు తక్కువ ధరకు పత్తి కొని, సీసీఐకి ఎక్కువ ధరకు అమ్మి లాభాలు గడిస్తున్నాయని సాకులు చెప్తున్నది. సగటున ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుందని, అందుకే ఆ పరిమితి పెట్టామని అంటున్నది. నిజానికి ఒక ఎకరాకు సగటున 8-12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. కరువు ప్రభావిత లేదా అధిక వరద ప్రభావిత ప్రాంతాల్లో 6-8 క్వింటాళ్ల సగటు దిగుబడి వస్తుందనేది రైతులు, వ్యవసాయ నిపుణుల మాట. నిజానికి సీసీఐ చెప్పిందే నిజమనుకుంటే, నిన్నమొన్నటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేస్తామని ఎట్లా చెప్పింది? జిన్నింగ్ మిల్లులను కట్టడి చేయడానికి కాదు, రైతులను ముంచడానికే ఈ నిబంధనలు తెచ్చినట్టు తెలుస్తూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లుల వద్ద అవినీతి, అక్రమాలు జరగకుండా పర్యవేక్షించడం సీసీఐకి పెద్ద కష్టమేమీ కాదు. ప్రభుత్వం తలుచుకుంటే రైతులు తమ ఉత్పత్తులను అమ్మిన ప్రతీచోట మద్దతు ధర పొందేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు. జిన్నింగ్ మిల్లులు, దళారుల వల్ల అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనుకుంటే నేరుగా అవి కొనకుండా అడ్డుకోవాలి. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను (ఐకేపీ) ఏర్పాటు చేసినట్టు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా రైతులకు లాభం జరుగుతుంది. అవినీతి కూడా కట్టడవుతుంది. ఇవన్నీ చేయడం చేతకాక, రైతులకు మంచి చేయడం ఇష్టం లేక సీసీఐ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నది. ఇంకొక కొత్త సమస్యను రైతుల మెడకు కట్టింది సీసీఐ. అది 'కపాస్ కిసాన్' యాప్. ఈ యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్నవారే పత్తి అమ్ముకోగలరు. అది కూడా రైతులు ఏ రోజు అమ్ముకోవాలని ముందుగా చెప్తే, ఆ రోజే పత్తి కొంటారు. కానీ రైతు లు తమ వీలును బట్టి తీసుకుపోతే కొనరనే కొర్రీ రైతులకు ఏ విధంగా లాభదాయకమో సీసీఐ సమాధానం చెప్పాలి? అకాల వర్షాలతో నిండా రైతులను ముంచే వాతావరణం కలిగిన ఈ దేశంలో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేయడమంటే సాహసమే కాదు, ప్రాణాలను పణంగా పెట్టడం కూడా. అటువంటిది రైతులు తాము అనుకున్న రోజు పత్తిని అమ్ముకునే అవకాశం కూడా లేకపోవ డం శోచనీయం. ఆ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న రోజునే పత్తి కొంటామని సీసీఐ అంటున్నది. ఒకవేళ స్లాట్ బుక్ చేసుకున్న రోజున హఠాత్తుగా వర్షం పడితే ఎటుపోవాలి? నూటికి 90 శాతం నిరక్షరాస్యులైన రైతులు యాప్ ద్వారానే తమ ఉత్పత్తులను అమ్మాలంటే ఎట్లా సాధ్యమవుతుంది?

అయితే, ఇందులో అత్యంత అన్యాయానికి గురవుతున్నది కౌలు రైతులే. వ్యవసాయదారుల్లో నూటికి 50 శాతం ఉన్న వీరిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కౌలు రైతులు వారి పంటలను ఎట్లా అమ్ముకోవాలి? భూ యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడే వీరికి మద్దతు ధర కూడా అందట్లేదు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కల్తీ పురుగుమందుల వల్ల దిగుబడి రాక అప్పుల్లో కూరుకుపోతున్నా సదరు కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు. మేలైన పత్తి విత్తనం గురించి రైతులకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. ఎలాంటి విధానాలు అవలంబిస్తే అధిక దిగుబడి వస్తుందన్న శిక్షణ ఇవ్వడం లేదు. కానీ, తాము చెప్పిన ప్రమాణాలతో లేకుంటే పత్తి కొనుగోలు చెయ్యబోమని, మద్దతు ధరలు ఇవ్వబోమని నిబంధనలు మాత్రం తీసుకొస్తున్నది. దేశంలోని వాతావరణ పరిస్థితులు పాలకులకు పట్టవు. వాతావరణం వల్ల దెబ్బతిన్న పంటలు, రైతుల కష్టాలు వారికి కనపడవు. కానీ, మేలైన పతి కే మద్దతు ధర ఇస్తామంటారు. అసలు సీసీఐ ఉన్న ది రైతుల కోసమా లేకా దళారీల కోసమా, కార్పొరే ట్ శక్తుల కోసమా? సమాధానం చెప్పాలి. ఇటీవల తెలంగాణలో అకాల వర్షాల కారణంగా వేల ఎకరాల్లో పత్తి ఆగమైంది. ఇలాంటి పరిస్థితుల్లో 8 శాతం తేమ ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తామంటే ఎలా? ఇప్పుడు ఆ పత్తి రైతులంతా విధిలేక అగ్గువసగ్గువకు దళారీలకు అమ్ముకోక తప్పని పరిస్థితి కల్పించింది ఈ సీసీఐ కాదా? సీసీఐని ముందుపెట్టి పత్తి రైతులతో ప్రభుత్వాలు ఆడుతున్న నాటకమే ఇదంతా. పెద్ద పెద్ద కాటన్ పరిశ్రమలకు లాభాలు చేకూర్చేందుకు చేస్తున్న ఉపాయాలే ఇవి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిజానికి పత్తి పరిశ్రమను బలోపేతం చేయడానికే ఉద్దేశించినదైతే, అది ముందుగా బలోపేతం చేయాల్సింది పత్తి రైతులను. అందుకు నిత్యం నూతనంగా వస్తున్న మార్పులను రైతులకు వివరించాలి. వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాలు ఏవో ప్రచారం చేయాలి. ప్రకృతి ప్రకోపించినప్పుడు తేమ తదితర విషయాలను పక్కనపెట్టి కొనుగోళు చేయాలి. తద్వారా రైతు నష్టాలపాలు కాకుండా చూడాలి. రైతుకి స్థిరంగా మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే పత్తి పరిశ్రమను బలోపేతం చేసినట్టు అవుతుంది.

ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఏమీ ఎరుగనట్టు గమ్మునుండటం విషాదకరం. కార్పొరేట్ కంపెనీలకు నష్టాలు వచ్చాయని, కట్టలేని స్థితిలో ఉన్నాయని ఎంతో ఉదారంగా రూ.వేల కోట్ల రుణాలను రైటాఫ్ చేసే ప్రభుత్వం రైతుల కష్టాల గురించి ఇసుమంతైనా పట్టించుకోకపోవడం పక్షపాత ధోరణికి నిలువుటద్దం. దీన్నిబట్టి పాలకులు పనిచేస్తున్నది ఎవరికోసమో తేటతెల్లమవుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని పత్తి రైతుల మెడలపై పెట్టిన నూతన రూల్స్ కత్తిని తొలగించాలి. ఇందుకు సమాజం మొత్తం ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. లేకుంటే తమ అనుయాయుల కోసం ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు తమ ఇష్టానుసారం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటాయి. సామాన్యుల నెత్తి మీద మోయలేని భారం పడుతూనే ఉంటుంది. పేదలు పరోక్షంగా ధరాఘాతానికి బలవుతూనే ఉంటారు. (వ్యాసకర్త: ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ, మానవ హక్కుల వేదిక)

# మన ఊరు మన జండా



**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి. మండలం ఏప్రిల్ 6న జరిగే భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు పిలుపునిచ్చారు. పార్టీ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కార్యకర్త ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, జిల్లా సీనియర్ నాయకులు చట్రతి ప్రసాద్, కొండపల్లి దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, సాధించిన విజయాలు ప్రజలకు తెలియజేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు జెండా ఆవిష్కరణలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి పార్టీ బలం మరింత పెంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఏప్రిల్ 6 తారీఖున 1980 సంవత్సరం శ్యాంప్రసాద్ ముఖర్జీ,దిందయాల్ ఉపాధ్యాయ అటల్ బిహారి వాజ్పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బిజెపి స్థాపించబడిందని తెలియజేశారు. ప్రతి కార్యకర్త పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి ముందుండాలని మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయడం ద్వారా పార్టీ ఐక్యతను చాటాలని కోరారు.

# కన్నులపండువగా పొనకంటి వెంకటేశ్వర స్వామి రథోత్సవం..స్వామి పుష్కరిణిలో చక్రతీర్థ స్నానం ఆచరించిన భక్తులు





**విజేత మామడ:** మండలంలోని పొన్కల్ గ్రామ గోదాసమేత లక్ష్మీ వెంటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా చివరిరోజైన శుక్రవారం రోజున పూర్ణాహుతి,బలిహరణం,తీర్ధ ప్రసాద వితరణ నిర్వహించిన అనంతరం రాత్రి తొమ్మిది గంటలనుండి శ్రీదేవి,భూదేవి సమేతుడైన శ్రీనివాసుని ఉత్సవమూర్తులను సుందరంగా ముస్తాబుచేసి,పూలమాలలతో,విద్యుత్ దీపాలతో అలంకరించిన దివ్యరథంలో ఉత్సవమూర్తులను అధిరోహింపజేసి మంగళ వాయిద్యాలతో,భక్తుల ఆనందోత్సాహాల మధ్య గోవింద నామస్మరణతో గ్రామవీధుల గుండా అంగరంగ వైభవంగా ఊరేగించారు.మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు.శుక్రవారం తెల్లవారు ఎనిమిది గంటలవరకు రథోత్సవం జరిపారు.విశేషసంఖ్యలో జాతరకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ,వీడిసీ కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.పోలీసు బందోబస్తు నిర్వహించారు.స్వామి వారి రథోత్సవం ముగిసిన తర్వాత పుష్కరిణీలో ఉత్సవమూర్తులకు చక్రతీర్ధం తో అభిషేకించిన అనంతరం భక్తులు స్నానమాచరించారు. సాయంత్రం నాగవెల్లి నిర్వహించి ఆలయ ప్రధానార్చకులు మరింగంటి రామచంద్రాచార్యులు,యజ్ఞాచార్యులు శేషం వెంకటరమణాచార్యులు భక్తులకు ఆశీర్వచనం అందజేశారు.బ్రహ్మోత్సవాల్లో ఆలయానికి వివిధ రూపాల్లో వచ్చిన కట్నకానుకలు లెక్కించగా సుమారు మూడు లక్షలకు ముప్పైవేల పైచిలుకు ఆదాయం రావడం జరిగిందని ఆలయ కమిటీవారు పేర్కొన్నారు.

# సిద్దేశ్వర జాతరలో కుస్తీ పోటీలు హోరాహోరీ





**విజేత, కంగ్టి :** శ్రీ సిద్దేశ్వర జాతర మహోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక సిద్దేశ్వర ఆలయం ప్రాంగణంలో కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. కర్ణాటక, మహారాష్ట్రతో పాటు నిజామాబాద్, బోధన్, పిట్లం, బాన్సువాడ ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గ్రామీణ అఖాడా వాతావరణంలో సంప్రదాయ పద్ధతిలో జరిగిన ఈ పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మల్లయోధులు శక్తి, పట్టుదల, నైపుణ్యంతో హోరాహోరీగా పోటీ పడగా, భారీగా తరలివచ్చిన ప్రజలు కేరింతలతో ఉత్సాహపరిచారు. పోటీల్లో మహారాష్ట్రలోని లతూర్‌కు చెందిన మల్లయోధుడు ఆబ్జీత్ అద్భుత ప్రదర్శనతో విజయం సాధించి రూ.5,000 నగదు బహుమతిని అందుకున్నారు. విజేతను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దుర్గ రెడ్డి, ఆలయ నిర్వహణ అధికారి శివ రుద్రప్ప మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రతా, నిర్వహణ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కుస్తీ పోటీలు వంటి సంప్రదాయ క్రీడలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో పోటీలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకట్ సెట్, సర్పంచ్ కృష్ణ, విఠల్ రెడ్డి పటేల్, మనోజ్ పాటిల్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను తీసుకోకూడదు.. లేదంటే బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదం..



గర్భం దాల్చిన మహిళలు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాలన్న విషయం అందరికీ తెలిసిందే. వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆ ఆహారం శిశువు ఎదుగుదలకు, పుట్టుక లోపాలు రాకుండా ఉండేందుకు సహాయం చేయాలి. అలాంటి ఆహారాన్నే గర్భిణీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వారి ఆహారంపై వైద్యులు, పోషకాహార నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అయితే గర్భిణీలు కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం పూర్తిగా మానేయాలి. లేదంటే శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. పుట్టుక లోపాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. గర్భిణీలు ఏ ఆహారం తీసుకోవాలనుకున్నా డాక్టర్ సలహా పాటిస్తే ఉత్తమం. లేదా పోషకాహార నిపుణులను సైతం సంప్రదించవచ్చు.

# అమెరికాకు చుక్కలు చూపిస్తున్న ఇరాన్.. 3 వారాల్లోనే 26,000 కోట్ల నష్టం.. యుద్ధ సెగతో వణికిపోతున్న అగ్రరాజ్యం!



ఇరాన్‌తో సాగుతున్న పోరులో అమెరికా రక్షణ వ్యవస్థకు భారీ గండి పడింది. అత్యంత ఖరీదైన ఖీ-15జు జెట్స్ నుండి అడ్వాన్స్‌డ్ రాడార్ సిస్టమ్స్ వరకు అన్నీ దెబ్బతిన్నాయి. ఈ నష్టాల నుండి కోలుకోవడానికి పెంటగాన్ ఏకంగా 200 బిలియన్ డాలర్ల అదనపు బడ్జెట్ కోరుతోంది. పూర్తి వివరాలు ఈ ఆర్టికల్‌లో చూడండి! ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు అగ్రరాజ్యం అమెరికాకు కోలుకోలేని ఆర్థిక, వ్యూహాత్మక దెబ్బ తీస్తున్నాయి. ఇరాన్‌తో సాగుతున్న ఈ ఘర్షణల వల్ల కేవలం మూడు వారాల వ్యవధిలోనే అమెరికా సైన్యం సుమారు 1.4 బిలియన్ డాలర్ల నుండి 2.9 బిలియన్ డాలర్ల వరకు నష్టపోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. అంటే భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.12,600 కోట్ల నుండి రూ.26,100 కోట్ల మధ్య ఉంటుందని అంచనా.

**పెంటగాన్ అదనపు బడ్జెట్ డిమాండ్:**

పెరుగుతున్న నష్టాలను భర్తీ చేసేందుకు, యుద్ధ సన్నద్ధతను కొనసాగించేందుకు పెంటగాన్ ఇప్పుడు వైట్ హౌస్ ముందు 200 బిలియన్ డాలర్ల భారీ అదనపు బడ్జెట్ ప్రతిపాదనను ఉంచేందుకు సిద్ధమవుతోంది. యుద్ధం ఇంకా పూర్తి స్థాయిలో మొదలుకాకముందే ఇంతటి భారీ వ్యయం కావడం అమెరికాను ఆందోళనకు గురిచేస్తోంది.

**కూలిపోతున్న ఖరీదైన యుద్ధ విమానాలు:**

ఈ ఘర్షణల్లో అమెరికా తన అత్యంత ఖరీదైన ఫైటర్ జెట్‌లను కోల్పోయింది:

ఖీ-15జు స్ట్రైక్ ఈగిల్: కువైట్‌కు చెందిన విమానం పొరపాటున జరిపిన దాడిలో మూడు ఖీ-15జు విమానాలు కూలిపోయాయి. ఒక్కో విమానం ధర సుమారు 100 మిలియన్ డాలర్లు (రూ. 900 కోట్లు). ఖీ-35ూ లైట్నింగ్ I: అధునాతన సాంకేతికత కలిగిన ఈ విమానం అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. దీనిని తామే కూల్చేశామని ఇరాన్ క్లెయిమ్ చేస్తోంది. దీని విలువ సుమారు 82.5 మిలియన్ డాలర్లు. డ్రోన్ వ్యవస్థకు కోలుకోలేని దెబ్బ: అమెరికా నిఘా, దాడి వ్యవస్థలో కీలకమైన పీు-9 రీపర్ డ్రోన్లు ఒక డజనుకు పైగా ధ్వంసమయ్యాయి. ఒక్కో రీపర్ డ్రోన్ ధర కనీసం 16 మిలియన్ డాలర్లు కాగా, అడ్వాన్స్‌డ్ వెర్షన్ల ధర 30 మిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. ఇరాన్ మిసైల్ దాడులు వీటిని లక్ష్యంగా చేసుకున్నాయి. నేలకూలిన 'ఆకాశ ఇంధన ట్యాంకర్లు: గాలిలో యుద్ధ విమానాలకు ఇంధనం నింపే ఖజ-135 స్ట్రాటోట్యాంకర్లు కూడా ఈ యుద్ధంలో దెబ్బతిన్నాయి. ఇరాక్ ఆకాశంలో జరిగిన ప్రమాదంలో ఒక ట్యాంకర్ కూలిపోయి ఆరుగురు సైనికులు మరణించారు. సౌదీ అరేబియాలోని ఎయిర్ బేస్ మీద జరిగిన దాడిలో మరో ఐదు విమానాలు దెబ్బతిన్నాయి. వీటి స్థానంలో కొత్తగా కొనే ఒక్కో ఖజ-46 పెగాసస్ విమానం ధర దాదాపు 165 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 1,485 కోట్లు). ఖరీదైన రాడార్, డిఫెన్స్ సిస్టమ్స్: అమెరికా రక్షణ కవచం లాంటి వ్యవస్థలు కూడా ఇరాన్ దాడుల నుంచి తప్పించుకోలేకపోయాయి. జోర్డాన్‌లో ఉన్న ూచీ/భ్-2 రాడార్ దెబ్బతింది. దీని విలువ 300 మిలియన్ డాలర్ల పైమాటే. కతర్ రాడార్: కతర్‌లోని అల్-ఉదీద్ ఎయిర్ బేస్‌లో సుమారు 1 బిలియన్ డాలర్ల (రూ. 9,000 కోట్లు) విలువైన అత్యంత అధునాతన రాడార్ వ్యవస్థ దెబ్బతిన్నట్లు సమాచారం. నౌకాదళానికీ తప్పని కష్టాలు: మిస్సైల్ దాడులే కాకుండా ఆపరేషనల్ లోపాల వల్ల కూడా అమెరికా నష్టపోతోంది. మార్చి 12న అమెరికా గర్వకారణమైన ఖూూ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ అనే విమాన వాహక నౌకలో అగ్నిప్రమాదం జరిగింది. ప్రస్తుతం దీనికి గ్రీస్‌లో మరమ్మతులు జరుగుతున్నాయి. నేరుగా భూతలంపై యుద్ధం ప్రారంభం కాకముందే కేవలం మూడు వారాల్లోనే అమెరికా ఇంతటి భారీ ఆర్థిక నష్టాన్ని చవిచూడటం గమనార్హం. యుద్ధం గనుక ముదిరితే అగ్రరాజ్యానికి ఈ నష్టం ఊహించని రీతిలో పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు విశ్లేషకులు.

# ఉన్న ఊరిలోనే ప్రతీ నెలా రూ. 2 లక్షల వరకు సంపాదన.. ఎలాగో మీరూ చూడండి.!





తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఇచ్చే ఆర్గానిక్ లైవ్‌స్టాక్ బిజినెస్ ఐడియా గురించి ఇప్పుడు తెలుసుకోండి. పల్లెటూరి నాటుకోళ్లు, మేకల పెంపకం ద్వారా పట్టణాల్లో ఎలా ఆదాయం సంపాదించవచ్చో చూసేద్దాం. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓ సారి తెలుసుకుందామా మరి.ఉద్యోగం చేసి విసిగిపోయిన చాలామంది ప్రస్తుతం సొంతంగా వ్యాపారం చేయాలని అనుకుంటారు. సరిగ్గా అలాంటివారి కోసమే ఈ బిజినెస్ ఐడియా. ఉన్న ఊరిలోనే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సంపాదించవచ్చు. వివరాల్లోకి వెళ్తే.! నేటికాలంలో స్వచ్ఛమైన, ఆర్గానిక్ ఆహారానికి గిరాకీ విపరీతంగా పెరుగుతోంది. గ్రామాల్లో సహజ సిద్ధంగా పెరిగే నాటుకోళు ్ల, గొర్రెలు, మేకల పెంపకాన్ని ఒక బిజినెస్ మోడల్‌గా మార్చడమే ఈ ఐడియా. పట్టణాల్లో పెట్టుబడి పెట్టడానికి డబ్బు ఉండి, సరైన అవకాశం కోసం చూసేవారు.. గ్రామాల్లోని రైతులతో కలిసి ఈ వ్యాపారం ప్రారంభించవచ్చు. రైతులకు పెట్టుబడి ఇచ్చి, గొర్రె పిల్లలు లేదా నాటుకోళ్లను కొనిచ్చి పెంచమని అప్పగించడం ద్వారా ఇద్దరికీ లాభం చేకూరుతుంది.

**ఈ వ్యాపారంలో పశువుల ఆరోగ్యం అత్యంత కీలకం..**

పశువులు లేదా కోళ్లను ఒకే చోట కట్టివేయకుండా, సహజ సిద్ధమైన గడ్డి, పురుగులు తినేలా ఖాళీ ప్రదేశంలో పెంచాలి. సకాలంలో వ్యాక్సిన్లు వేయించడం, వెటర్నరీ నిపుణుల సలహాలు తీసుకోవడం ద్వారా వ్యాధుల బారి నుంచి కాపాడుకోవచ్చు. దూరంగా ఉండి పర్యవేక్షించేవారు ఆటోమేషన్ టూల్స్ లేదా కెమెరాల ద్వారా మానిటర్ చేయవచ్చు.

**సీజనల్ డిమాండ్**


అక్టోబర్ నుంచి మే నెల వరకు దసరా, దీపావళి, సంక్రాంతి లాంటి పండుగలతో పాటు పెళ్లిళ్ల సీజన్ ఉంటుంది. ఈ సమయంలో మాంసానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ముందే ప్లాన్ చేసుకుని ఈ సమయానికి స్టాక్ సిద్ధం చేస్తే భారీ లాభాలు గ్యారెంటీ.

**మార్కెటింగ్, విక్రయాలు..**

గేటెడ్ కమ్యూనిటీలు: విల్లాలు, అపార్ట్‌మెంట్లలో నేరుగా సప్లై చేయవచ్చు.
స్పెషలైజ్డ్ స్టోర్స్: కేవలం నాటుకోళ్ల మాంసం మాత్రమే దొరికే రిటైల్ అవుట్‌లెట్స్ ప్రారంభించవచ్చు.
డిజిటల్ ప్లాట్‌ఫారమ్: వాట్సాప్ గ్రూపులు లేదా చిన్న యాప్ ద్వారా ఆర్డర్లు తీసుకుని నేరుగా కస్టమర్లకు డెలివరీ చేయవచ్చు.

# ఆధార్ ఇంట్లో మర్చిపోయారా..? అర నిమిషంలోనే వాట్సప్‌లో పొందవచ్చు.. నెంబర్ ఇదే..













వాట్సప్ ద్వారా అర నిమిషంలోనే ఆధార్ డౌన్ లోడ్ చేసుకోవచ్చు. సెకన్లలోనే ఆధార్ సాఫ్ట్ కాపీ మీ వాట్సప్‌కు పీడీఎఫ్ ఫార్మట్‌లో వచ్చేస్తుంది. ఇందుకోసం కేంద్రం ఒక వాట్సప్ నెంబర్ తీసుకొచ్చింది. దీని గురించి చాలామందికి తెలియక ఉపయోగించుకోలేకపోతున్నారు. ఎలా అంటే..

ప్రస్తుత పరిస్థితుల్లో ఆధార్ కార్డు అనేది ప్రతీ పనికి అత్యవసర డాక్యుమెంట్‌గా మారిపోయింది. దీంతో ఎప్పుడూ దీనిని వెంట పెట్టుకోవాల్సి వస్తుంది. ఫిజికల్ డాక్యుమెంట్‌ను వ్యాలెట్‌లో ఉంచుకోవడమో లేదా సాఫ్ట్ కాపీని ఫోన్‌లో ఉంచుకోవడం అనేది చాలా ముఖ్యం. ఒకవేళ మీరు ఇంట్లో ఆధార్ మర్చిపోయినా లేదా ఫోన్‌లో అందుబాటులో లేకపోయినా సింపుల్‌గా వాట్సప్ ద్వారా సెకన్లలోనే పొందవచ్చు.

**1 / 5**

వాట్సర్ ద్వారా ఆధార్ కార్డును డౌన్ లోడ్ చేసుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. మై గోవ్ హెల్ప్ డెస్క్ ద్వారా ఈ సదుపాయం ఉంది. ఇందుకోసం ఒక వాట్సప్ నెంబర్‌ను ప్రవేశపెట్టారు. 9013151515 నెంబర్‌కు వాట్సప్‌లో హాయ్ అనే మెస్సేజ్ చేయడం ద్వారా సులువుగా ఆధార్ పొందవచ్చు. పీడీఎఫ్ ఫైల్‌లో ఆధార్ పొందవచ్చు.

**2 / 5**

కానీ వాట్సప్ ద్వారా ఆధార్ డౌన్ లోడ్ చేసుకోవాలంటే ఖచ్చితంగా మీ మొబైల్ నెంబర్ ఆధార్‌కు లింక్ అయి ఉండాలి. ఇక డిజిలాకర్‌లోకి లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ద్వారా మీరు అర నిమిషంలోనే ఆధార్ వాట్సప్ ద్వారా పొందవచ్చు. ఈ ప్రాసెస్ ద్వారా మీరు ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

**3 / 5**

91-9013151515 నెంబర్‌కు వాట్సప్‌లో హాయ్ లేదా నమస్తే అని మెస్సేజ్ చేయండి. డిజిలాకర్ సర్వీసెస్‌ను ఎంచుకోండి. మీ 12 అంకెల ఆధార్ నెంబర్ నమోదు చేయండి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ఎంటర్ చేయండి. మీ డిజిలాకర్‌లో ఆధార్‌ను సెలక్ట్ చేసుకోండి. ఆ తర్వాత మీ ఆధార్ పీడీఎఫ్ ఫార్మట్లో వాట్సప్‌కు అందుతుంది.

**4 / 5**

మీ మొబైల్ నెంబర్ యాక్టివ్‌గా ఉండాలి. ఆధార్ డిజిలాకర్‌తో లింక్ అయి ఉండాలి. మీ ఆధార్‌కు మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండాలి. ఈ మూడు ఉంటేనే వాట్సప్‌లో ఆధార్ డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

# షాకింగ్ న్యూస్.. భారీగా పెరగనున్న స్మార్ట్‌ఫోన్, టీవీ, వాషింగ్ మెషిన్ల ధరలు.. ఎంతంటే..?












మధ్యతరగతి ప్రజలకు షాకింగ్ న్యూస్. త్వరలో స్మార్ట్ ఫోన్లతో పాటు ఏసీలు, టీవీలు, వాషింగ్ మెషిన్ల ధరలు భారీగా పెరగనున్నాయి. వచ్చే నెలలోనే భారీగా పెరుగుతాయని తెలుస్తోంది. అసలే ఎండాకాలం కావడంతో ఇంట్లో ఏసీ, రిఫ్రిజిరేటర్లు వంటివి తీసుకునేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.

సామాన్య, మధ్యతరగతి ప్రజలకు పిడుగులాంటి వార్త. స్మార్ట్‌ఫోన్, టీవీ, ఏసీల ధరలు భారీగా పెరుగుతున్నాయి. గత ఏడాదిలో కేంద్రం జీఎస్టీ రేట్లను తగ్గించడంతో వీటి ధరలు దిగొచ్చి సామాన్యులకు ఊరట కలిగించాయి. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పాటు దేశంలోనే తయారుచేయడం, టెక్నాలజీ పెరగడం వల్ల ధరలు తగ్గాయి. ఇక కేంద్రం ఎలక్ట్రానిక్ వస్తువులపై దిగుమతి సుంకాలను తగ్గించడం వల్ల కూడా ధరలు తగ్గుతూ వచ్చాయని చెప్పవచ్చు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది

**1 / 5**

అయితే స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, ఫ్రిడ్జ్‌లు, వాషింగ్ మెషిన్ల ఏసీల తయారీకి అవసరమయ్యే ముడి సరుకు ధరలు గత కొద్ది నెలలుగా పెరుగుతున్నాయి. ఇక వాటిల్లో వాడే చిప్‌లకు కొరత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం వల్ల కంపెనీలు ధరలను పెంచేస్తున్నాయి. వచ్చే నెల నుంచి ధరలను మరింత పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఖర్చులు పెరుగుతుండటం వల్ల ధరలను నియంత్రించలేక పోతున్నామని, తమ చేతుల్లో ఏమీ లేదని కంపెనీలు తేల్చేస్తున్నాయి.

**2 / 5**

ఎంట్రీ లెవల్ టీవీ, స్మార్ట్ ఫోన్ల ధరలతో పాటు వాషింగ్ మెషిన్లు, ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు 8 నెలల క్రిందట ఉన్న గరిష్ట స్థాయి ధరలకు మళ్లీ చేరుకోనున్నాయి. ధరలు రికార్డ్ స్థాయికి త్వరలో చేరుకోనున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. వేసవి సీజన్ కావడంతో ఏసీ, రిఫ్రిజిరేటర్లు సేల్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో సేల్స్ పెంచకపోతే ఎంట్రీ లెవల్ సెగ్మెంట్ డిమాండ్ మరింత బలహీనపడవచ్చు.

**3 / 5**

ఎంట్రీ లెవల్ స్మార్ట్‌ఫోన్ ధరలు గత ఏడాది దీపావళి సమయంలో రూ.10 వేల వరకు ఉండగా.. ఇప్పుడు రూ.14 వేలకు చేరుకోనున్నాయి. ఇక వచ్చే ఏడాది నాటికి రూ.18 వేలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. రాబోయే మూడు నెలల్లో కొన్ని బ్రాండ్ల బేసిక్ ఫోన్ ధరలు రూ.20 వేలకు చేరుకోవచ్చని చెబుతున్నారు. ఇక 32 అంగుళాల స్మార్ట్ టీవీ ధరలు గత ఏడాది రూ.6500గా ఉండగా.. ఇప్పుడు ఏకంగా రూ.8500కి చేరుకున్నాయి. మే లోపు రూ.10 వేలకు చేరుకోవచ్చంటున్నారు.

**4 / 5**

ఇక 1.5 టన్నుల 3 స్టార్ ఏసీల ధరలు గత ఏడాది రూ.32 వేలుగా ఉండగా.. ఇటీవల రూ.34 వేలకు చేరుకున్నాయి. ఇక ఏప్రిల్‌లో రూ.40 వేల వరకు చేరుకోవచ్చని అంటున్నారు. ఇదే జరిగితే సమాన్య, మధ్యతరగతి ప్రజలకు షాకింగ్‌గా చెప్పవచ్చు. దీని వల్ల సేల్స్ పడిపోనున్నాయి.

# ప్రజలకు గుడ్‌న్యూస్.. ఇక రేషన్ షాపు, పెట్రోల్ పంపుల్లో కిరోసిన్.. కేంద్రం కీలక నిర్ణయం








భారతదేశంలో కిరోసిన్ అమ్మకాలను దేశవ్యాప్తంగా పూర్తిగా నిషేధించలేదని, కానీ దశలవారీగా తొలగించారని గమనించాలి. కేంద్ర ప్రభుత్వం 2015 నుండి ఉజ్వల యోజన, సౌభాగ్య యోజనల ద్వారా ఎల్‌పిజి, విద్యుత్ కనెక్షన్‌లను ప్రోత్సహించడం ప్రారంభించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్/రేషన్ షాపులు) ద్వారా రాయితీ కిరోసిన్ అమ్మకాలను కూడా క్రమంగా దశలవారీగా తొలగించారు. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్ 2018-2020 మధ్య ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) కింద కిరోసిన్ అమ్మకాలను నిలిపివేసి, తమను తాము కిరోసిన్ రహిత రాష్ట్రాలుగా ప్రకటించుకున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా సబ్సిడీ కిరోసిన్ అమ్మకాలను నిలిపివేయడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం కాలుష్యాన్ని తగ్గించడం, పెట్రోల్, డీజిల్‌లో కల్తీని నివారించడం, సబ్సిడీల భారాన్ని తగ్గించడం. 2020 నాటికి చాలా ప్రాంతాలలో పంపిణీ వ్యవస్థ దాదాపుగా కుప్పకూలిపోయింది. ఎల్‌పిజి, విద్యుత్ లభ్యత పరిమితంగా ఉన్న రాష్ట్రాలలో పరిమిత కిరోసిన్ సరఫరా కొనసాగింది. సబ్సిడీలు ముగియడంతో బహిరంగ మార్కెట్లో దాని ధర పెరిగింది. ఎల్‌పిజి కనెక్షన్లు, గ్యాస్ సిలిండర్లు విస్తృతంగా అందుబాటులోకి రావడంతో కిరోసిన్ వినియోగం తగ్గింది. క్రమంగా కిరోసిన్ మార్కెట్ నుండి కనుమరుగైంది. దీంతో ప్రభుత్వం దానిని పూర్తిగా నిషేధించలేకపోయింది.

**బాత్రూంలో ఉప్పు పెడితే డబ్బులే డబ్బులు.. వాస్తు శాస్త్ర రహస్యాలివే..!**

భారతదేశంలో ఎల్పీజీ సంక్షోభం ఎందుకు ఉంది?

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణే భారతదేశంలోని ఎల్‌పిజి సంక్షోభానికి కారణం. ఇరాన్ అణు, క్షిపణి కార్యక్రమాలే కారణమని ఆరోపిస్తూ, అమెరికా, ఇజ్రాయెల్ 2026 ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడి చేశాయి. అమెరికా, దాని మిత్రదేశాలపై ఒత్తిడి పెంచడానికి ఇరాన్ హోర్ముజ్ జలసంధిని దిగ్బంధించింది. ఇది ప్రపంచంలోని ప్రధాన సముద్ర మార్గాలలో ఒకటి. దీని ద్వారా ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలలో సుమారు 20 శాతం వెళుతుంది. హోర్ముజ్ దిగ్బంధనం ప్రపంచ ఇంధన సరఫరాలను ప్రభావితం చేసింది. భారతదేశం తన ఎల్‌పిజి అవసరాలలో అధిక భాగాన్ని దిగుమతి చేసుకుంటుంది. ఈ గ్యాస్‌లో సుమారు 50 శాతం గల్ఫ్ దేశాల నుండి వస్తుంది. అందువల్ల, సరఫరా గొలుసులో ఏ అంతరాయం ఏర్పడినా అది దేశీయ మార్కెట్‌పై నేరుగా ప్రభావం చూపుతుంది.

ఖవతీశీంవఅవ: ఇంధన రిటైల్ నెట్‌వర్క్ ద్వారా వేగవంతమైన పంపిణీని నిర్ధారించడానికి, ఈ నిర్ణయం గతంలో దశలవారీగా నిలిపివేసిన ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా కిరోసిన్ సరఫరాను తాత్కాలికంగా పునఃప్రారంభిస్తుంది. ఈ కాలంలో పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పిఇఎస్ఒ) జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలు.. ఖవతీశీంవఅవ: పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ చమురు, గ్యాస్ సరఫరాలకు అంతరాయం కలిగించి, అనేక దేశాల్లో ఇంధన కొరతకు కారణమైంది. భారతదేశం కూడా ఈ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితిని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో గృహాలకు కిరోసిన్ సరఫరాను సులభతరం చేయడానికి ప్రభుత్వం పెట్రోలియం భద్రత, లైసెన్సింగ్ నిబంధనలను తాత్కాలికంగా సడలించింది. దుర్వినియోగాన్ని నివారించడానికి కిరోసిన్‌ను వంట, దీపాలు వెలిగించడం వంటి గృహ వినియోగానికి మాత్రమే సరఫరా చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మార్పుల ప్రకారం, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలచే నిర్వహించే ఎంపిక చేసిన పెట్రోల్ పంపులకు కిరోసిన్‌ను నిల్వ చేయడానికి, పంపిణీ చేయడానికి అనుమతి ఇచ్చింది. ఎంపిక చేసిన పెట్రోల్ పంపులు 5,000 లీటర్ల వరకు కిరోసిన్‌ను నిల్వ చేయగలవు. ప్రతి జిల్లాలో గరిష్టంగా రెండు పెట్రోల్ పంపులను కిరోసిన్ అమ్మకానికి అందుబాటులో ఉండేలా నిర్దేశిస్తారు. సరఫరా గొలుసును వేగవంతం చేయడానికి, చివరికి పంపిణీని నిర్ధారించడానికి, కిరోసిన్ నిల్వ, రవాణా, పంపిణీలో పాలుపంచుకునే డీలర్లు, వాహనాలకు పెట్రోలియం నియమాలు, 2002లోని కొన్ని లైసెన్సింగ్ నిబంధనల నుండి మినహాయింపు ఇచ్చినట్లు కూడా ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇప్పటికే ఉన్న ఇంధన రిటైల్ నెట్‌వర్క్ ద్వారా వేగవంతమైన పంపిణీని నిర్ధారించడానికి, ఈ నిర్ణయం గతంలో దశలవారీగా నిలిపివేసిన ప్రాంతాలలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా కిరోసిన్ సరఫరాను తాత్కాలికంగా పునఃప్రారంభిస్తుంది. ఈ కాలంలో పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (పిఇఎస్ఒ) జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలు, కార్యాచరణ నియమావళి అమలులో ఉంటాయి.

**భారతదేశంలో కిరోసిన్‌ను నిషేధించారా?**

# రాయ్ లక్ష్మి బీచ్ గ్లామర్.. నెటిజన్లకు విజువల్ ట్రీట్!



మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు.

సౌత్ ఇండియన్ సినిమా గ్లామర్ క్వీన్, 'రత్తాలు' ఫేమ్ రాయ్ లక్ష్మి మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తన హాట్ లుక్స్‌తో ఎప్పటికప్పుడు కుర్రకారు గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ భామ, తాజాగా స్విమ్మింగ్ పూల్‌లో చిల్ అవుతున్న ఫోటోలను షేర్ చేసింది. వెకేషన్ మూడ్‌లో ఉన్న లక్ష్మి, తన పర్‌ఫెక్ట్ ఫిగర్‌తో ఇంటర్నెట్‌ను హీటెక్కిస్తోంది. కేవలం గంటల్లోనే ఈ ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారి ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తున్నాయి. ఆ విశేషాలు చూద్దాం. వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. ఓనింగ్ ది మోమెంట్: రాయ్ లక్ష్మి ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి చిన్న బ్రేక్ తీసుకుని వెకేషన్ ఎంజాయ్ చేస్తోంది. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పూల్‌లో దిగిన కొన్ని స్టన్నింగ్ ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ ఫోటోలకు, నేను మాత్రమే.. ఈ క్షణాన్ని ఆస్వాదిస్తూ అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌ను జోడించింది. ఆమె చూపులు, ఆ గ్లామర్ చూస్తుంటే కుర్రాళ్లకు నిద్రపట్టడం కష్టమే అనిపిస్తోంది. ఎప్పటిలాగే తన స్టైలిష్ లుక్స్‌తో తనేంటో మరోసారి నిరూపించుకుంది. ఐటెం సాంగ్స్ స్పెషలిస్ట్: తెలుగు ప్రేక్షకులకు రాయ్ లక్ష్మి అనగానే ముందుగా గుర్తొచ్చేది 'ఖైదీ నెంబర్ 150'లోని 'రత్తాలు రత్తాలు' సాంగ్. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ఆమె వేసిన స్టెప్పులు థియేటర్లను ఊపేశాయి. అలాగే పవన్ కళ్యాణ్ 'సర్దార్ గబ్బర్ సింగ్'లో కూడా స్పెషల్ సాంగ్‌తో అలరించింది. కేవలం ఐటెం సాంగ్స్ మాత్రమే కాకుండా, 'కాంచనమాల కేబుల్ టీవీ' వంటి సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తన నటనతోనూ మెప్పించింది. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ అండ్ డ్యాన్స్ అంటే రాయ్ లక్ష్మి పేరే వినిపిస్తుంది. ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్! ఫిట్‌నెస్ రహస్యం.. 30 ప్లస్‌లోనూ అదే అందం: రాయ్ లక్ష్మికి ప్రస్తుతం 36 ఇయర్స్, కానీ ఆమెను చూస్తుంటే ఇరవై ఏళ్ల అమ్మాయిలాగే కనిపిస్తుంది. ఆమె ఫిట్‌నెస్ పట్ల తీసుకునే జాగ్రత్తలే అందుకు కారణం. నిత్యం యోగా, జిమ్ వర్కవుట్స్ చేస్తూ తన బాడీని చాలా పర్‌ఫెక్ట్‌గా మెయింటైన్ చేస్తోంది. అందుకే ఆమె ఏ డ్రెస్ వేసినా, ముఖ్యంగా బికినీ ఫోటో షూట్‌లు చేసినా అవి ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతుంటాయి. టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ ఇలా అన్ని భాషల్లోనూ ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉండటానికి ఇదే ప్రధాన కారణం. సోషల్ మీడియా క్వీన్: మొత్తానికి రాయ్ లక్ష్మి తన లేటెస్ట్ ఫోటోలతో మరోసారి హాట్ టాపిక్ అయిపోయింది. సినిమా అవకాశాల సంగతి పక్కన పెడితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమె రేంజ్ తగ్గడం లేదు. తన వెకేషన్ ఫోటోలను చూసి నెటిజన్లు రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. "నిజమైన బికినీ క్వీన్ అంటే నువ్వే" అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మరి ఈ రేంజ్ గ్లామర్ షో చేస్తున్న మన 'రత్తాలు'కు త్వరలోనే మరిన్ని క్రేజీ ఆఫర్లు రావాలని మనమూ కోరుకుందాం.







# బెల్లంకొండ శ్రీనివాస్ పెళ్లి డేట్ ఫిక్స్? ఎప్పుడంటే?

ఇదిలా ఉండగా.. వివాహం ఈ నెల 29న హైదరాబాద్ లో జరగనుందట. నగరంలోని వారి ప్రైవేట్ ఫామ్ హౌస్ లో సాయి శ్రీనివాస్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టాలీవుడ్ లో మరో శుభవార్త చక్కర్లు కొడుతోంది. యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన వ్యక్తిగత జీవితంలో కొత్త ఛాప్టర్ కు రెడీ అవుతున్నారు. ఆయన వివాహం గురించి గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలకు ఇప్పుడు స్పష్టత వచ్చింది. తాజాగా అందిన సమాచారం ప్రకారం.. ఆయన నిశ్చితార్థం ఈ నెల 5న తిరుమలలో జరగనుంది. తిరుమలలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో సాయి శ్రీనివాస్ ఎంగేజ్మెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యే ఆ వేడుకతో వివాహ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. నిశ్చితార్థం తర్వాత వివాహ వేడుకలు గ్రాండ్ నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. వివాహం ఈ నెల 29న హైదరాబాద్ లో జరగనుందట. నగరంలోని వారి ప్రైవేట్ ఫామ్ హౌస్ లో సాయి శ్రీనివాస్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. వివాహానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలు అత్యంత వైభవంగా, భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే శ్రీనివాస్ తండ్రి, ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ అన్ని ఏర్పాట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుని మొదలుపెట్టారని వినికిడి. ఇటీవలే సాయి శ్రీనివాస్ రోకా వేడుక సాదాసీదాగా కుటుంబ సభ్యుల మధ్య జరిగింది. సాయి శ్రీనివాస్ కు కాబోయే వధువు పేరు కావ్య రెడ్డి. హైదరాబాద్ కు చెందిన ఆమెకు సినీ రంగంతో ఎలాంటి సంబంధం లేదని సమాచారం. ఆమె ప్రముఖ న్యాయవాది కుమార్తెగా తెలిసింది. కొంతకాలంగా వీరిద్దరూ పరస్పరం పరిచయం పెంచుకుని ప్రేమలో ఉన్నారని టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు ఇరువైపుల కుటుంబ సభ్యుల అంగీకారంతో ఒక్కటవుతున్నారట. అయితే అల్లుడు శీను చిత్రంతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన సాయి శ్రీనివాస్.. ఆ తర్వాత జయ జానకి నాయక వంటి యాక్షన్ సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే రాక్షసుడు వంటి థ్రిల్లర్ తో నటుడిగా తన ప్రతిభను మరోసారి నిరూపించారు. కమర్షియల్, యాక్షన్, థ్రిల్లర్ జానర్లలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో పలు ప్రాజెక్టులు ఉన్నాయి. హైందవ, టైసన్ నాయుడు వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా గడుపుతున్నారు. ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్! కెరీర్ పరంగా బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. వ్యక్తిగత జీవితంలో కొత్త ప్రయాణం ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. వివాహానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం. కుటుంబ సభ్యులు, సన్నిహితులతో పాటు సినీ ప్రముఖులు కూడా వేడుకల్లో పాల్గొనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా శ్రీనివాస్ వివాహం ఇటీవలి కాలంలో టాలీవుడ్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన వేడుకల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.

# ట్రెండింగ్ లో సమంత.. ఒక్క ఫోన్ కాల్ తో భారీ వైరల్!

రీసెంట్‌గా ఒక చిన్న పాప సమంతతో ఫోన్లో మాట్లాడుతున్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



స్టార్ హీరోయిన్ సమంత సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో మనందరికీ తెలిసిందే. తాజాగా ఒక చిన్న పాపతో సామ్ మాట్లాడిన క్యూట్ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. గతంలో ఒక మహిళా ట్రైలర్ తన ప్రమోషన్ కోసం సమంత, సుమల ఫోన్ కాల్ సంభాషణను వాడగా, ఇప్పుడు ఈ చిన్నారి వీడియో సమంతను సైతం కట్టిపడేసింది. ఆ పాప ముద్దు ముద్దు మాటలకు ముగ్ధురాలైన సామ్, స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేయడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఆ పాప ముద్దు మాటలు.. సామ్ ఫిదా: రీసెంట్‌గా ఒక చిన్న పాప సమంతతో ఫోన్లో మాట్లాడుతున్నట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో సమంత ఆ పాపను తన ఇంటికి రమ్మని పిలవడం, దానికి ఆ చిన్నారి "మా అమ్మను అడిగి వస్తాను" అని చెప్పడం భలే గమ్మత్తుగా ఉంది. ఈ క్యూట్ సంభాషణ సమంత దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా సెలబ్రిటీలు ఇలాంటివి పెద్దగా పట్టించుకోరు కానీ, ఆ పాప అమాయకత్వం నచ్చడంతో సామ్ వెంటనే తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసి ప్రశంసలు కురిపించింది. ఆ స్టార్ హీరోయిన్ గుర్తింపు దక్కడంతో ఆ చిన్నారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. డబ్బింగ్ మోడ్ లో 'మా ఇంటి బంగారం': ఇక సినిమాల విషయానికి వస్తే, సమంత ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తోంది. నందినీ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ మొత్తం పూర్తయిపోయింది, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా డబ్బింగ్ పనులు కూడా ప్రారంభించినట్లు మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారు. సమంత తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెబుతుండటంతో ఆ క్యారెక్టర్ ఎమోషన్స్ ఇంకా బాగా పండుతాయని చిత్ర యూనిట్ నమ్ముతోంది. ఓ బేబి' కాంబో మ్యాజిక్.. మే 15న రిలీజ్: గతంలో సమంత, నందినీ రెడ్డి కాంబినేషన్‌లో వచ్చిన 'ఓ బేబి' ఎంతటి విజయాన్ని అందుకుందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ వీరిద్దరి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో 'మా ఇంటి బంగారం' పై క్యూరియాసిటీ నెలకొంది. ఇక ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, సీనియర్ నటి గౌతమి కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంతోష్ నారాయణన్ అదిరిపోయే సంగీతాన్ని అందిస్తున్నారు.ఇక అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు గుండెకు హత్తుకునే బలమైన ఎమోషన్స్‌తో ఈ మూవీని తెరకెక్కించారు. సమ్మర్ కానుకగా మే 15న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. సమ్మర్ లో సామ్ సందడి: మొత్తానికి సమంత అటు సోషల్ మీడియాలో తన క్యూట్ పోస్టలతో, ఇటు సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతోంది. 'మా ఇంటి బంగారం' టీజర్ మరియు సమంత లుక్స్ చూస్తుంటే ఈసారి బాక్సాఫీస్ వద్ద సామ్ మ్యాజిక్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. సమంత సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పై వస్తున్న సినిమా కావడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. మరి మే 15న థియేటర్లలో ఈ 'బంగారం' ఎలాంటి వసూళ్లను రాబడుతుందో వేచి చూడాలి. సమ్మర్ సెలవుల్లో ఫ్యామిలీతో కలిసి చూసే పక్కా ఎంటర్టైనర్ కాబోతుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# దళపతి విజయ్ యుద్ధం ఇప్పుడే మొదలైందా?

దీనిపై ఇప్పుడు సీబీఐ విచారణ జరుగుతోంది. ఇంకా ఈ కేసు ఎటూ తేలలేదు. విజయ్ మాత్రం వరుసగా పిలిచిన ప్రతి సారి హాజరవుతూ వస్తున్నాడు.



సమాజంలో పేరు, పాపులారిటీ, పలుకుబడి ఉన్నవాళ్లు, ముఖ్యంగా సినిమా స్టార్లు రాజకీయాల్లోకి వస్తున్నారంటే ఉండే హంగామా..అప్పటి వరకు రాజకీయాల్లో ఉన్న పార్టీలు చేసే రచ్చ అంతా ఇంతా కాదు. ఇది తమిళ రాజకీయాల్లో ఎంజీఆర్, జయలలిత, తెలుగు దేశం పార్టీని స్థాపించి స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకున్న సమయంలోనూ.. ప్రజారాజ్యం పార్టీని ప్రారంభించి చిరంజీవి ఎంట్రీ ఇవ్వాలనుకున్న టైమ్‌లోనూ..పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ జనసేన పార్టీని స్థాపించి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన టైమ్‌లోనే ఇదే జరిగింది. వీరంతా రాజకీయాల్లోకి ప్రవేశించాలనుకున్న సమయంలో వీళ్లపై బురద చల్లని రాజకీయ పార్టీ లేదు. రాజకీయ నాయకుడు లేడు. కారణం భయం. ఎక్కడ తమని మించి పోయి ఏళ్లుగా గూడుకట్టుకున్న పార్టీలని పాతరేస్తారేమోననే భయం. తమిళనాట స్టార్ హీరో దళపతి విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్న వేళ కూడా ఇదే తంతు రిపీట్ అవుతోందనే చర్చ జరుగుతోంది. దీనికి విజయ్ పార్టీ ప్రచార సభల్లో జరుగుతున్న సంఘటనలు కూడా ఆజ్యం పోస్తున్నాయి. విజయ్ టీవీకే పార్టీని ప్రకటించి భారీ బహిరంగ సభని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఎట్టకేలకు యష్ స్టార్‌డమ్‌ని ఒప్పుకున్న హిందీ స్టార్ పార్టీ ప్రకటన అనంతరం అధికార, ప్రతిపక్ష పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తడం తెలిసిందే. ఆ తరువాత కరూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో ఘోరం జరిగింది. కెపాసిటీకి మించి అభిమానులు భారీ స్థాయిలో పాల్గొనడంతో అక్కడ సెక్యూరిటీ చేతులెత్తేసింది. ఫలితం 40 మందికి పైగా నిండు ప్రాణాలు బలయ్యాయి. అబిమానులతో పాటు దారిలో వెళుతూ వెళుతూ విజయ్ కనిపించగానే చూడాలనే ఉత్సాహంతో అక్కడికి చేరిన వారు కూడా మృత్యువాతపడటం అందరిని కలిచివేసింది. దీనిపై ఇప్పుడు సీబీఐ విచారణ జరుగుతోంది. ఇంకా ఈ కేసు ఎటూ తేలలేదు. విజయ్ మాత్రం వరుసగా పిలిచిన ప్రతి సారి హాజరవుతూ వస్తున్నాడు. పార్టీ జెండాపై వివాదం. దీనిపై కొన్ని రోజులు వివాదం నడిచింది. ఇక విజయ్ నటించిన -జన నాయగన్- చుట్టూ సెన్సార్ వివాదం తలెత్తడం..సినిమా రిలీజ్‌కు రెడీగా ఉన్నా గత మూడు నెలలుగా రిలీజ్‌కు నోచుకోకపోవడం. దీని వెనుక తనని ఇబ్బంది పెట్టాలనే కుట్ర కోణం ఉందని విజయ్ బాహాటంగానే స్టేట్మెంట్ ఇవ్వడం సంచలనం సృష్టించింది. ఇవన్నీ ఒకెత్తయితే భార్య సంగీత తన నుంచి విడాకులు కోరుతూ చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టుని ఆశ్రయించడం సంచలనంగా మారింది. అంతే కాకుండా విడాకులు మంజూరు అయ్యేంత వరకు తనని విజయ్ ఇంటిలోనే ఉండేలా చూడాలని సంగీత మరో పిటీషన్ వేయడం. అదే సమయంలో త్రిషతో కలిసి విజయ్ చెన్నైలో ఓ పెళ్లి రిసెప్షన్‌లో పాల్గొనడంతో వివాదం మరో మలుపు తిరిగింది. తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు విజయ్, త్రిషల బంధంపై సంచలన వ్యాఖ్యలు చేయడం, త్రిష ఇంటిని వీడి విజయ్ బయటికి రావాలని సంచలన ఆరోపణలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. ఏప్రిల్‌లో జరగనున్న తమిళనాడు ఎన్నికల్లో విజయ్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే తన టీవీకే పార్టీ అత్యధిక సీట్లని గెలిస్తేనే విజయ్‌కి ప్రశాంతత లేదంటే గెలిచిన పార్టీ విజయ్‌ని టార్గెట్ చేయడం ఖాయమని,విజయ్ అసలు యుద్ధం ముందుందని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. మరి విజయ్ కూడా దీనికి రెడీగానే ఉన్నట్టుగా కనిపిస్తున్నాడు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com